VISALAANDHRA, VIJAYAWADA-, Phone [illegible]
* * * Regd. No. H-[illegible]

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31:00	రు. 34:00
ఆరు మాసాలు	15:50	17:00
మూడు మాసాలు	7·75	8:50
ఒక మాసం	2:65	2:90

విశాలాంధ్ర
706378
సంపుటి 15 సంచిక 68] విజయవాడ • 10-6-1965 గురువారం [6 పేజీలు 8 పై.

కుష్టు సమస్త మహా వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మా లెప్సిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంధే రఘురామగుప్త
అమర జ్యోతి ప్రొడక్ట్స్, మార్కాపురం. కర్నూలు జిల్లా.

కేరళ ప్రభుత్వంచే పదివేలమంది ఉపాధ్యాయుల తొలగింపు

ట్రైనింగ్ పొందలేదనే సాకుతో

గవర్నర్ సలహాదారు ఇంటిముందు ఉపాధ్యాయుల సత్యాగ్రహం

తిరువనంతపురం, జూన్ 8

కేరళ ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఉత్తర్వు మూలంగా కేరళరాష్ట్రంలో దాదాపు పదివేలమంది ట్రైనింగ్‌కాని ఉపాధ్యాయులు ఉద్యోగవసతి కోల్పోయారు. దీనికి నిరసనగా వీరు నేడు కేరళగవర్నరు సలహాదారు యింటిముందు బైఠాయింపు సత్యాగ్రహం ప్రారంభించారు.

ట్రైనింగ్‌పొందని ఉపాధ్యాయులు తమకు 23 సంవత్సరాల వయస్సు వచ్చేలోగానే ట్రైనింగ్ పొందాలని కేరళ ప్రభుత్వం ఇటీవల కొత్తగా ఉత్తర్వు చేసింది.

ఈ ఉత్తర్వును పునః పరిశీలించాలని, సర్వీసు వున్న ట్రైనింగ్ కాని ఉపాధ్యాయు లందరికీ ట్రైనింగ్ సౌకర్యాలు కల్పించాలని 8 మాసాల సర్వీసు వున్న ట్రైనింగ్ కాని ఉపాధ్యాయులకు పాఠశాలలకు సెలవు యిచ్చిన కాలంలో జీతాలను యివ్వాలనీ డిమాండ్‌చేస్తూ కేరళ గవర్నరు సలహాదారు శ్రీ ఎన్. కె. ఎస్. రాఘవాచారి నివాస గృహం ముందు ట్రైనింగ్ కాని ఉపాధ్యాయులు నేడు బైఠాయింపు సత్యాగ్రహం ప్రారంభించారు.

ధోరీ ప్రమాదంపై మజ్దూర్ పంచాయత్ డిమాండ్

వారణాసి, జూన్ 8

ధోరీ గని ప్రమాదంపై సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన న్యాయవిచారణ జరిపించాలని హింద్ మజ్దూర్ పంచాయత్ అధ్యక్షుడు శ్రీ ప్రభునారాయణసింగ్ నేడిక్కడ డిమాండు చేశారు.

చంద్రునిపైకి మరొక రష్యా రాకెట్

మాస్కో, జూన్ 8

సోవియట్ యూనియన్ నేడు బహుళ దశల రాకెట్ సహాయంతో "లూనా – 6" అంతరిక్ష వేదికను చంద్రమండలానికి ప్రయోగించింది.

ఈ అంతరిక్ష వేదిక నిర్ణీత మార్గంలోనే పయనిస్తున్నదని. మూడున్నర రోజులలో ఇది చంద్రమండలం చేరుతుందని టాస్ ప్రకటించింది.

ఈ అంతరిక్ష వేదిక బరువు 1442 కిలో గ్రాములు. ఇందులో విజ్ఞానశాస్త్ర పరికరాలు అమర్చారు. అవన్నీ ఆటోమేటిక్‌గా పని చేసేవే.

సోవియట్ రాకెట్ "లూనా" చంద్రుడు నివైపు దూసుకొని పోతూంది. చంద్రునిపై మెల్లిగా దిగుటకు వీలుగా మరో రాకెట్ పంపుతారా అనే విషయంపై శాస్త్రవేత్తలు మౌనం వహించారు.

"లూనా-6"ని ఒక రహస్య స్థావరంనుండి ఈ రోజు తెల్లవారుఝామున వదిలిపెట్టారు. "లూనా-5" చంద్రోపరితలంపై మెల్లిగా దిగడంలో విఫలమైన నాలుగు వారాలకే తిరిగి "లూనా-6" ప్రయోగం జరిగింది.

ఈ రాకెట్టు మూడున్నర రోజులు ప్రయాణం చేస్తుంది అని టాస్ వార్తా సంస్థ తెలియ చేస్తూంది.

ఈ రోజు మధ్యాహ్నం 3½ గంటలకు "లూనా 6" భూమి నుండి 21,000 కిలో మీటర్లు ప్రయాణం చేసింది. మొత్తం 400,000 కిలో మీటర్లు ప్రయాణం చేయవలసి వుంది.

రోదసి. సౌరకుటుంబంలోని గ్రహాంతర పరిశోధన కార్యక్రమం క్రింద యీ రోదసీ నౌక ప్రయోగించబడినదని ఆ ప్రకటనలో తెలియచేయబడింది. కాని, యీ ప్రయోగం ఎందుకు ఉద్దేశించబడినదీ మాత్రం ఆ ప్రకటనలో లేదు.

ట్యూనిస్, జూన్ 7

ఒక ట్యునీసియా విహార లాంచిలో యీ వేళ అగ్ని ప్రమాదం సంభవించుటచే, 5 గురు చనిపోయినట్లూ, 26 మందికి ప్రమాదకరమైన గాయాలు తగిలినట్లూ, మిగిలినవారు తప్పిపోయినట్లూ తెలుస్తూంది. ఈ లాంచిలోని ప్రయాణీకులు బెల్జియం, స్విట్జర్లాండు దేశాల టూరిస్టులు.

మదురై కార్మికుల నిరాహారదీక్ష

మదురై, జూన్ 8

మదురైలోని ఇండస్ట్రియల్ (పౌడర్స్) మిల్లు కార్మికులు నేడిక్కడ మిల్లు ఆవరణలో ఒకరోజు నిరాహార దీక్ష జరిపారు.

ఆదివారం నైతం పనిచేయిస్తున్న మిల్లు మేనేజిమెంటు వైఖరికి నిరసనగా గత ఐదు రోజులుగా 12 వందలమంది కార్మికులు సమ్మె కొనసాగిస్తున్న విషయం పాఠకులకు విదితమే.

నేటి ఉదయం రెండు షిఫ్టులకు సంబంధించిన 8 వందల మంది కార్మికులు నిరాహారదీక్ష ప్రారంభించారు. మూడవ షిఫ్టుకు సంబంధించిన కార్మికులు మిగిలిన నాలుగు వందలమంది మధ్యాహ్నం 11 గంటలకు షిఫ్టు ప్రారంభ సమయానికి వచ్చి నిరాహార దీక్షలో చేరారు.

వివిధ కార్మికసంఘాల ప్రతినిధులు నేటి రాత్రి సమావేశమై కార్మికుల న్యాయమైన కోర్కెలను సాధించడానికి భవిష్యత్తులో తీసుకొనవలసిన కార్యక్రమం గురించి చర్చలు జరిపారని మదురై జిల్లా కార్మికసంఘ ప్రతినిధి తెలిపారు.

సేలంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం అవసరమని [illegible] కేంద్రప్రభుత్వానికి [illegible] మద్రాసు ముఖ్యమంత్రి వెల్లడించారు.

సోఫియాలో భారత కార్మికోద్యమ ప్రతినిధులు
(మే 10-14 తేదీల్లో ట్రేడ్ యూనియన్ యింటర్నేషనల్ సమావేశం సందర్భంలో)

ఎదుటి వరుసలో ఎడమనుండి కుడికి. శ్రీ ఎ. ఎస్. కె. అయ్యంగార్ (భారత నౌకా కార్మికుల సమాఖ్య కార్యదర్శి) శ్రీ సతీష్ ఛటర్జీ (ట్రేడ్‌యూనియన్ యింటర్నేషనల్ ప్రధాన కార్యదర్శి) (కీ) శ్రీ యస్. డి. సుంద్రియాల్ (ట్రేడ్‌యూనియన్ యింటర్నేషనల్) (ముందువరుస) 1. శ్రీ వి. వి. మహదేశ్వర్ (అ. భా. రై. మెన్స్ ఫెడరేషన్) 2, శ్రీ యం. వి. భద్రం (విశాఖపట్టణం హార్బర్ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు)

ఎన్. జీ. వో. లను మభ్యపెట్టే ప్రయత్నం

తాత్కాలిక సహాయం సమస్యపై ఉద్యోగుల సంఘం ప్రతినిధి విమర్శ

హైదరాబాదు, జూన్ 8

ఎన్. జి. వో. లకు తాత్కాలిక సహాయం యిచ్చే విషయం ఏకసభ్య వేతనాల కమిషన్ న్యాయమూర్తి శ్రీ ఎస్. డి. కృష్ణారావు శీఘ్రగతిని పరిశీలిస్తున్నారనీ, ప్రభుత్వ సిబ్బందికి ఎంతత్వరలో వీలైతే అంత త్వరలో ఈ విషయం తెలియచేస్తామనీ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

ప్రభుత్వం చేసిన ఈ ప్రకటన అస్పష్టంగానూ, సందిగ్ధంగానూ ఉందనీ, ఈ ప్రకటనను విశ్వసించ జాలమనీ అందువల్ల తాము తలపెట్టిన చర్యను యథాప్రకారమే జరుపుతున్నామనీ ఎన్. జి. వో. ల ప్రతినిధి తెలియజేశారు.

ప్రభుత్వం చేసిన ప్రకటనను బట్టి అసలు తాత్కాలిక సహాయం యిచ్చే విషయంలో ప్రభుత్వం తగినంత శ్రద్ధాశక్తులు చూపడం లేదనీ, ఏదో ఒక సాకుతో వాయిదా వేయడానికే చూస్తుందనీ ఈ ప్రతినిధి తెలియజేశారు.

ఎట్టి తతంగం లేకుండానే మైసూరు, మద్రాసు రాష్ట్రాలు తాత్కాలిక సహాయం మంజూరు చేసినప్పుడు ఆంధ్ర ప్రభుత్వం ఎందుకు చేయరాదని ప్రశ్నించారు.

ఎన్. జి. వో. లు అసమ్మతి ప్రదర్శనలు తలపెట్టినరోజునే ప్రభుత్వం ఇట్టి అస్పష్టమైన ప్రకటన చేయడంవల్ల ఎట్టి ప్రయోజనమూ లేదనీ, ఇది ఎవరినీ ఒప్పించజాలదనీ ఈ ప్రతినిధి తెలియజేశారు.

"మేము అవలంబించిన వైఖరి సుస్పష్టం. సంతృప్తికరమైన సమాధానం లభించకపోతే మేము అనుకున్న కార్యక్రమాన్ని కొనసాగిస్తాము." అని ఎన్. జి. వో. ప్రతినిధి అన్నారు.

ప్రభుత్వం చేసిన ప్రకటనలో ఇంకా ఈ వివరాలున్నాయి.

ప్రభుత్వ ప్రకటన

"ప్రభుత్వోద్యోగుల ప్రస్తుత వేతనాలను ఎలవెన్సులను పరిశీలించి, తగు సిఫారసులను చేయడానికి నియమించిన న్యాయమూర్తి శ్రీ ఎస్. డి. కృష్ణారావు తమ పదవిని స్వీకరించడానికి బెంగుళూరునుండి తిరిగి హైదరాబాద్ వచ్చాడు.

1965 మేలో ఉద్యోగుల సంఘాలకు ఆర్థికశాఖ ఉప కార్యదర్శి వేతనాల కమిషన్ తరఫున ఒక ఉత్తరం వ్రాస్తూ తాత్కాలిక సహాయం ఎంత ఉండాలో ఆధారపూర్వకంగా తెలియచేయవలసిందని కోరారు.

ఈ రేటుకు అనేక సమాధానాలు వచ్చాయి. ఈ ప్రతిపాదనలను కమిషన్ పరిశీలించుతూంది. ఈ తాత్కాలిక సహాయం యిచ్చే విషయమై తమ సిఫారసులను ప్రభుత్వానికి శీఘ్రంగా అందజేస్తామని వేతనాల కమిషన్ వాగ్దానం చేసింది.

ఏకసభ్య కమిషన్‌గా నియమించబడిన న్యాయమూర్తి శ్రీ కృష్ణారావు ఇంకా తమ పదవిలో ప్రవేశించలేదు. అట్టి సందర్భంలో కమిషన్ అధిపతిగా తాత్కాలిక సహాయం గురించి పరిశీలన ఇంకా ప్రారంభంకాలేదనీ. అందుచేత తాత్కాలిక సహాయం గురించి ఇప్పుడు కమిషన్ పరిశీలించుతూందని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదమనీ ఇక్కడ భావించబడుతూంది.

తిరుపతి ఎన్. జి. వో. సంఘ కార్యవర్గం

తిరుపతి, జూన్ 2

తిరుపతి ఎన్. జి. వో. సంఘ ఎన్నికలు ఇటీవల జరిగాయి. సంఘ అధ్యక్షులుగా శ్రీ యం. రామకృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎ. సుమంతశాయనం, ప్రధాన కార్యదర్శిగా శ్రీ షేక్ హుస్సేన్, సంయుక్త కార్యదర్శిగా శ్రీ కె. గోపాలశెట్టి, కోశాధికారిగా శ్రీ పి. యస్. సుబ్రహ్మణ్యంగార్లు ఎన్నికైనారు. కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా మరొక పదిమంది ఎన్నికైనారు.

సమావేశానికి రాష్ట్ర ఎన్. జి. ఓ సంఘ నాయకులు శ్రీ రాజారావు, శ్రీ ప్రకాశరావు గార్లు హాజరైనారు. (వి.సి.)

కైరోలో భారత ప్రధాని శాస్త్రి

విమానాశ్రయంలో ఘన స్వాగతం

కైరో, జూన్ 9

భారతప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ఢిల్లీనుండి నేటి ఉదయం ఇక్కడికిచేరారు. శ్రీ శాస్త్రి 24 గంటలపాటు కైరోలో గడిపిన పిమ్మట రేపు కెనడాకు బయలుదేరి వెళతారు.

కైరో విమానాశ్రయంలో ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధానమంత్రి అలీసాబ్రీ ప్రభృతులు శ్రీ శాస్త్రికి ఘనస్వాగతం యిచ్చారు. శ్రీ శాస్త్రి ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా విమానం విమానాశ్రయంలో దిగకముందు ఐక్య అరబ్ రిపబ్లిక్ జెట్ ఫైటర్ విమానాలు ఎదురేగి తోడి తెచ్చాయి.

అలీసాబ్రీ ప్రధాని శాస్త్రితో కరచాలనం చేసి అధ్యక్షుడు నాజర్ అభినందనలు తెలియచేశాడు.

కైరోలోని భారత రాయబారి శ్రీ యస్. యన్. హక్సర్. కైరోలోని భారతీయ పౌరులు. దౌత్యకార్యాలయ సిబ్బంది విమానాశ్రయంలో శ్రీ శాస్త్రికి స్వాగతం చెప్పారు.

విమానాశ్రయంలో శ్రీ శాస్త్రి సైనిక గౌరవ వందనం స్వీకరించారు.

ప్రధాని శాస్త్రి విమానాశ్రయం నుండి అతిథి భవనానికి వెళ్ళేముందు విమానాశ్రయ భవనం ముందు కొంతదూరం నడిచారు. ఈ సందర్భంలో అక్కడ గుమికూడి ఉన్న ఈజిప్టు పౌరుల సమూహం ఆయనను అభినందించి స్వాగతం చెప్పారు.

శ్రీ శాస్త్రితోపాటు ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీసాబ్రి కూడా అతిథి భవనానికి వచ్చారు.

శ్రీశాస్త్రి కైరోలో అనధికార పర్యటన జరుపుతున్నప్పటికి కైరోలోని వీధులన్నింటిని భారత జాతీయ పతాకాలతో అలంకరించారు.

కైరోలోని ఏకైక ఆంగ్ల పత్రిక అరబ్బు ప్రజల మిత్రుడు శ్రీ నెహ్రూ వారసుడు ప్రధాని శాస్త్రి అని అభినందిస్తూ రాసింది.

శ్రీ శాస్త్రి ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని కార్యాలయానికి స్థానిక కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నం 11 గంటలకు వెళతారు. తర్వాత అలీసాబ్రితో కలిసి అధ్యక్షభవనానికి వెళతారు. అక్కడ విందు సందర్భంలో శ్రీ శాస్త్రి నాజర్‌తో సంభాషణలు జరుపుతారు.

ఢిల్లీలో వీడ్కోలు

న్యూఢిల్లీ, జూన్ 9

భారత ప్రధాని శ్రీ శాస్త్రి నేటి తెల్లవారు ఝామున 1-55 గంటలకు ఇక్కడ నుండి బయలుదేరి కైరో మీదుగా కెనడా పర్యటనకు వెళ్ళారు.

ఆయన మూడు వారాలపైగా కైరో, కెనడా, లండన్, ఆస్ట్రియాలలో పర్యటిస్తారు. ప్రధాని శాస్త్రి విదేశీ పర్యటనకు బయలుదేరుతున్న సందర్భంగా పాలం విమానాశ్రయంలో ఆయనకు ఘనమైన వీడ్కోలు యివ్వబడింది.

వీడ్కోలు ఇచ్చిన వారిలో కేంద్ర హోం మంత్రి శ్రీ నందా, ఇతర మంత్రులూ, పార్లమెంటు సభ్యులూ, దౌత్య ప్రతినిధులూ, ఇతర ఉన్నతోద్యోగులు ఉన్నారు.

ప్రధాని శాస్త్రితోపాటు ప్రధాని కార్యదర్శి శ్రీ యల్. కే. ఝా, సంయుక్త కార్యదర్శి శ్రీ రాజేశ్వర ప్రసాద్, అదనపు కార్యదర్శి శ్రీ ఎ. యన్. వెంకటరామన్‌యిూడా ప్రధాని వెంట వెళ్ళారు.

"కెనడాలో పర్యటించడానికి, కెనడా ప్రధాన మంత్రి ఆయన సహచరులను కలుసుకొనడానికి నేను ఎదురుచూస్తున్నా"నని శ్రీ శాస్త్రి చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"కెనడా [illegible]. మా ఉభయుల సంబంధాలు [illegible] ప్రపంచ [illegible] శాంతి [illegible] నేను నమ్ముతున్నాను.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితి [illegible] ప్రధాని [illegible].

[illegible]

అని అన్నారు.

కైరోలో [illegible]

[illegible]

([illegible])

సమ్మె హక్కు వదులుకోవడానికి రైల్వే పనివారి సమాఖ్య తిరస్కృతి

విట్లీ కౌన్సిళ్ల ప్రయోజనం అనుమానాస్పదమని విమర్శ

సమాఖ్య ప్రధానకార్యదర్శి ఆల్వారిస్ పత్రికాగోష్ఠి

విశాఖపట్నం, జూన్ 8

విట్లీ కౌన్సిళ్ళలో ప్రాతినిధ్యం పొందేందుకు సమ్మె హక్కును వదులుకోవాలనే ప్రభుత్వ ప్రతిపాదనను అఖిలభారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య తిరస్కరించిందని సమాఖ్య ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యులుఅయిన శ్రీ పీటర్ అల్వారిస్ నేడిక్కడ పత్రికలవారికి తెలిపారు.

మొన్న ఆదివారం వాల్తేరులో జరిగిన సమాఖ్య జనరల్ కౌన్సిల్ సమావేశం ఆమోదించిన తీర్మానాన్ని శ్రీ అల్వారిస్ పత్రికలకు నేడు విడుదల చేశారు.

ప్రజాస్వామ్యంలో సమ్మె హక్కు అనేది "ప్రాథమిక హక్కు" అని కౌన్సిల్ ఆమోదించిన తీర్మానంలో స్పష్టం చేశారు.

సంయుక్త సంప్రదింపుల కమిటీ (విట్లీ కౌన్సిల్) ప్రయోజనంఎంతో అనుమానాస్పదం, ఈకౌన్సిళ్ళనిర్మాణం తీరుచూస్తే అందులోభాగస్వాములు అయ్యే వారి విశ్వాసాన్ని సడలించేదిగా వుంది. సంప్రదింపుల యంత్రాంగం పని చేసే మొదటిదశలో, కార్మికులు సమ్మెహక్కును వదులుకోవాలనే ప్రభుత్వవాదనతో సమాఖ్య ఏకీభవించలేక పోతున్నదని ఆ తీర్మానంలో కౌన్సిల్ పేర్కొన్నది.

భారత - హంగరీల సంస్కృతీ ఒప్పందంపై సంతకాలు పూర్తి

వియన్నా, జూన్ 8

రానున్న రెండు సంవత్సరాలకు భారత హంగరీలమధ్యకుదిరినసాంస్కృతిక ఒప్పందంపై సంతకాలు పూర్తయినాయని, హంగరీ వార్తా సంస్థ ప్రకటించింది.

భారత సంస్కృతీ వ్యవహారాల మంత్రి [illegible], హంగరీ సంస్కృతీ వ్యవహారాల సంస్థ తాత్కాలిక అధ్యక్షులు డాక్టర్ రోస్తాలు ఈ ఒప్పందంమీద సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం క్రింద ఉభయ దేశాలు శాస్త్రజ్ఞుల్ని, ఉపాధ్యాయుల్ని పరస్పరం మార్పిడి చేసుకుంటాయి.

అలాగే ప్రదర్శనలు, ప్రచురణలు జరుగుతాయి.

ప్రపంచ బ్యాంకి సమావేశంలో సిలోన్‌కి సహాయం

కొలంబో, జూన్ [illegible]

[illegible] ప్రభుత్వ [illegible] సమావేశానికి [illegible], సిలోన్ సహాయకర్తల [illegible] సమావేశం [illegible] ప్రభుత్వ [illegible] ద్వారా తెలుస్తూంది.

ప్రపంచబ్యాంకి [illegible] చేస్తుందని. [illegible] బ్యాంకి [illegible] ఆధ్వర్యాన [illegible] వస్తున్నారు.

[illegible] సిలోన్ [illegible] జరుగవచ్చని కూడా తెలుస్తూంది.

సిలోన్ నుండి ఒక ఉన్నత స్థాయి [illegible] ఆరవలో పాల్గొంటుంది. సిలోన్ [illegible] అభివృద్ధి దృష్ట్యా. సిలోన్ ఎదుర్కొను అవసరాలను గురించి నిర్దిష్టమైన చర్చలు [illegible] ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ధోరీగని ప్రమాదం:

బాధ్యులైన మంత్రులు రాజీనామాయివ్వాలి

హింద్ మజ్దూర్ సభ అధ్యక్షుని డిమాండ్

కలకత్తా, జూన్ 8

ధోరీ బొగ్గుగనుల్లో ప్రమాదం, గనుల [illegible]. యజమానుల నిర్లక్ష్యం, చేతకాని తనంవల్లనే జరిగిందని, హింద్ మజ్దూర్ సభ అధ్యక్షులు, దేవెన్ సేన్ నేడిక్కడ తెలియచేశారు.

ధోరీ బొగ్గుగనిలో ప్రమాదం జరిగినవెంటనే శ్రీ సేన్ ఆ ప్రాంతం సందర్శించి "గ్యాస్ ప్రేలుడు [illegible]. అది వెంటనే పెద్ద [illegible] మారిపోయిందని [illegible] అభిప్రాయం [illegible]" అని [illegible] చెప్పారు.

1923 లో ఆ గనిలో గ్యాస్ ఉత్పత్తి [illegible] ప్రకటించబడింది, తరువాత [illegible], ఆ గనిలో గ్యాస్ ఉత్పత్తి [illegible] తెలియచేశారని శ్రీ సేన్ చెప్పారు. [illegible] గ్యాస్ ఉత్పత్తి [illegible] గనిలో [illegible] గ్యాస్ ఉత్పత్తి [illegible]. [illegible] గనులలో [illegible] పరిశీలనా [illegible]. [illegible] పరిశీలనా జాగ్రతలు [illegible] అన్నారు శ్రీ సేన్.

ప్రమాదం విచ్ఛిన్న వర్గాల ద్వారా జరిగిందని చెప్పడం "తప్పు, మోసపూరితం" అని [illegible] శ్రీ సేన్. అవసరంగా చెప్పి గనులకాళి. [illegible] బాధ్యత నుండి రాను తప్పునని, కార్మికులమీదనని, మరో పార్టీ మీదనని ఆరోపణను నెట్టివేసే ప్రయత్నమే తప్ప మరొకటి రావన్నారు.

"కేంద్ర గనుల, ఇంధనాల, కార్మిక, ఉద్యోగశాఖల మంత్రులు వెంటనే తమ పదవులకు రాజీనామా యివ్వాలి. గని యజమానిని, మేనేజింగ్ ఏజంటును వెంటనే అరెస్టు చేయాలని" నేను గట్టిగా అభిప్రాయపడుతున్నాను అని చెప్పారు శ్రీ సేన్.

ఈ ప్రమాదానికి ముఖ్యబాధ్యులైన వ్యక్తులను [illegible] వేయడానికి [illegible], [illegible] ప్రభుత్వ [illegible] అవహాస్యం పాలయినట్లు [illegible].

యన్. జి. ఓ. నాయకునికి సంజాయిషీ నోటీసు

సివిల్ సర్వీస్ నిబంధనావళిని ఉల్లంఘించారని ప్రభుత్వ ఆరోపణ

హైదరాబాదు, జూన్ 9

1964 ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీస్ ప్రవర్తన నిబంధనావళి 17 (1) అంశంక్రింద క్రమశిక్షణా చర్య ఎందుకు తీసుకోరాదని రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగులసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములుకు రాష్ట్ర ప్రభుత్వం నోటీసు యిచ్చింది.

[illegible] ప్రభుత్వ [illegible]. [illegible] ప్రభుత్వ [illegible] సమావేశానికి [illegible]. ఈ నిబంధన [illegible] [illegible] జరిగి [illegible].

1964 [illegible] 17 [illegible] రాష్ట్ర [illegible] ఉద్యోగుల [illegible].

[illegible] ప్రభుత్వ [illegible]. [illegible] అనుమతి [illegible] ఆంధ్ర, [illegible] ప్రభుత్వ [illegible].

మద్రాస్ టాక్సీ డ్రైవర్ల సమ్మెవిరమణ

మద్రాస్, జూన్ 8

మద్రాసునగరంలో టాక్సీల ఆటో రిక్షాల డ్రైవర్లు నేటిరాత్రి తమ సమ్మె విరమించారు.

ఈ సమ్మెను విరమించాలని [illegible] టాక్సీ డ్రైవర్లసంఘం తీర్మానించింది.

ఒక [illegible] ఒక టాక్సీ డ్రైవరుపై [illegible] నగరంలోని [illegible] ప్రారంభించారు.

[illegible]

ప్రజాస్వామ్య మనుగడకు, శాంతి పరిరక్షణకు కృషి

శ్రీ కృష్ణమీనన్ అభిభాషణ

న్యూఢిల్లీ, జూన్ 7

ప్రజాస్వామ్య మనుగడకు, శాంతి పరిరక్షణకు మహత్తరమైన కృషి చేయడం అవసరమని మాజీ రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడిక్కడ చెప్పారు.

ఫాసిజంపై విజయం, 20వ వార్షికోత్సవం సందర్భంగా భారత - [illegible] మండలి నేడిక్కడ ఏర్పాటు చేసిన సభలో శ్రీ కృష్ణమీనన్ ప్రసంగిస్తూ, ఫాసిజంపై [illegible] ఫాసిజంపై సాధించిన విజయానికి [illegible] అటంబాంబు [illegible] సంక్షిప్తంగా [illegible]. జపానులో ఫాసిజం అంతానికి ఉపయోగించిన అటంబాంబు కొన్ని విపత్కర పరిణామాలను కూడా కల్గించిందన్నారు.

విపరీతమైన [illegible] పైవినాశనం [illegible] ద్వారా [illegible] దన్నారు.

[illegible]

[illegible] ఆసియా [illegible] జపాన్‌లో [illegible].

[illegible]

భారతదేశంలో [illegible] అంటున్నారని. [illegible] అని ఆయన అన్నారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

[illegible], జూన్ 9

నేడు విజయవాడలో 109 ఫారన్‌హీటు [illegible] ఉష్ణోగ్రత [illegible].

విశాలాంధ్ర

చర్విత చర్వణం

రోజు రోజుకూ పడిపోతున్న విద్యాప్రమాణాల పునరుద్ధరణకు తీవ్రకృషి జరగాలని, శ్రీనగర్‌లో జరిగిన అఖిలభారత విద్యామంత్రుల సమావేశం తీర్మానించింది. కేంద్ర విద్యామంత్రి చాగ్లా తదితరుల ప్రసంగాలన్నిటిలోనూ ఇదే భావం ప్రధానంగా వ్యక్తమైంది

విద్యా ప్రమాణాల పునరుద్ధరణ అంటూ పాడిందే పాటగా నిరర్థకమైన పునశ్చరణ తప్ప ఈ సమావేశం చేసిన తీర్మానాలలోగాని, సూచనలలోగాని, విద్యా ప్రమాణాల పునరుద్ధరణకు తోడ్పడే అంశాలుమాత్రం లేవు.

విద్యకొరకై ఆసక్తితో ముందుకు వస్తున్న విద్యార్థు లందరికి తగినన్ని విద్యాలయాలు ఏర్పరచలేక పోవటం ప్రభుత్వ విధానాలలోని ప్రధానలోపం

పాఠశాలలు తెరిచే రోజులలో, 1వ క్లాసునుండి. వైద్య విద్యవరకు ప్రతి తరగతిలోనూ. సీట్లకొరకు విద్యార్థులు, తల్లిదండ్రులు అగచాట్లు పడటం మామూలైపోయింది క్రమశిక్షణ, బోధన బాగా ఉంటుందనే నమ్మకంగల పాఠశాలలో చేరటానికి విద్యార్థులు, సహజంగానే ప్రయత్నిస్తుంటారు. హెచ్చు జీతాలు విరాళాలుసైతం చెల్లించటానికి సిద్ధపడుతున్నారు.

ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని, కొన్ని ప్రైవేటు పాఠశాలలు హెచ్చుజీతాలు వసూలుచేస్తున్నాయి. వైద్యం ఇంజనీరింగ్‌వంటి సాంకేతిక విద్య బోధించే కొన్ని కళాశాలలు ఒక్కొక్క విద్యార్థినుండి 5 నుండి 6 వేలవరకు విరాళాలు వసూలు చేస్తున్న ఉదంతాలూ ఉన్నాయి.

ఈ పద్ధతి ధనికవర్గాలకు చెందిన విద్యార్థులకేలాభిస్తున్నమాటనిజం విద్యాప్రమాణాలు, ముఖ్యంగా సాంకేతిక విద్యా ప్రమాణాలు పడిపోవటానికి ఈ విరాళాల వసూలు పద్ధతి ఒక కారణమైనమాట నిజం,

కాని ఇందుకు పరిష్కార మార్గం ఏమిటి?

కళాశాలల సంఖ్యను, ముఖ్యంగా సాంకేతిక కళాశాలల సంఖ్యను పెంచటం ఒక్కటే ఇందుకు పరిష్కారం

కేంద్ర ప్రణాళికా సంఘం విద్యామంత్రుల సమావేశానికి సూచించినట్లు విశ్వ విద్యాలయాలలో చేరే విద్యార్థులసంఖ్యను తగ్గించటం విద్యా ప్రమాణాల పునరుద్ధరణకుమార్గంకానేకాదు పైపెచ్చు విరాళాలు చెల్లించైనాసరే ప్రైవేటు కళాశాలల్లో చేరకతప్పదనే ధోరణి విద్యార్థులలో బలపడటానికే ఈ సూచన తోవతీస్తుంది.

సెకండరీ దశవరకు ప్రాంతీయ భాషలలో విద్యాబోధన జరిపి కళాశాల దశలో మాత్రం ఇంగ్లీషులోనే విద్యాబోధన సాగిస్తూ వుండటం, విద్యాప్రమాణాల పతనానికి మూలకారణం కళాశాలలోకి ప్రవేశించిన విద్యార్థి ఒకటి రెండేండ్లపాటు తన శ్రద్ధనంతటినీ పాఠ్యాంశాన్ని నేర్చుకోటానికంటె, ఆంగ్లభాషలో జరుగుతున్న బోధనను అర్థం చేసుకోటానికే వెచ్చించ వలసి వస్తున్నది.

విశ్వవిద్యాలయాల్లో సైతం ప్రాంతీయభాషలలో బోధన జరిగితేనే ఈ అవరోధం తొలగుతుంది.

కానిఆశ్చర్యమేమంటే. శ్రీనగర్‌లో సమావేశమైన విద్యామంత్రులు ఏ ఒక్కరు కూడా ఈ అంశాన్ని ప్రస్తావించనేలేదు. నాలుగో ప్రణాళికలో ప్రాంతీయ విద్యాభివృద్ధికి 17 కోట్లతో ఒక పథకాన్ని ఏర్పరచాలని కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనను విద్యా ఆమోదించి, అంతటితో తమ పని ముగిసినట్లు భావించారు.

విద్యా ప్రమాణాలు పెరగాలంటే ముందుగా విద్యావేత్తల, అవగాహనలో గుణాత్మకమైన మార్పురావాలి. శతాబ్దాల తరబడి, విదేశీ భాషలో విద్యా బోధనకలవాటుపడిన గాడినుండి బైటపడి, ప్రాంతీయ భాషలలో బోధనకు సిద్ధపడాలి

కాని ఆ ధోరణి శ్రీనగర్ సభలో ఏమాత్రం వ్యక్తం కాలేదు.

కాంగ్రెసు కార్యవర్గంలో ముఖ్యమంత్రులు ఇటీవల భాషా సమస్యపై చేసిన తీర్మానానికి భాగస్వామి అయిన శ్రీ చాగ్లా ఆ నూతన నిర్ణయ ప్రాధాన్యాన్ని విద్యామంత్రుల సభలో ప్రస్తావించనైనా లేదు

ఏదో మొక్కుబడిగా, ప్రాంతీయ భాషలలో విద్యాబోధన జరపాలని విద్యామంత్రి అంగీకరిస్తున్నారేగాని, ఆచరణలో అందుకవసరమైన ఏ ఒక్కచర్య తీసుకోవటంలేదు. కనీసం ఆ సమస్య లోటుపాటులనైనా ఆలోచించటంలేదు.

చరిత్ర, అర్థశాస్త్రం లాంటి సాంఘిక విజ్ఞానశాస్త్రాల బోధన జాతీయ సాంప్రదాయాల కనుగుణంగా జరగాలని, చరిత్రగ్రంథాలను జాతీయదృష్టితో తిరిగి రాయించాలని శ్రీ చాగ్లా చేసిన సూచన పూర్తిగా సరైనది

నిజానికి దేశంలో ప్రజాతంత్ర వాదులు ఎంతోకాలంగా యీభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ప్రథమ జాతీయ స్వాతంత్ర్య సంగ్రామాన్ని సిపాయి తిరుగుబాటుగానూ ప్రాచీన భారత చరిత్ర యావత్తూ కులమత ప్రాంతీయ ఘర్షణా ప్రధానమైనట్టిది గానూ బోధించే చరిత్ర గ్రంథాలు విద్యార్థులకు విజ్ఞానాన్ని కలిగించకపోగా విషబీజాలు నాటుతున్నాయనటంలో సందేహం లేదు. కనుక చరిత్ర అర్థశాస్త్రం, తత్వశాస్త్రం, రాజకీయశాస్త్రం వంటి సాంఘిక శాస్త్రాలన్నిటికి జాతీయదృష్టితోనూ, ఆధునిక దృష్టితోనుబోధించాలి అందు కవసరమైన పాఠ్య గ్రంథాలను రచించటానికి వెంటనే పూనుకోవాలి.

ఉపాధ్యాయ నియోజక వర్గాలను రద్దుచేయాలని విద్యామంత్రుల సభ చేసిన తీర్మానం పూర్తిగా అనుచితం.

ఉపాధ్యాయుల వేతనాలు గౌరవప్రదమైనజీవనస్థాయికి ఏమాత్రం తగినట్లు లేవు. ఉన్నత విద్యా ప్రమాణం కలవారిని ఉపాధ్యాయవృత్తి ఆకర్షించలేకపోతున్నది. ఉపాధ్యాయులు తమ వృత్తిపట్ల పూర్తి శ్రద్ధ వహించకపోవటానికి చాలీచాలని ఈ వేతనాలు ఒకకారణం ఇదొక్కటేకాక ఉపాధ్యాయులుఅనేకమైన ఇతర ఇబ్బందులను అనుభవిస్తున్నారు.

ఈ బాధలన్నిటినీ శాసనసభ వేదికలపై వ్యక్తం చేయటానికి తమ న్యాయమైన హక్కులకై ఆందోళన చేయటానికి, ఉపాధ్యాయులకు కేటాయించబడిన ప్రత్యేక నియోజక వర్గాలు ఉపయోగ పడుతున్నాయి ఈ నియోజకవర్గాలలో హెచ్చుభాగం కాంగ్రెసేతర పార్టీలకు చెందిన ఉపాధ్యాయ ప్రతినిధులు ఎన్నికైన విషయంకూడా గమనార్హం.

ప్రతిపక్షాలవారే హెచ్చుగా యీ నియోజకవర్గాలలో ఎన్నికవున్నారనే దుగ్ధతో కాంగ్రెసు నాయకులకు ఈనియోజకవర్గాలను రద్దుచేయాలనే ఆలోచన ప్రారంభమైంది అందుకు విద్యామంత్రులు ఆమోద ముద్ర వేస్తున్నారు ఇది శోచనీయం.

విద్యా ప్రమాణాల పునరుద్ధరణ ఉపాధ్యాయుల సంపూర్ణ ఐచ్ఛిక సహకారాలతో మాత్రమే సాధ్యం. ఉపాధ్యాయ నియోజకవర్గాల రద్దు అందుకు ఏమాత్రం తోడ్పడకపోగా విరుద్ధ ఫలితాలను కలిగిస్తుంది,

విద్యా ప్రమాణాలు పతనమవుతున్నాయనే ఆందోళనను వ్యక్తంచేసినంతమాత్రాన చాలదు. అందుకు మూలకారణాలను పరిశీలించి. గుణాత్మకమైన మార్పులను అమలుజరిపితేనే విద్యా ప్రమాణాల పునరుద్ధరణ సాధ్యం.విద్యామంత్రులసభ ఈకర్తవ్య నిర్వహణలో పూర్తిగా విఫలమైంది

జగన్మోహన్ రెడ్డిని బలపర్చాలని కమ్యూనిస్టుపార్టీ

చినకొండూరు ఉపఎన్నికలో

హైదరాబాద్, జూన్ 8

చినకొండూరు ఉపఎన్నికలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ కొండవీటి జగన్మోహన్ రెడ్డిని బలపర్చాలని నిన్న సూర్యాపేటలో జరిగిన నల్గొండజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నిర్ణయించింది. జూన్ 13న ఈ నియోజక వర్గ ఎన్నిక జరుగుతుంది.

జగన్మోహన్ రెడ్డి విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేయవలసిందిగా పార్టీ కార్యకర్తలకు, సభ్యులకు, సానుభూతి పరులకు విజ్ఞప్తి చేసింది.

జిల్లా సమితి కార్యదర్శి శ్రీ అడ్డగట్ల రామచంద్రారెడ్డి, శాసనసభ్యులు శ్రీ కె. రామచంద్రారెడ్డి, శ్రీ బి. ధర్మభిక్షం, తదితరులు ఈ సందర్భంలో ముఖ్య కేంద్రాలలో పర్యటిస్తారు.

జగన్మోహనరెడ్డికి ఓట్లు ఇవ్వవలసిందిగా జిల్లా కమ్యూనిస్టు సమితి కరపత్రాలు వేసి ప్రచారం ప్రారంభించింది.

కమ్యూనిస్టుపార్టీని బ్రద్దలు చేసిందెవరు? ఐక్యతకు ప్రస్తుతం అవరోధంగా వుందెవరు?

“ప్రపంచంలో ఏ దేశంలోనైనా సరే ఒకటికంటే ఎక్కువ కమ్యూనిస్టు పార్టీలు వుండవలసిన అవసరం లేనే లేదు” అంటూ కలకత్తాలో సమావేశమైన మధ్యేమార్గ కమ్యూనిస్టులు (సెంట్రిస్టులు) రాజకీయ నిర్మాణ తీర్మానంలో ఉద్ఘాటించారు. సెంట్రిస్టులు కూడ ప్రత్యేక కమ్యూనిస్టు పార్టీగా ఏర్పడాలనే దృక్పథాన్ని వారు వ్యతిరేకించారు అందుచేత తాము ఇకముందు కూడ "కమ్యూనిస్టు యూనిటీ కమిటీ"గా మాత్రమే వ్యవహరించుతామనీ, కమ్యూనిస్టు ఉద్యమంలో ఐక్యతను సాధించేటందుకు కృషి చేస్తామనీ ప్రకటించారు.

మార్క్సిజం - లెనినిజం బోధించే రాజకీయ అవగాహనను, నిర్మాణ సూత్రాలను చిత్తశుద్ధితో పాటించేవారందరూ ఒక దేశంలో ఒకే కమ్యూనిస్టుపార్టీ వుండాలన్న ఆశయాన్ని గౌరవించుతారు. తాత్కాలికంగా విషమ పరిస్థితులు ఎదుర్కొన్నప్పుడు ఒకే పార్టీకి చెందినప్పటికీ అభిప్రాయభేదాలు రావచ్చు. వాటిని చర్చలద్వారా, మెజారిటీ నిర్ణయాలను అమలు జరపటంద్వారా చారిత్రక గుణపాఠాలను నేర్చుకోవడంద్వారా విమర్శ ఆత్మవిమర్శనద్వారా కాలక్రమేణా పరిష్కరించుకోవచ్చు.

కాని దురదృష్టవశాత్తు మార్క్సిజం - లెనినిజం మనకు నేర్పిన నిర్మాణ సూత్రాలను పాటించడానికి తృణీకరించి కొందరు ‘అపర మార్క్సిస్టులు’ భారత కమ్యూనిస్టుపార్టీని విచ్ఛిన్నం చేశారు. బయటకుపోయి పోటీపార్టీని స్థాపించుకున్నారు. ఈ వాస్తవ విషయాన్ని చిత్తశుద్ధిగలవారెవరూ నిరాకరించలేరు.

చీలికకు కారకులెవరు?

అందుచేత భారతదేశంలో ఒకే కమ్యూనిస్టుపార్టీ వుండాలని కోరుతున్న సెంట్రిస్టు మిత్రులు, కమ్యూనిస్టు వుద్యమాన్ని ఐక్యపరచాలనే లక్ష్యాన్ని సాధించాలంటే ముందుగా చీలికకు కారణాలేమిటో స్పష్టపరచాలి. ఆ కారణాలను తొలగించడానికి హృదయపూర్వకంగా పూనుకోవాలి.

కాని కలకత్తా సమావేశం తీర్మానాల్లో అలాంటి కృషి కన్పించదు. ఎందువల్ల విభేదాలొచ్చాయో, విచ్ఛిన్నానికి కారకులెవరో చెప్పలేదు పైగా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్ష పదవినుండి శ్రీ డాంగేను తొలగించడానికి ఐక్యతను కాంక్షించేవారందరూ అంగీకరించాలని తీర్మానించింది.

"రెండు ముఠాలను ఐక్యపరచే కృషికి" డాంగే ఆటంకంగా వున్నట్లుగా చిత్రించడానికి కలకత్తా సభ ప్రయత్నించింది.

భారత-చైనా సరిహద్దుల విషయమై ఉభయ ప్రభుత్వాల మధ్య ఘర్షణలు ప్రారంభమైనపుడు 1959 లోనే భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితిలో విభేదాలు పొడచూపాయి.

తరువాత ఈ విభేదాలు 1962 అక్టోబరు చైనా సాయుధ దాడిని ప్రారంభించినపుడు తీవ్రరూపం ధరించాయి. ఈసందర్భంలో జరిగిన జాతీయ సమితి సమావేశంలో తీవ్రమైన చర్చలు జరిగాయి.

భారత దేశాన్ని ఎదుర్కొంటున్న విషమ పరిస్థితులను వినియోగించుకుని అభివృద్ధి నిరోధకులంతా కలసి కమ్యూనిస్టు వ్యతిరేకతను రెచ్చగొడుతున్న రోజులవి. కొందరు దుండగులు కేంద్రపార్టీ ఆఫీసుకు నిప్పంటించారు, అనేకచోట్ల పార్టీ ఆఫీసులపై దాడులు చేయించారు, కమ్యూనిస్టుపార్టీని దేశద్రోహకరమైనదిగా చిత్రించడానికి ప్రయత్నించారు.

అప్పటి జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను సాకల్యంగా పరిశీలించి జాతీయ సమితి సరిహద్దుపై చైనాసాయుధదాడిని నిరసించుతూ తీర్మానించింది. మైనారిటీ సభ్యులకు అదినచ్చలేదు ఒక పెట్టుబడిదారీ దేశానికి సోషలిస్టు దేశానికి సరిహద్దు తగాదావచ్చినపుడు కమ్యూనిస్టుపార్టీ సోషలిస్టు దేశాన్ని విమర్శించడమే తప్పనీ, దేశరక్షణకు పూనుకోవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేయడమే పెట్టుబడిదారీ ప్రభుత్వానికి తోకగా తయారవడమనీ, వాదించారు.

ప్రశాంత్

పెకింగ్ రేడియో పిలుపు

ఇదే సమయంలో పెకింగ్ రేడియో జాతీయ సమితిలో మెజారిటీని రివిజనిస్టులనీ "డాంగే ముఠా" అని నామకరణం చేసింది. విడివాద ఒంటెత్తు ధోరణిని అనుసరించుతున్న చైనా సలహాలను పాటించినవారు మాత్రమే విప్లవకారులనీ, ప్రజానాయకులనీ కీర్తించింది, పార్టీని చీల్చవలసిందిగా బహిరంగ పిలుపు నిచ్చింది,

చైనాపార్టీ సలహాలను అనుసరించితే భారత కమ్యూనిస్టుపార్టీ అత్యధిక సంఖ్యాక ప్రజలకు దూరమైపోయేది. దేశానికి ప్రమాదం ఏర్పడినపుడు ద్రోహకరంగా ప్రవర్తించారనే అపఖ్యాతివచ్చేది. నిజానికి 1962 నవంబరు తీర్మానం అలాంటి ప్రమాదాల నుండి భారత కమ్యూనిస్టుపార్టీని రక్షించింది. దేశాభిమానం జాతీయతల పేరుతో అభివృద్ధి నిరోధకులు దాడిచేసేందుకు అవకాశ మివ్వకుండా కమ్యూనిస్టుపార్టీని కాపాడింది.

విచ్ఛిన్నానికి పునాదులు

పై తీర్మానం తప్పని వాదించిన జాతీయ కౌన్సిల్ సభ్యులు కొందరు "ఇక అంతర్గత పార్టీ చర్చలకు అవకాశంలేదని" నిర్ణయించుకున్నారు. తమ రాజకీయ నిర్మాణ పంథాను రూపొందించుకునేందుకు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అందుకొరకు శ్రీ ఎ. కె. గోపాలన్, రామదాస్ గార్లతో పోటీ పార్టీ కేంద్రాన్ని ఢిల్లీలో ఏర్పరచారు. శ్రీయుతులు సుందరయ్య, రామమూర్తి, సూర్జిత్‌గార్లు రాష్ట్రాల్లో కేంద్రాలను ఏర్పరచుకునేందుకు సంచారం బయలు దేరారు. ఈ విషయాలన్నీ కేంద్ర కంట్రోలు కమిషన్ దర్యాప్తులో స్పష్టంగా నిరూపించబడ్డాయి.

ఈ కృషి ఫలించకముందే ఉభయగ్రూపులకు చెందిన కమ్యూనిస్టులను ప్రభుత్వం అరెస్టుచేయడం, డిటెయిన్ చేయడం ప్రారంభించినందున పోటీపార్టీ నిర్మాణం తాత్కాలికంగా కుంటుపడింది. అయితేఆభావాలున్నవారు రహస్య గ్రూపులుగా ఏర్పడి, కరపత్రాలు పంచారు ప్రత్యేక పత్రికలను నెలకొల్పారు. జాతీయ కౌన్సిల్ తీర్మానాన్ని బలపరచేవారిని ప్రభుత్వ ఏజెంట్లని నిందా ప్రచారం చేయడం కొనసాగింది.

ఆ దశలో కమ్యూనిస్టుపార్టీ అరెస్టయిన రాజకీయ నాయకుల విడుదల చేయాలనిఆందోళన చేసింది, అత్యయిక పరిస్థితి పేరుతో ప్రజానీకంపై పన్నులభారం వేసినందుకు, జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా మహా విజ్ఞాపన యాత్రను నడిపింది.

లేఖల టైంబాంబు : పోటీ పార్టీ సంస్థాపన

జైళ్ళనుండి విడుదలయ్యాక సైతం ప్రస్తుత పోటీపార్టీ నాయకులు తమ విచ్ఛిన్న కార్యకలాపాలను మానలేదు. పార్టీ తీర్మానాలను ఉల్లంఘించడమేగాక 1964 మార్చిలో ‘డాంగే లేఖలనే పేరుతో’ కొన్ని డాక్యుమెంట్లను ప్రకటించారు. నలభై సంవత్సరాల క్రితం కాన్పూరుకుట్రకేసు ఖైదీగా వున్నపుడు బ్రిటిష్ అధికారులకు లొంగుబాటు పత్రాలు రాశాడనేది ఆరోపణల సారాంశం. ఇందుకొ అమెరికన్ సామ్రాజ్యవాదుల తొత్తుగా వ్యవహరించే "కరెంటు" పత్రికాధిపతి సహకారాన్ని అపరవిప్లవకారులు సంపాదించారు

నలభై యేళ్ళనాటివని చెబుతున్న ఆలేఖలు నిజమయినవనీ, శ్రీ డాంగే బ్రిటిష్ ప్రభుత్వానికి లొంగిపోయాడనీ నిజంగా నమ్మివుంటే అలాటివారు పార్టీ నిర్మాణ పద్ధతుల్లో ఆ సమస్యలను పరిష్కరించుకునేందుకు సంపూర్ణావకాశాలున్నాయి. అలాగాక 64 ఏప్రిల్‌లో జరుగబోతున్న జాతీయ కౌన్సిల్ సమావేశానికి ముందుగా ఇలా బజారున పడ్డారంటే పార్టీని విచ్ఛిన్నం చేయాలన్న నిర్ణయానికి ముందుగానే వచ్చారని తేటతెల్లమౌతుంది

జాతీయ కౌన్సిల్ సమావేశంలో అల్లరి చేయడానికి మాత్రమే విచ్ఛిన్నకారులు ఆలేఖలను వినియోగించుకున్నారు. వాటి నిజానిజాలను విచారించడానికి నియమించిన కమీషన్ నివేదిక కొరకు సైతం ఆగలేదు సమావేశాన్నుండి బైటికిపోయి. బహిరంగంగా పోటీపార్టీ నిర్మాణానికి పూనుకొన్నారు.

ఇదంతా కమ్యూనిస్టు పార్టీ అభిమానులందరికి తెలిసిన గాథనే! కాని కలకత్తాలో సమావేశమైన సెంట్రిస్టు మిత్రులు మాత్రం పార్టీ విచ్ఛిన్నానికి కారణాల జోలికిపోలేదు పైగా డాంగేను తొలగించితే కమ్యూనిస్టు వుద్యమం ఏకమైపోతుందనే చిట్కా చూపడానికి తయారయ్యారు.

చిట్కాలో కొత్తదనమేమీలేదు

కమ్యూనిస్టు పార్టీని విచ్ఛిన్నం చేసి, బహిరంగంగా పోటీపార్టీని సంస్థాపించిన నాయకమ్మన్యులే కమ్యూనిస్టు వుద్యమ క్షేమాన్ని కాంక్షించే స్నేహితుల ప్రశ్నలకు సరైన సమాధానం యివ్వలేక వితండవాదం ప్రారంభించారు. పార్టీ అధ్యక్షులుగా డాంగేను తొలగించితే తాము పోటీ పార్టీని ఏర్పరచే వాళ్ళం కాదని వారు చెప్పడం పరిహాసాస్పదమైపోయింది.

1962 నవంబరు నుంచి రహస్య ముఠాను ఏర్పరచటం ప్రత్యేక పత్రికలను కరపత్రాలను ప్రకటించడం వగైరా తాము సాగించిన విచ్ఛిన్నకర చర్యలను మరుగు పరచడమే పై వాదన లక్ష్యం.

విచిత్రమేమంటే సెంట్రిస్టు మిత్రులకు ఈ వాస్తవపరిస్థితులు తెలియనట్లుగా నటించుతున్నారు. కమ్యూనిస్టు వుద్యమ ఐక్యతకు అవరోధంగా డాంగే వున్నట్లుగా ఆయన చైర్మన్ పదవిలో వుండటంవల్లనే చీలిక తప్పనిసరైనట్లుగానూ పోటీపార్టీ నాయకుల వితండ వాదనలనే సెంట్రిస్టులు కూడ పునరావృతం చేస్తున్నారు.

జాతీయసమితి నియమించిన కమిషన్ డాంగే లేఖల వుదంతాన్ని పరిశీలించింది. బొంబాయిలో జరిగిన పార్టీమహాసభకు నివేదించింది. బ్రిటిష్ ప్రభుత్వానికి లొంగిపోయాడనీ. పార్టీ చైర్మన్‌గా వుండే అర్హతలేదనీ విచ్ఛిన్నకులు చేసిన వాదనలో పసలేదని నిరూపించింది.

అలాగే 1962 నుంచి పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకంగా పోటీపార్టీ కేంద్రాలను నిర్మించడానికి పూనుకున్న ముఠావర్గాలను కంట్రోల్ కమిషన్ నివేదిక నిరూపించింది

వాస్తవం ఏమిటి?

ప్రపంచ కమ్యూనిస్టు వుద్యమాన్ని చీల్చడానికి, సాధ్యమైన చోటల్లా పోటీ పార్టీలను ఏర్పరచడానికి చైనా పార్టీ నాయకులు కృషి చేస్తున్నారు. ఆ ‘మహత్కార్యంలో’ భాగంగానే వారి సలహాలకు అనుగుణంగానే భారత దేశంలోకూడ పోటీపార్టీ నిర్మించబడింది.

కృశ్చేవ్ ప్రధానిగావున్నంతకాలం సోవియట్ ప్రభుత్వాధికారాన్నుంచి అతనిని తొలగించితే ప్రపంచ కమ్యూనిస్టు వుద్యమ ఐక్యత సాధ్యమవుతుందని చైనాపార్టీ నాయకులు వితండవాదం చేస్తూ వచ్చారు ప్రధానమంత్రి, కార్యదర్శి పదవులనుండి కృశ్చేవ్ వైదొలగినపుడు పరమానంద భరితులైన పీకింగువారున్నారు కృశ్చేవ్ పోయాక కృశ్చేవిజం బ్రతకలేదని ఉబలాటపడిన వారున్నారు.

కాని ప్రపంచశాంతి రక్షణకొరకు యుద్ధోన్మాదులకు వ్యతిరేకంగా మానవాళి నంతనూ సమీకరించాలన్న సోవియట్ ప్రభుత్వలక్ష్యం. సోవియట్ కమ్యూనిస్టు పార్టీ రాజకీయ విధానం మరింత నేర్పుగా నేడు కొనసాగుతోంది. దీనిని కొనసాగించిన సోవియట్ కొత్త నాయకులకు కూడ కృశ్చేవ్ అధోగతి తప్పదని చైనా పార్టీ నాయకులు శపిస్తున్నారు. అల్పసంతోషం పొందిన పీకింగువారు ఉడికిపోతున్నారు.

అందుచేత డాంగేను తొలగించితే కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను సాధించవచ్చునని సెంట్రిస్టులు ప్రచారం చేయడం కేవలం ‘నేల విడిచి సాము చేసిన చందంగా’ వుంటుంది. ఆ చిట్కావల్ల ఏదో ఒనగూరుతుందనిభావించడం కేవలం భ్రమే కాగలదు

పోటీపార్టీని స్థాపించినవారు మధ్యేమార్గ మనుసరించుచున్నవారు. కమ్యూనిస్టుపార్టీని విచ్ఛిన్నంచేసి బయటికిపోయిన వారంతా గత మూడేళ్ళ చరిత్రను విమర్శనాత్మక దృష్టితో, మార్క్సిస్టు అవగాహనతో పరిశీలించడానికి సిద్ధమైతే కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఐక్యపరచడం సాధ్యమవుతుంది. అందుకు ఏ వ్యక్తి అడ్డుపడలేడు

"పానకంలో పుడకలా" ఎవరైనా తయారైతే అలాంటివాళ్ళను అందరం కలసి తొలగించివేదాం. అందుకు సెంట్రిస్టులు సిద్ధమేనా?

కోలార్ విద్యుత్ కార్మికులచే వేతనాల నిరాకరణ

రాబర్ట్సన్‌పేట, జూన్ 9

కరువుభత్యంలో కోత పెట్టినందుకు నిరసనగా కోలార్ గనుల్లో పనిచేసే విద్యుత్ శాఖ రోజువారి కూలీలు మే నెల జీతాలను తిరస్కరించారు.

మే 17-20 తేదీలమధ్య రోజులకు కరువు భత్యాల్ని ఎగవేయటం తాము పని నిరాకరించిన రోజులకు కూడా పూర్తి వేతనాలు ఇవ్వాలని అంతకుముందు కుదుర్చుకున్న ఒప్పందానికి విరుద్ధమని కార్మికులు విమర్శించుతున్నారు.

అమెరికానుండి దిగుమతయిన నాసిరకం బియ్యం సప్లయికి నిరసనగా మే 17 నుండి నాలురోజులు కోలార్‌గని కార్మికులందరు పని నిరాకరించారు.

రాబర్ట్‌సన్‌పేట మున్సిపల్ కార్మికులచే వేతనాల నిరాకరణ

రాబర్ట్సన్‌పేట, జూన్ 9

రాబర్ట్సన్‌పేట మున్సిపాలిటీలో పనిచేసే పారిశుధ్య కార్మికులందరూ సుమారు 150 మంది మే నెల జీతాలు తీసుకోవడానికి నిరాకరించారు.

గత జనవరి 1వ తేదీనుంచి కరువు భత్యాన్ని రు. 7లు పెంచాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు జరపనందుకు నిరసనగా వేతనాల సమ్మె చేశారు.

మజ్దూర్ సంఘ్ నాయకునిచే నిరాహారదీక్ష

హైదరాబాద్, జూన్ 8

కరువుభత్యం 80శాతాన్ని మూలవేతనంతో కలపాలని, కరువుభత్యాన్ని పెంచాలని, విద్యుత్, పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంట్ ఉద్యోగులు.వాటర్ వర్క్సు పనివారు చాలా కాలంగా ఆందోళన చేస్తున్నా, రాష్ట్రప్రభుత్వం వారి కోర్కెలను ఆమోదించనందున, ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ మజ్దూర్ సంఘ్ అధ్యక్షులు శ్రీ యస్. ని. గిరి వచ్చే సోమవారంనుండి సచివాలయంముందు నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభిస్తారని సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ యమ్. గోవిందాచారి నేడొక పత్రికా ప్రకటనలో తెల్పారు.

కార్మికులు ఇంత కాలనుండి ఆందోళన చేస్తున్నా కార్మిక వివాదాల చట్టం క్రింద ఈ వివాదాన్ని కనీసం మధ్యవర్తి తీర్పుకయినా పంపలేదని ఆయన విమర్శించారు.

ధోరీగని ప్రమాదం యజమానుల అమానుషత్వానికి నిదర్శనం

శ్రీ ఇంద్రజిత్ గుప్తా (యం. పి.)

ధోరీ గనులలో వరుసగా మూడు బ్రహ్మాండమైన ప్రేలుళ్లు సంభవించి మూడు వందలమందికి పైగా మరణించారంటూ మే 29 న వెలువడిన వార్త దేశం యావత్తును భయకంపితం గావించింది. దురదృష్టవశాత్తు మనదేశంలోని బొగ్గు గనుల్లో కప్పులు కూలడం, వరదలు ముంచెత్తడం పరిపాటే. ఇటీవలి సంవత్సరాలలోనే చినాకురి, అమ్లాబాద్, వరాసియా, బూనాఢెమూ గనులప్రమాదాలు జరిగాయి. ప్రమాదం స్వభావంలోనూ, మృతుల సంఖ్యలోనూ ధోరీ ప్రమాదం వాటన్నింటినీ మించిపోయింది.

భారతీయ గని కార్మికుల సమాఖ్య ధన్‌బాద్ ఝరియా శిబిరాల ముఖ్యకార్యకర్తలతో కలిసి నేను 31వ తేదీ ఉదయాన ధోరీచేరాను. అప్పటికి శిథిలాల్లోనుంచి 220-230 శవాలను మాత్రం బైటకు తీయడం జరిగింది.

ఇతర గనుల ప్రాంతాలనుండి రప్పించబడిన సహాయక దళాలపనిని అప్పుడే నిలిపి వేయడానికి అధికారులు ఉత్తర్వు లిచ్చినట్లు మాకు తెలిసింది. స్థానికంగావున్న సహాయక దళాలలోనే మిగతా పనిపూర్తి చేయవచ్చని గనుల యినస్పెక్టర్ అభిప్రాయపడుతున్నట్లు చెప్పారు. దీనినిబట్టి వెలికితీసినవిగాక మరికొద్ది శవాలు మాత్రమే ఆ శిథిలాల్లో మిగిలిపోయి వుంటాయని అధికారులు భావించుతున్నారనేది దీనినిబట్టి స్పష్టం.

ప్రేలుళ్ళు సంభవించినప్పుడు భూగర్భంలో వున్న పనివారి సంఖ్య మొత్తం 267 అనీ. వారిలో 253 శవాలు దొరికాయనీ జూన్ రెండవ తేదీన ఒక ప్రకటన వెలువడింది.

ఒక్కొక్క షిప్టులో పనివారు ఎంతమంది వుంటారో నిర్ధారణ చేసుకొనేటందుకు మేము మేనేజిమెంటు ప్రతినిధులతోనూ,పనివారితోనూ సహాయ కార్యక్రమాలలో పాల్గొంటున్న దళాల సభ్యులతోనూ సంభాషించాం. మొదటి షిప్టు పనివారు బైటకు వస్తూ, రెండవ షిప్టు వారు లోనికి ప్రవేశిస్తున్న సమయంలో యీ ఘోర ప్రమాదం జరిగింది.

మేనేజిమెంటువారు అసలు షిప్టులో ఎంతమంది వుంటారో ఖచ్చితంగా చెప్పకుండా దాటవేశారు. ఒక్కొ షిఫ్టులో 80 మందికిమించి ఉండరన్నారు. అయితే, షిప్టు కార్మికులు స్వయంగా, చట్టవ్యతిరేకంగా మరి కొంతమందిని తమ పనిలో సహాయం చేసేటందుకు తీసుకువెళ్ళడం కద్దని చెప్పారు. ప్రమాదానికి గురైన మూడుగనుల్లోనూ. ఒకదానివద్ద వున్న సైమోవర్ కార్యాలయం ధ్వస్తమైపోయింది. సైమోవర్ మరణించాడు. ప్రేలుడుధాటికి అతని శరీరం ఆ ఆఫీసుకు 50 అడుగుల దూరానవెళ్లి పడింది. మైనింగ్ సర్దార్‌లు ముగ్గురిలో ఒక్కరూ మిగలలేదు.

హాజరు పట్టీ గల్లంతు

ఈమూడు గనులకు సంబంధించిన హాజరు పట్టీలు యేమైనట్లు? ఈ ప్రశ్నకు సూటిఅయిన సమాధానం యెవరూ యివ్వలేక పోయారు. ఆ రికార్డు కూడా సైమోవర్ కార్యాలయంలోని మిగతా కాగితాలతో పాటే అగ్నికి ఆహుతయి వుండాలని లేదా తప్పిపోయి వుండ వచ్చని కొందరు సమాధానం యిచ్చారు. మరి కొందరేమో హాజరువేసుకొనే పని యింకా జరుగుతున్న తరుణంలోనే ఈ ప్రమాదం జరిగిందనీ అందుకని లోనికి వెళ్ళేవారి నెంబర్లనూ. బైటకు వచ్చేవారి నెంబర్లనూ నమోదు చేయడం పూర్తికాలేదని. చెప్పారు. యన్. సి. డి. సి. కాలరీకి సంబంధించిన బాధ్యుడైన ఒక అధికారి ఆ రికార్డు యించుమించు భద్రంగానే వున్నదనీ. అది పోలీసుల స్వాధీనంలో వున్నదనీ చెప్పారు.

లభించిన మేరకే రికార్డులను చూచి గనుల డైరక్టరేట్ అధికారులు యీ ప్రమాదంలో మృతుల సంఖ్య 267 అని నిర్ధారణ చేసినట్టు కన్పిస్తున్నది.

ఇక శిథిలాలనుండి బైటకు తీసిన శవాలలో యే ఒక్కటీ గుర్తు పట్టదగిన స్థితిలోలేదు. అవి వికృతమైన దుర్గంధం పుట్టిస్తున్నవి. ఒక్కొక శవం మోతగా వాచిపోయిందంటే, దానిని నలుగురేసి సహాయక దళసభ్యులు అతి కష్టంమీద పైకి తెచ్చారు.

గనుల అధ్వాన్నస్థితి

ఈగనుల యజమాని రామ్‌ఘర్ రాజా. ఇవి అతి పురాతనమైన బూజుపట్టిన పద్ధతిలో నిర్వహించబడుతున్నది.

గనుల నిర్వాహకుల తమకు పెట్టేబాధలకూ, దోపిడికి అంతులేదని పలువురు కార్మికులు మాతోచెప్పారు. స్థానిక కాంగ్రెసు శాసన సభ్యుని అధ్యక్షతన ఏర్పాటయిన ఒక నామమాత్రపు యూనియన్ వుంది. అయితే ఆ యూనియన్ నాయకత్వ పాత్ర చాలా అనుమానాస్పదంగా వుంది. ఈమధ్యనే యీ గనుల్లోని బొగ్గు త్రవ్వే కార్మికులు 1½ మాసాలపాటు సుదీర్ఘమైన సమ్మె చేశారు.

సమ్మె విరమణ జరిగి, తిరిగి పని ప్రారంభమైన వారం రోజులకి ప్రస్తుత ప్రమాదం జరిగింది. ఈగనుల్లో పనిచేసే కార్మికుల కోసం మేనేజిమెంటు యేవో కొన్ని కుటీరాల్లాంటివి యేర్పాటు చేసింది. అయితే వాటిలో కాపురాలుంటున్న వారి సంఖ్య చాలా స్వల్పం. హెచ్చుమంది రాజావారి పూర్వపు జమీందారీ గ్రామాల్లో నివసిస్తున్నారు జమీందారీ రద్దయినా ఈనాటికీ వారంతా రాజావారి "ప్రజలు"గానే వున్నారు.

ఇంత పెద్ద ఘోరప్రమాదం జరిగినా రాజావారికి చీమ కుట్టినట్లు లేదు. క్రితం రోజే ఆయన ప్రమాదస్థలానికివచ్చివెళ్లినట్లుతెలిసింది. కొద్ది నిముషాలపాటు, గనుల యినస్పెక్టరుతో మాట్లాడి తన విచారం ప్రకటించి వెళ్ళిపోయారు. రాజావారికీ ఆయన క్రిందివారికీ ప్రజల ప్రాణాలంటే అంత చులకన.

ప్రజల ప్రాణాల విషయంలో, ఈ నిర్లక్ష్య ధోరణే చిరకాలంగా ఈ గనుల నిర్వహణలో వ్యక్తమౌతూవచ్చింది. ప్రమాదం అనంతరం శవాల గాలింపు, ఇతర సహాయ కార్యక్రమాల విషయంలోనూ దారుణమైన ఈ ధోరణే కన్పించింది. ప్రమాదం జరిగిన తరువాత కొన్ని గంటల వరకు మేనేజిమెంటు మనుష్యులెవరూ ఆ దరిదాపులకు రానేలేదు. పరిసర కాలరీలనుండి వచ్చిన సహాయక దళాలకు వారికి వారు తోడ్పడిన పాపాన పోలేదు. బైటనుండి వచ్చినవారికి రవాణా సదుపాయాలుగానీ, నిలువ నీడగాని కల్పించలేదు. వారి భోజన సదుపాయాలు పట్టించుకోలేదు, చివరకు త్రాగేందుకు యిన్ని మంచి నీరైనా తెచ్చిపెట్టలేదు.

బైటి ప్రాంతాలనుండివచ్చిన సహాయక దళాలే బాధ్యతనంతా నెత్తిన వేసుకొని నిర్విరామంగా, అత్యంత సాహసోపేతంగా పనులుజరిపాయి.

గనుల మేనేజిమెంటువారు తమ కార్యాలయంనుండి కాలుకదపకపోగా, పైనుండి వచ్చినవాళ్ళు. కేంద్ర కార్మిక ఉపమంత్రి గూడా తమను నిర్లక్ష్యంచేశారంటూ ఫిర్యాదులు సాగించారు.

ప్రమాదం ఎలా జరిగింది?

ఈ ప్రమాదం గ్యాస్ ప్రేలుడు ఫలితమా? లేక బొగ్గు ధూళి ఫలితమా అనే విషయాన్ని విచారణ కోర్టు మాత్రమే తేల్చగలదు. అయితే. యీ ప్రమాదానికి ముందూ ఆ తరువాత యీ గని నిర్వహణ వ్యవహారాలను చూచినవారు. వాటితోపరిచయమున్నవారు చాలా "ఆశ్చర్యకర"మైన కొన్ని అంశాలను వెల్లడిస్తున్నారు.

ఈ గనులను ఆదినుండి గ్యాసులేని గనులుగానే పరిగణిస్తున్నారు. భూగర్భంలో వాయు ప్రసారానికి ప్రత్యేక యేర్పాటేమీ అవసరం లేదనీ భావించబడుతూ వచ్చింది.

ఈ గనులు చాలా నిపుణతతో నిర్వహించబడుతున్నవంటూ గనుల భద్రతాశాఖ వారు గతంలో మేనేజిమెంటుకు అనేకసార్లు యోగ్యతా పత్రాలనుగూడా యిచ్చారు.

రెండవ షిఫ్టులో బ్లాస్టింగ్ (బొగ్గు తీసేటందుకు జరిపే ప్రేలుడులు) చేయరు. అందుకని యీ ప్రమాదానికి అది కారణం కాజాలదు.

ఈ ప్రమాదానికి వారం క్రితంవరకూ 45 రోజులపాటు సమ్మె జరిగింది. అప్పుడు గనుల్లో భారీఎత్తున బొగ్గుధూళి పేరుకొనే సమస్య లేదు.

ఈ పై అంశాలదృష్ట్యా ప్రమాద కారణాలను లోతుగా పరిశీలించాల్సి వుంటుంది.

‘విధ్వంసక చర్య కట్టుకథ’

తమ తప్పిదాన్ని కప్పిపుచ్చుకొనేటందుకు రాజావారూ, ఆయన భృత్యులూ యీ ప్రమాదానికి విధ్వంసక చర్య యేదో కారణమంటూ ఒక కట్టుకథ ప్రచారంలో పెడుతున్నారు. ఈ కథకేవారు చిలవలు పలవలు అల్లుతున్నారు. ముస్లిం మతస్థుడైన ఒక షాట్‌ఫైరర్ అయూబ్ దొరకడంలేదనీ, అతడే టైంబాంబు పెట్టి వుండవచ్చని. కంపెనీ ఉద్యోగి ఒకతను మాతో చెప్పారు.

సమాధానం లభించని ప్రశ్నలు

ప్రత్యక్షంగా ప్రమాద స్థలాన్ని చూచాక నాకు కొన్ని ప్రశ్నలు ఎదురౌతున్నవి. వాటికి సరైన సమాధానాలు లభిస్తే నేరస్థుల్ని పట్టుకోవడం తేలిక అవుతుందని నా అభిప్రాయం.

1. 45 రోజులసమ్మె అనంతరం మే 21 న తిరిగి పని ప్రారంభించే ముందు అవసరమైన భద్రతా చర్యలు తీసుకున్నారా? అసలు 21-28 తేదీల మధ్య గనుల తనిఖీ అంటూ జరిపించారా? ఈ ప్రశ్న కెవరూ సమాధానం యివ్వనే లేదు గనుల మేనేజర్ మే 21-23 తేదీల మధ్య సెలవుపైన వెళ్ళాడు. అతని స్థానంలో ఎవరో ఒకతణ్ని కూర్చోబెట్టారు. అతను ఈప్రశ్నకు సూటిగా సమాధానం యివ్వడంలేదు.

2. గ్యాసులేని గనుల్లో సైతం యేవో కొన్ని మూలల్లో అప్పు డప్పుడూ అది ఏర్పడటం సంభవం కాదా? అలాంటి ప్రమాద నివారణకు తీసుకున్న చర్య లేమిటి?

3. ధోరీ గనుల్లో సేఫ్టీ లాంపులు లేవు. వత్తి దీపాలను వాడుతున్నారు. వాటివల్ల బొగ్గుధూళి ప్రేలుడు సంభవించవచ్చు కదా?

ఏది ఏమైనా గని యజమానులూ, గనుల ఇన్‌స్పెక్టరేట్ అధికారులు గూడా యీ ప్రమాదానికి బాధ్యులేనని చెప్పక తప్పదు.

కార్మికుల కోర్కె

ధోరీ గనుల ప్రాంతం శ్మశానవాటికలా బావురుమంటూవుంది. మృతుల, కళేబరాలన్నీ వెలికితీయబడ్డాయి మృతుల, కార్మికుల కుటుంబాలవారు సంతృప్తి చెందలేదు కార్మికుల సంబంధీకులు కొందర్ని ఆ తరువాత అధికారులు గనుల్లోకి వెళ్ళనిచ్చారు. అయితే యూనియన్ కార్యకర్త లెవర్నీ సహాయక దళాల వెంట లోనికి వెళ్ళనివ్వలేదు.

సహాయ కార్యక్రమాల్లోగూడా చాలా అవకతవకలు జరుగుతున్నవి, గని కార్మికుల కుటుంబాలు పల్లె ప్రాంతాలలో చెల్లాచెదురుగా వున్నవి. అసలు చనిపోయిన వారెవరో తెలకుండా వారి కుటుంబాలన్నింటికి సహాయం లభిస్తుందని ఆశించలేము.

గనుల పైభాగంలో పని చేసే వారు గూడా చాలా మంది ఈ ప్రమాదంలో గాయపడ్డారు. వారిలో ఒక చిన్న బాలుడు కూడా వున్నాడు. ఈ క్షతగాత్రులలో చాలా మంది బ్రతికిబైటపడవచ్చు. కాని వారు జీవితాంతం అశక్తులై పోవడం తప్పదు వారందరికి గూడా తగు నష్టపరిహారం లభించి తీరాలి.

సమగ్రవిచారణ జరగాలి

మన గని పరిశ్రమ కార్మికులు అనుక్షణం మృత్యుఛాయల్లో జీవిస్తున్నారు. వారికి భద్రత కల్పించబడాలి. ఇటీవలే జపాన్‌లో ఒక గని ప్రమాదం జరిగింది. అందుకు బాధ్యుడైన మంత్రి మూడు రోజులు తిరక్కముందే రాజీనామా యిచ్చారు మనదేశ పాలకులు అలాంటి నైతిక ప్రమాణాలనేమైనా స్థాపించగలరా?

ఈ ధోరీప్రమాద కారణాల్ని పరిశోధించి వెలికి తీయాలి. నిపుణులైన మన గనుల యింజనీర్లు నిపుణులూ యీ సమస్యను ఛేదించి తీరాలి వారి కిది ఒక పెద్ద సవాల్ మన వని కర్తవ్యాన్ని నిర్వహించకపోతే అమానుషమైన పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థకు తమ ఆయువు అర్పించిన వారి ఆత్మలు మనలను క్షమించజాలవు

బియ్యం రవాణాకు వాగెన్ల కొరత

వ్యవసాయమంత్రి బలరామిరెడ్డి విమర్శ

[‘విశాలాంధ్ర’ విలేకరి]

హైదరాబాద్, జూన్ 9

రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన మేరకు 7½ లక్షలటన్నుల బియ్యాన్ని సేకరించడానికి ఎటువంటి చిక్కులేదని, నిల్వలు కావలసినన్నిగలవని. ఉన్న చిక్కల్లా వాగెన్ల కొరతేనని, రాష్ట ఆహారమంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడిక్కడ అన్నారు.

తెలంగాణా జిల్లాలోపండే కొన్ని రకాల ముతక ధాన్యాన్నికూడా అది ఉప్పుడుబియ్యం క్రింద ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తామన్నారు.

తెలంగాణాజిల్లాల కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న తర్వాత మంత్రి పత్రికలవారితో మాట్లాడుతూ తెలంగాణా జిల్లాలో ఆహార పరిస్థితి సంతృప్తికరంగా వుందని అన్నారు. తెలంగాణా జిల్లాలు ఒక్కొక్కటి హైదరాబాద్‌కు ఎంతెంత మొత్తాన్ని ఎగుమతి చేయగలవో తెలుసుకోవడానికే ఈ సమావేశం నిర్ణయించిందని అన్నారు. హైదరాబాద్ ప్రక్క జిల్లాలు మిగులును రాజధానికి పంపేందుకు అంగీకరించాయని తెలిపారు.

ఆంధ్రనుండి ఇతరరాష్ట్రాలకు బియ్యాన్ని ఎగుమతి చేయడానికి రైల్వే వాగెన్ల కొరత పెద్ద అవరోధమని మరోసారి రుజువయ్యిందన్నారు. ఆంధ్రలోని కోస్తాజిల్లాలలో వడ్లు విడుదలకాక ఇబ్బంది పడుతుంటే. మరోచోట కేరళలో కరువు ఏర్పడటానికి రైల్వేల అసమర్థతే కారణమని విమర్శించారు.

నిల్వల రవాణాకు 121 వాగెన్లను సప్లయి చేస్తామని గత నెలలో ఆహార కార్పొరేషన్‌కు రైల్వేఅధికారులు వాగ్దానంచేశారు. కనీసం కప్పులేని వాగెన్లనయినా యివ్వమన్నారు. కాని అలా జరగలేదు. ఫలితంగా రోజూ 1200 టన్నులు మాత్రమే ఎగుమతి అవుతున్నాయని అన్నారు.

ఈ నెలలో ఎగుమతి చేయవలసిన కోటా 60 వేల టన్నులని ప్రస్తుత విధంగానే వాగెన్ల సప్లయి వుంటే 40 వేల టన్నులకంటె ఎగుమతి సాధ్యం కాదని అన్నారు.

అల్జీర్స్ సభలో మలేసియాకు సభ్యత్వం

టుంకూ కోర్కె

కౌలాలంపూర్ జూన్ 8

అల్జీర్స్‌లో జరిగే ఆఫ్రికా-ఆసియా దేశాల మహాసభలో. మలేసియా ఫెడరేషన్‌ను చేర్చుకునేటట్లయితే. తమదేశ ప్రతినిధివర్గానికి తాను నాయకత్వం వహించి. ఆ సమావేశంలో పాల్గొంటాననీ. మలేషియా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్ నేడిక్కడ చెప్పారు.

తాను కామన్వెల్తుప్రధానుల సమావేశానికి లండన్ వెళ్ళేటప్పుడు. కెయిరోలో దిగి, ఐక్యఅరబ్‌రిపబ్లిక్ అధ్యక్షుడు నాజరుతో ఆఫ్రికా ఆసియా దేశాల సమావేశంలో మలేసియాను చేర్చుకొనేవిషయం చర్చిస్తానని. మలేసియా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్ నేడొక పత్రికావిలేకరుల గోష్ఠిలో తెలియజేశారు

హోంగార్డు వ్యవస్థను అభివృద్ధి పర్చాలని మద్రాసు ప్రభుత్వం నిశ్చయించింది.

నికృష్ట పరిస్థితుల్లో జీవితం గడుపుతున్న మున్సిపల్ కార్మికులు

జూన్ 12, 13 తేదీలలో జరుగబోవు ఆంధ్రరాష్ట్ర మున్సిపల్, లోకల్ బోర్డు పనివారల మహాసభ ముందున్న కర్తవ్యాలు

శ్రీ వి. వి. నరసింహాచార్యులు బి. ఎ. ఎల్. ఎల్. బి.

(కావలి పట్టణ పంచాయతీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు)

రాష్ట్రంలోని వివిధ పట్టణాలలో, పంచాయతీలలో పనిచేస్తున్న వేలాది మున్సిపల్, స్థానిక సంస్థల కార్మికులు చాలీచాలని జీతాలతోను, హెచ్చు పని భారంతోనూ సరియైన సెలవులు, ఆరోగ్య సౌకర్యాలు గృహ వసతి, విద్యా, వైద్య సౌకర్యాలు లేకుండాను, నికృష్ట పరిస్థితులలో జీవిస్తున్నారు వీరి పరిస్థితులను మెరుగు పర్చడానికి తగు నిర్ణయాలు జూన్ 12, 13 తేదీలలో జరుగనున్న రాష్ట్ర మహాసభలో తీసుకోవాలని, ఇందుకై తమ వద్దనున్న ప్రభుత్వ నిబంధనలు ఉత్తర్వులు మున్నగు సమాచారాన్ని మహాసభ ప్రతినిధులు సేకరించడం అవసరమని రచయిత విజ్ఞప్తి చేస్తున్నారు.

రాష్ట్రంలోని అనేక పెద్ద పట్టణాలు ఇంకా మున్సిపాలిటీలు గాలేదు. ఇంకా మేజరు పంచాయతీలుగా వున్నాయి. అనేక తాలూకా కేంద్రాలు మేజరుపంచాయతీలుగానే వున్నాయి. ఉదాహరణకు నెల్లూరుజిల్లాలో, నెల్లూరు, గూడూరు పట్టణాలు మాత్రమే మున్సిపాలిటీలుగా వున్నాయి. తక్కిన అన్ని తాలూకా కేంద్రాలు మేజరు పంచాయతీలుగా వున్నాయి. ఈ మేజరు పంచాయతీలలో, మున్సిపాలిటీలలో మాదిరిగానే, అనేకమంది స్వీపర్లు, స్కావింజర్లు, ట్రాక్టరు వర్కర్లు, పార్కు వాచర్లు, హాస్పిటల్ స్టాపు పనిచేస్తున్నారు. ప్రధానంగా పట్టణపారిశుధ్యాన్ని చక్కగా ఉంచవలసిన, స్కావింజర్లు, స్వీపర్ల జీతాలు చాలా తక్కువ స్థాయిలో వున్నాయి.

జీతాలు

మొత్తం రు. 58, జీతం రు. 30 కరువు భత్యం: 25 తాలూకా కేంద్ర అలవెన్సు రు. 3 వీరికి ఇంక్రిమెంట్లు లేవు. అనగా ఒక వ్యక్తి సర్వీసులో చేరిన రోజునుండి, రిటైరు అయ్యేదాకా ఇదేజీతంలో పనిచేయాల్సి వుంటుంది. అంటే ప్రభుత్వం దృష్టిలో వీరికి అవసరాలు వుండవనో, లేక వీరి సంసారాలు పెరుగవనో. మరి ఎందువల్ల ఈ జీతాలు ఇలా నిర్ణయించారో తెలియదు. ఈ రోజుల్లో ఈ జీతాలు చాలవని అందరికి తెలిసిన విషయమే. ఇందుకు ఒక జవాబు చెప్పుచున్నారు. వీరు మీనియల్ సర్వీసు క్రిందకు వస్తారని, వీరిని రెగ్యులరు వుద్యోగులుగా గాక, వీరిజీతాలు కంటింజన్సీసు నుండి చెల్లించుచున్నారని చెప్పుచున్నారు.

అసలువిషయమేమిటంటే ప్రభుత్వ సౌకర్యం కొద్దికెట్టలు పద్దులు దరుచుకొనుటకు సౌకర్యం కొద్ది. వారికి కంటింజన్సీసునుండి చెల్లించ వీలుంది లేదా, మరిదేనిలోను దయచేసి చెల్లించ వీలుండి. వారికి రెండు పూటలా ఇంతగంజి తాగేందుకు సరిపడే జీతం ఇవ్వటమే అసలు విషయం.

'మీనియల్స్' అన్న పిలవడం ఇంకా కొనసాగింపు దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సర్వమానవులకు భారత దేశంలో సమాన అవకాశాలు వున్నప్పుడు వారి వారి విద్య యోగ్యతలు, అవకాశాలను బట్టి, వారు వృత్తులు చేస్తూవుంటారు. అంతమాత్రంచేత ఈ స్కావెంజర్లను, స్వీపర్లను మీనియల్సు అని, ఎందుకు పిలవాలి? పట్టణాలలో విద్యుచ్ఛక్తి ఆఫీసులో పనిచేసే గుమాస్తా, ఆపరేటరు, స్కూలు టీచరు, హోటలు సర్వరు, అలాగే ఇతర ఉద్యోగస్తులు ఎంత అవసరమో ఈ స్కావెంజరు, స్వీపర్లు గూడా అవట్టణం అందంగాశోభాయమానంగా,ఆరోగ్యకరంగా వుండాలంటే. అంతే అవసరం అ తే గాని, కొందరు సుపీరియరు సర్వీసు అని, మరికొందరిని, ఇన్‌ఫీరియరు సర్వీసు అని లేదా మీనియల్ సర్వీసు అని ఎందుకు పిలవాలి? వారి ఆత్మగౌరవాన్ని కించపరచేటట్లుగా అపేక్ష వుండరాదు. అందుచే వీరికి మీనియల్ అనే పేరును తీసివేయాలి.

అందుచేత వీరికి ఈ ప్రస్తుతస్కేల్సుతొలగించి దానిస్థానే టైంస్కేలు సాధించాలి. ఇటీవల హైదరాబాదులో సెక్రటేరియటులో డైరక్టరు ఆఫ్ మున్సిపాలిటీలో ఆయా సెక్షన్లలో విచారించితే కొందరు వారికి ప్రస్తుతం కంటింజన్సీసు నుండి జీతాలు చెల్లించడం. జరుగుచున్నదని రెగ్యులర్ స్టాఫ్ అని, మరి కొందరు చెప్పినారు. ఇటీవల వచ్చిన అధిక ధరల అలవెన్సు పెంపుదలను చెల్లించుట కొరకై ఉద్దేశించి, కంటింజన్సీసు నుండి కాక, రెగ్యులరుగా ఇస్తున్నారని, కొందరన్నారు. అందుచేత మహాసభనిర్వాహకులు ఈవిషయం గురించి స్పష్టమైన రూల్సు తెలిపేట్లుముందుంచాలి.

నిబంధనలు

ఈ పంచాయతీలలో పనిచేసేవారికి రూల్సు ఏవివర్తిస్తాయి? అనే విషయంగూడ అనేకమందికి అర్థంగావడంలేదు వీరికి కంట్రోలింగు ఆథారిటీ ఎవరు? శిక్షలు విధించు అధికారం ఎవరికివుంది? కొత్త పంచాయతీ చట్టంక్రింద ఇంకా రూల్సు ఏర్పరచ బడలేదు. పాత పంచాయతీ రూల్సులోలేని విషయాలు, ఎల్లిసు హెల్తు రెగ్యులేషన్సు నుండి వీరికి వర్తింప చేస్తున్నారని కొందరంటున్నారు. ఇదిగూడ వివరణ కావాల్సి వుంటుంది.

పనిభారం

వీరుచేయాల్సిన పని ఎంత? అనేక పంచాయతీలలో వుదయం అనేకమైళ్ళు వీధులు ఊడ్చినవారిని, ముఖ్యంగా, స్కావెంజర్లు పనివుదయమే ముగుస్తుంది. మధ్యాహ్నం మస్తరుకు వారినిగూడ పిలిపించి, మధ్యాహ్నం నుండి, స్కావింజర్లను కూడ అనేక ఇతర పనులు, అనగా చెత్త ఎత్తడం, ఇతరత్రా పనులు అప్పచెప్పుచున్నారు. పని భారం ఎంతెంత వుండాలనే రూల్సు ఎక్కడవర్తిస్తాయి? కొంతమంది చెప్పడంలో, పబ్లికు దొడ్లు అయితే ఒక స్కావెంజరుకు 10 ప్రయివేటు దొడ్లు అయితే 40 అనీ స్వీపర్లు 1 మైలు దూరం చిమ్మాలని చెప్పుచున్నారు.

ఆఫీసర్ల ఇండ్లలో చాకిరి

ఇదిగాక, పంచాయతీ ఆఫీసరు ఇంటిలో సుమారు ఇద్దరు శానిటరీ ఇన్‌స్పెక్టర్ల ఇళ్లలో కనీసం ఒకరు. పంచాయతీ ప్రెసిడెంటు మెంబర్లు వీరి ఇండ్లలో ఏకార్యం జరిగినా దంపుడు చాకిరి అంతా వీరే చేయాలి. దగరలో అవసరమైతే అప్పటికప్పుడు ఈ అధికారులకు కట్టెలు కొట్టుకురావడం. ఈవిధంగా ఇతర పనుల కెళ్ళిన వారందరివీ, అందరిమీద పడ్డ బాటు కావడంతో గూడ పనిభారం పెరుగుతున్నది. పని యెక్కువయేకొద్ది, కొత్తవారిని నియమించడంలేదు. అనేక పంచాయతీలలో వర్కర్లు సెలవు పెట్టినప్పుడు వారి భార్యలను గాని, కుమారులనుగాని, నియమించక బయట వారిని నియమించు చున్నారు.

సెలవులు

సెలవులు చూచాయిందే కొద్దోగొప్పో వున్నవి. అసలు ఈ సెలవులు వారికి వున్నవనే విషయం చాలామందికి తెలియదు ఒక వేళ తెలిసిననూ, మనదేశంలో బ్రిటిషు ప్రభుత్వం వారి రోజులలో తయారు చేయబడిన బ్యూరాక్రటికు రూల్సు ఎలా వున్నాయంటే సెలవు అనేది ఒక హక్కుకాదు. పై అధికారి విచక్షణ ననుసరించి వారికి ఇష్టముంటే ఇవ్వవచ్చు. లేదా పనికి ఇబ్బంది అని తోసివేయవచ్చును దాని మీద కార్మికుడుగాని, మరే వుద్యోగిగాని, చేయునదేమీలేదు.

అందుచేత ఈ కార్మికులకు 12 రోజుల మామూలు పనికి నష్టంలేని పరిస్థితులలో 12 రోజుల శెలవు అనగా దీనినే కాజువల్ శెలవు అని అనవచ్చు 14 రోజులు ఎరన్డ్‌లీవు పూర్తిజీతంమీద శెలవు ఒక నెలరోజులు అర్ధజీతంమీద సిక్‌లీవు అనారోగ్యం వుండే డాక్టరు సర్టిఫికేటుమీద శెలవు ఇస్తారు.

ఇక ఈ శెలవును దాదాపు పూర్తిగా వాడుకునే కార్మికుడు లేడనే చెప్పాలి. ఈ శెలవు సంవత్సర, సంవత్సరానికి మొత్తంగా చూడమ ఏ సంవత్సరంలో శెలవు ఆ సంవత్సరంలో వాడుకున్నా వాడుకొనకపోయినా, అంతటితోచెల్లు మరుసటి సంవత్సరానికి కలసిరాదు.

శెలవు పెడితే శానిటరీ ఇన్‌స్పెక్టర్ల దయాదాక్షిణ్యాలమీద ఆధారపడుతుంది. ఎవరో తమకు అణగి మణగివుండేవారికి పనిరోజులు అడిగితే రెండు, మూడు రోజులు ఇస్తారు. కార్మిక సంఘంలో ఉత్సాహంగా పనిచేసే వారికి అసలు ఇవ్వరు. జీతం నష్టంమీద శెలవు యిస్తారు. శెలవు వున్న కార్మికుడికి శెలవు యిస్తే దానివల్ల అతనికి జీతం, అతని భార్యను పనిలో నియమిస్తే ఆమెకు జీతం దొరుకుతుంది. "దేవుడు వరమిచ్చినా, పూజారి ఇవ్వడు" అన్నట్లుంది మన ఉద్యోగుల విషయం. వీరు ఉద్యోగస్థులే అనే విషయం మరచిపోతారు. తమ క్రింది వారి విషయం వచ్చేటప్పటికి వారివిషయంలో వారి పైవారు గూడా అంతేనని తెలుసుకోలేరు.

ప్రసూతి శెలవులు

ఇతర ఉద్యోగులతోపాటు వీరికి గూడా శెలవు కూడేలాగున చట్టాలను సవరించవలసివుంది. స్త్రీ కార్మికులకు గూడా ప్రసూతి శెలవు సరిగా అమలు జరపడంలేదు. వీరికి శెలవు జనవరి నుండి డిసెంబరుదాకా, గాకుండా, ఏప్రిల్ లో మొదలికి మరుసటి సంవత్సరం మార్చి ఆఖరువాక వాడుకొనవచ్చును. అనగా ఆర్థిక సంవత్సరంలో వస్తుంది. ఒక కార్మికుడికి 4 రోజులు ఏప్రిల్ నెలలోనో, మే నెలలోనో, శెలవు కావలసివస్తే ఇవ్వడంలేదు. నాలుగు నెలలు పనిచేస్తేగాని, నాలుగు రోజులు శెలవు ఇవ్వమని అంటున్నారు. వీరు కంటింజన్సీ స్టాఫ్, ఎప్పుడైనా, ఏలాటి నోటీసు తో నిమిత్తం లేకుండా పనిలోనుండి తొలగించవచ్చును అని అంటున్నారు. సంవత్సరాల తరబడినిని పని చేస్తున్నవారికిగూడ, శెలవుముందుగా ఇవ్వడం లేదు. శెలవు వాడుకొని పనిమానేస్తే ఎలాగు అంటున్నారు. ఇతర వుద్యోగులైన శెలవు వాడుకొనివుద్యోగం మానేస్తే ఏమిచేయగలరు? అందువల్ల అర్థం వీరొక్కరికే ఆ విధమైన విచక్షణ ఎందుకు వుండాలో బోధపడదు.

ప్రావిడెంటు ఫండు

వీరికి ప్రావిడెంటుఫండు వసతిలేదు. యూనియన్ బోనసుఫండు అన్నివున్నది సర్వీసుతో నిమిత్తం లేకుండా. అనగా. 10, 15 సంవత్సరాల సర్వీసువున్నా జీతంలో నిమిత్తం లేకుండా, ప్రతి కార్మికుడు తన జీతంలోనుండి 0-50 ఎన్. పి. కట్టితే పంచాయతీవారు 0-50 ఎన్. పి. తమనిధులనుండి కట్టగలరు. ఈ సౌకర్యంగూడ కార్మికులందరికి వర్తింపచేయడంలేదు వీరికి గూడ పైస్కేలు జీతంతోపాటు ప్రావిడెంటు ఫండు సౌకర్యం కలిగించవలసి వున్నది.

అసలు బోనసు అనేది మున్సిపల్ స్థానిక సంస్థల కార్మికులకు ఇవ్వటంలేదు.

సర్వీసు రిజిష్టర్లు

అనేకచోట్ల సర్వీసురిజిష్టర్లు తయారు చేయలేదు. అందుచేత ఏ కార్మికుడు ఎంత సర్వీసు చేసినది, వారివయస్సు, పనిలోచేరినరోజు తెలియటం లేదు.

విద్యా, వైద్య సౌకర్యాలు

కార్మికులు నివసించే ప్రాంతాలకు అందుబాటులో పాఠశాలలు వుండటంలేదు. వున్ననూ, అతితక్కువ జీతాలు వస్తున్నందున, తమ పిల్లలను పాఠశాలలకు పంపుకొనే స్థితిలోలేరు ఈ కార్మికులలో, షెడ్యూల్డు జాతులవారు వుండి. (అనగా హరిజన ఎరుకల, బుడబుక్కల) వారిని ఆయా పట్టణాలలోవున్న షెడ్యూల్ హాస్టల్సులో చేర్చవచ్చును. ఈ హాస్టల్సులో మాత్రం తల్లిదండ్రులు హాస్టలు వున్నచోట వుండకున్ననూ, ప్రాథమిక విద్య నభ్యసించు పిల్లలను సైతం ఏనాది బాలుర హాస్టలులో చేర్చవచ్చును. ఈ అవకాశాన్ని కార్యకర్తలు వినియోగించుకోవాలి. హాస్టల్సు లేనిచోట్ల ఏనాది బాలుర హాస్టల్సును స్థాపించవచ్చును ఏనాది బాలుర హాస్టల్సుకు ప్రభుత్వంవారు అద్దాన్ను గ్రాంటునుగూడ ఇచ్చుచున్నారు.

ఇక ఆరోగ్య వసతులు మృగ్యం అని చెప్పాలి. అనేక ప్రభుత్వ ఆసుపత్రులలో, తాలూకా కేంద్రాలలో, ఎక్స్‌రేయంత్రాలుగాని, సెజురు పరికరాలుగాని చాలతక్కువ. వున్న కొద్దిగూడ. ఈ కార్మికులదాకారావు. పంచాయతీ ఆస్పత్రులువున్నప్పటికీ. వాటిలో సంవత్సరానికి బాగా వాడితే 3 నెలలకు సరిపడే మందులుగూడ వుండవు. అందుచేత నాన్‌గెజిటెడ్ ఇన్స్యూరెన్సులేనివారికిగూడా, ఆస్పత్రులలో మందులు లేక బయట కొన్నట్లయితే బిల్లు చేసి ఆ డబ్బును తిరిగి పొందే సౌకర్యం చేయాలి. కొన్ని పడకలు, ప్రతి హాస్పిటలులో వుంటా యీ కార్మికులకు రిజర్వు చేయులాగున చూడాలి.

గృహవసతి

గృహవసతి చూద్దామంటే, వీరు నివసించే ప్రాంతాలు తరచుగా గ్రామానికి దూరంగా, చిత్తడినేలలో, మురికి ప్రాంతాలలో, లేదా శ్మశానాలకు దగ్గరగానో అనారోగ్య కరమైన చోట్ల వుంటున్నాయి. ఇండ్లుగూడా గుడిసెలు. అక్కడ ఏ వసతులుగాని మంచినీటి బావులు వుండవు వున్ననూ వేసవిలో కనీసము నీళ్ళు వుండవు. పట్టణంలో వున్న కరెంటు దీపాలు కొన్ని వీరికి అవసరంగూడా వుండదు. ఉదాహరణకు కావలిలో వీరు నివసించే గాంధీకాలనీలో లైట్లు ఈనాటికిలేవు. వీరు నివసించే ప్రాంతానికి 4 గజాలలో, పట్టణంలోని పెంటను చెత్తను నిలువచేస్తున్నారు. సరియైన రోడ్లు గాని, దారులుగాని వుండవు.

మురికిపేటల నిర్మూలన

ఈ కార్మికులకు గృహవసతికాను మురికిపేటల నిర్మూలనచట్టం అను నొక దానిని. రాష్ట్ర ప్రభుత్వంవారు చేసినారు. ఈ చట్టం అచ్చుపుస్తకాలు దొరకడంలేదు చట్టంచేసిన వారివద్ద భద్రంగావున్నవి. ఈచట్టం మున్సిపాలిటీలకువున్న మేజరు పంచాయతీలకు వర్తించ దంటున్నారు. ఈ విచక్షణ ఎందుకో బోధపడదు. ఇటీవల హైదరాబాదులో ఈ విషయం విచారిస్తే. పంచాయతీ సెక్రటేరియట్ వారు. మున్సిపాలిటీదన్నారు వారినడిగితే హెల్తు శాఖకు పంపుచున్నారు. వారినడిగితే డైరెక్టరు ఆఫ్ మున్సిపాలిటీకి అన్ని అధికారాలు ఇచ్చామన్నారు. ప్రభుత్వంలోని ఎవరికిగాని దీనిపైన స్పష్టమైన అవగాహనలేదు.

ఈ చట్టం క్రింద, కార్మికులు నివసించుచున్న ప్రదేశం, చిత్తడి, ముంపునేల, ఎగుడు దిగుడు, మిట్టపల్లాలలో వున్నప్పటికీ దానిని మురికి పేటల నిర్మూలన చట్టం క్రింద ప్రకటన చేయాలి. ఆ ప్రదేశంలో, డైరెక్టరు ఆఫ్ టవున్ ప్లానింగు వారి పద్ధతి ననుసరించి లే అవుటు వేయిస్తారు. అలాగే లే అవుటు వేయించేటప్పుడు తప్పనిసరిగా కొందరు కార్మికులు ఆ ప్రాంతంలో వుంటుంటే వసతి వుండదు. టౌన్‌ప్లానింగు ప్రకారం ఇండ్లు కట్టుకొనినప్పుడు. ఇది జరుగుతుంది. అలా తొలగింపబడిన కార్మికులకు మరొక ప్రాంతం మురికి పేటల నిర్మూలన క్రింద స్థావరం చేయాల్సి వుంటుంది.

ఈ విధంగా మురికిపేట నిర్మూలన చట్టం క్రింద లక్ష జనాభాకు పైబడిన పట్టణాలలో కార్మికులకు గృహవసతి కల్పించవచ్చు. ఇలా పట్టణాలలో గృహవసతి పథకాలు చేబట్టినపుడు మొత్తం ఖర్చులో స్థలంఖరీదు కలుపుకొని. కేంద్ర ప్రభుత్వంవారు 37½% సబ్సిడీగాను, 37½% అప్పుగాను. మిగిలిన 25% స్థానిక మున్సిపాలిటీలు భరించవలసి వుంటుంది. ఈ 25% మున్సిపాలిటీలలో నిధులు లేకపోతే రాష్ట్రప్రభుత్వం అప్పుగా మంజూరు చేయవచ్చును.

లక్ష జనాభాకు లోపుగల పట్టణాలలో ఈ మొత్తం ఖర్చులో కేంద్రం 25% సబ్సిడి 50% మిగతా 25% స్థానిక మున్సిపాలిటీలుగాని. మున్సిపాలిటీ వద్ద నిధులులేని సందర్భములలో రాష్ట్ర ప్రభుత్వంవద్దనుండి అప్పు తెచ్చుకొనవచ్చును.

లక్షజనాభాకు తక్కువగా వున్న పట్టణాలలో సైతం కార్మికులు గనుక షెడ్యూల్డు కులాల జాతులకు చెందిన వారైతే, వారికి గృహవసతి కల్పించాలంటే ఆయా మొత్తం ఖర్చులో కేంద్ర సబ్సిడీ అప్పు లక్ష జనాభాకు హెచ్చువున్న ప్రాంతాలకి ఇచ్చే విధంగా ఇస్తారు.

ఈచట్టానికి సంబంధించినవివరాలుడైరెక్టరు ఆఫ్ మున్సిపాలిటీకి వ్రాసి ప్రతి కార్మికసంఘం తెప్పించుకొనవచ్చును. ప్రస్తుతం ఈ చట్టం మున్సిపాలిటీలకే వర్తింపబడుచున్నది. దీనిని పంచాయతీలకుకూడ వర్తించునట్లు చూడవలసి వున్నది. ఈ విషయంలో ఆయా ప్రాంతీయ కార్మికసంఘాలు చొరవతీసుకొని వివరాలు సేకరించి. మున్సిపాలిటీలతో తీర్మానాలు చేయించి, డైరెక్టరు ఆఫ్ మున్సిపాలిటీకి టవున్ ప్లానింగు డైరెక్టరుకు పంపవలసి వుంటుంది.

మహాసభ కర్తవ్యం

పైన వివరించిన అనేక విషయాలను మహాసభ వివరంగా చర్చించి. ప్రతినిధులకు వున్న అనుమానాలు, అనగా వారికి వర్తించే చట్టాలు, రూల్సు గురించి వివరణ ఇవ్వడం అవసరం. ఈ విషయాలపై మహాసభకు వచ్చు ప్రతినిధులు తమ తమ ప్రాంతాల కొన్ని వివరాలు, వారి వద్దగల ప్రభుత్వ రూల్సు పుస్తకముల కాపీలు తేవడం అవసరం.

మనం సంవత్సరానికొకసారి వ్యయ ప్రయాసలకోర్చి జరుపుకొనే మహాసభ మనకు ఒక వ్యవస్థిత కార్యక్రమాన్ని యిచ్చేదిగా, ప్రతినిధులకు విశ్వాసం కలిగించేదిగా, ప్రతినిధులు తిరిగి వెళ్ళి తమ సంఘాలను పటిష్ఠం చేసేలాగున వుండాలి. ఎందుచేతననగా కార్మికులు ఎంతో కష్టపడి, డబ్బు ఖర్చు చేసుకొని మహాసభకు వస్తారు.

అందుచేత మహాసభ నిర్వాహకులు పై విషయాలను గమనంలోకి తీసుకొని. మహాసభ జయప్రదం అయ్యేందుకు ఇతర విషయాలతోపాటు అవసరమో అన్ని విషయాలపై వివరణ గూడ చాలముఖ్యమని భావించి, ఇప్పటినుండే ఒక కార్యకర్త, ఉద్యోగుల జీతాలు, సెలవులు పనిభారం, ప్రావిడెంటుఫండు, గృహవసతికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, చట్టాలు సేకరించి అధ్యయనం చేయటం అవసరం.

నర్సాపురం మున్సిపల్ కార్మికుల కోర్కెల పరిష్కారం

నర్సాపురం, జూన్ 8

పశ్చిమ గోదావరిజిల్లా లోని నర్సాపురం మున్సిపల్ వర్కర్ల కోర్కెల పరిష్కారానికి ఇటీవల ఇక్కడ వచ్చిన మున్సిపల్ కమీషనర్ సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సందర్భమున ఈ క్రింది నాలుగు అంశములపై ఏకాభిప్రాయం కుదిరింది.

(1) వర్కర్లకు యూనిఫారాలు సప్లయిచేయుటకు కమిషనర్ అంగీకరించారు.

2. వర్కర్ల ఇళ్ళ నిర్మాణానికి రు 30,000 లను ప్రభుత్వంవారు మంజూరు చేసి ఆ సొమ్ము పంపించారు. ఇళ్ళ నిర్మాణానికి ఏమీ శ్రద్ధ తీసుకోవడం లేదు. కమిషనర్ జవాబిస్తూ స్థలం కొనుగోలుకు కౌన్సిల్ ఆమోదానికి పెట్టబోతున్నామని అన్నారు. (30-5-1965 తేదీ కౌన్సిల్ మీటింగులో ఈ అంశము చర్చించి సొమ్ము ఫిక్సెడ్ డిపాజిటులో 6 నెలలపాటు వేయాలని స్థలసేకరణకు కృషిచేయాలని తీర్మానించారు)

3. జి. ఓ. 3336 ప్రకారం పెంచబడిన జీతభత్యములు. బదిలీ పనులు చేసినవారికి ఇప్పించవలెననే అంశానికి కమిషనర్ జవాబిస్తూ బదిలీ పనివారు తాత్కాలిక పనివారు కనుక చట్టప్రకారం వారికి పెంపు జీతములు ఇవ్వబడవన్నారు. అయినా ఎవరెవరికి ఎంతెంత ఈబాపతు సొమ్ము రావలసియున్నది తెలియజేస్తే పరిశీలిస్తానని అన్నారు.

4. 20 మంది శానిటరీ సిబ్బందిని నియమించాలని 1961 జూలై 15 వ తేదీన పబ్లిక్ హెల్తు డైరెక్టరు ఉత్తర్వు పంపారు. కనుక వెంటనే ఆ ప్రకారం సిబ్బందిని నియమించాలనే అంశానికి కమిషనర్ జవాబిస్తూ ప్రస్తుతం 20 మంది సిబ్బందిని నియమించవవసర లేదని. ఒక మేస్త్రీని ఇద్దరు శానిటరీ వర్కర్లను అపాయింటు చేసుకుంటానని అన్నారు.

ఈ అంశముపై ఒక అంగీకారం జరిగినట్టు లేబరు ఆఫీసరు మున్సిపల్ కమిషనరు యూనియన్ అధ్యక్షునికి తెలియజేశారు.

(వి. వి.)

మధ్యతరగతి రైతాంగాన్ని కూడా కృంగదీస్తున్న విపరీత ఋణభారం

ములుగు తాలూకా రైతు కార్యకర్తల సమావేశంలో జిల్లా రైతు నాయకుడు శ్రీ రాజిరెడ్డి ప్రసంగం

వరంగల్, జూన్ 8

ప్రత్యక్ష, పరోక్ష పన్నులవలన రైతాంగం నేడు తీవ్ర ఋణభారానికి గురియై వ్యవసాయాన్ని అభివృద్ధి చేయలేకపోతుందనీ మధ్యతరగతి రైతులుకూడా ఈ ఋణభారంతో కృంగిపోతున్నారనీ, వరంగల్ జిల్లా ములుగు తాలూకా రైతుసంఘ కార్యకర్తల సమావేశంలో జిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ తోకల రాజిరెడ్డి విమర్శించారు

వరంగల్ జిల్లా ములుగు తాలూకా రైతు సంఘ కార్యకర్తల సమావేశం లక్ష్మీదేవిపేట గ్రామంలో శ్రీ టి. జగన్నాథరెడ్డిగారి అధ్యక్షతన ఇటీవల జరిగినది. సమావేశానికి అనుభవమున్న కార్యకర్తలు హాజరయ్యారు.

తాలూకా ప్రముఖ రైతునాయకుడు శ్రీ ఎమ్. రాజేశ్వరరావుగారు గతంలో రైతు ఉద్యమం ద్వారా సాధించిన విజయాలను వివరించి రైతాంగ సమస్యలను పరిష్కరించుకొనుటకై రైతు సంఘంలోచేరి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళాలని ఉద్బోధించారు.

జిల్లా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ తోకల రాజిరెడ్డిగారు మాట్లాడుతూ తెలంగాణా పోరాటం సాధించిన విజయాలను పేర్కొంటూ కాంగ్రెస్ ప్రభుత్వ బూటకపు భూసంస్కరణల ఫలితంగా రైతులకు భూములు దక్కకుండా పెద్దపెద్ద భూస్వాములు ఏ విధంగా భూములను అట్టిపెట్టుకునేందుకు అవకాశము చిక్కినదీ వివరించారు. నేటికీ, పోచంపాడు ప్రాజెక్టు రాలేదన్నారు. విశాలాంధ్ర ఏర్పడిన తర్వాత శిస్తులు తగ్గుతాయని ఆశించిన రైతాంగం నేడు అధిక శిస్తును చెల్లించుకోవలసి వస్తున్నదనీ ఐక్యకార్యాచరణ సమితి సత్యాగ్రహ పోరాటం వల్ల ప్రభుత్వం సర్దుబాటు చేసినా దానిని పూర్తిగా రద్దుచేయించుకొనుటకై రైతులకు కావలసిన పారిశ్రామిక వస్తువుల ధరల తగ్గింపుకై పోరాటాన్ని సాగించాలి అన్నారు. ప్రత్యక్ష పరోక్ష పన్నుల అవకతవక విధానాలవల్ల రైతాంగం ఋణభారానికి గురై వ్యవసాయాన్ని అభివృద్ధిచేయలేక పోతున్నవనీ మధ్యతరగతి రైతులు కూడా ఈ భారాన్ని మోయలేక పోతున్నారనీ అన్నారు: జిల్లా రైతుసంఘ కార్యకలాపాలను కూడా సమీక్షించారు.

రాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావుగారు రైతు ఉద్యమం రాష్ట్ర వ్యాపితంగా సాధించిన విజయాలను తెలిపి ప్రస్తుత సమస్యలను స్పష్టంచేశారు. నిర్మాణం చక్కచేసికోవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రభుత్వం రైతుపై మోయలేనంత బరువునుమోపటంవల్ల కావలసినంత ఆహారోత్పత్తి జరుగుటలేదని విదేశాల నుండి దిగుమతి చేసికుంటున్నామనీ ఇందుకు సంవత్సరం ఒక్కింటికే 480 కోట్లు చెల్లించుతున్నామనీ అన్నారు. అధిక పన్నులు ఒకవైపు రైతుకు కావలసిన పారిశ్రామిక వస్తువుల అధికధరలు రెండవవైపు రైతును కృంగదీస్తున్నాయన్నారు.

మన వ్యవసాయం ఎదుగుబొదుగులేకుండా వున్నదని ఉత్పత్తి రేటు చాలా హీనంగావున్నదనీ అన్నారు. రైతులకు సంబంధించిన అనేక సమస్యలపై వివరాలు చెప్పి ముగించారు.

ఇంతవరకు చేర్పించిన మూడు వందల సభ్యత్వం దాటలేదనీ సభ్యత్వాన్ని విరివిగా చేర్పించి ప్రతి గ్రామానికి సంఘ నిర్మాణము జరిపి, ఆగస్టు మొదటివారంలో తాలూకా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని సమావేశంలో నిర్ణయం తీసుకొన్నారు.

జూన్ 15 నుండి టి. టి. డి. మోటారు కార్మికుల సమ్మె నిర్ణయం: కోర్కెలపట్ల మేనేజిమెంట్ చూపిన అలక్ష్య ఫలితం

తిరుపతి జూన్ 8

తిరుమల- తిరుపతి దేవస్థానం మోటారు రవాణా కార్మిక సంఘం తన కోర్కెల సాధనకుగాను జూన్ 15 వ తేదీ నుండి సమ్మె ప్రారంభించ నిర్ణయించింది ఆ రోజు 18 మంది కార్మికులు నిరాహార దీక్షను వహిస్తారు

పనివారితో 8 గంటలకు మించి పని చేయించుకొంటున్నా వారికి అదనపు వేతనం యివ్వడంలేదు. కార్మిక సంఘాన్ని విధకించుటకు కూడా మేనేజర్ గోవిందయ్య నాయుడు గారు పూనుకొన్నారు అందువల్ల కార్మికులలో తీవ్రమైన అసంతృప్తి వ్యాపించింది. దీనితోడు ఎటువంటి నోటీసుకూడా లేకనే గత జనవరి నెలలో 90 మంది కార్మికులను పనినుండి తీసివేశారు.

కొన్ని కేసుల విషయంలో లేబరు కోర్టు వారు కార్మికులకు అనుకూలంగా తీర్పు చెప్పినప్పటికీ అవి అమలు జరగడంలేదు. ఈ తీర్పులపై హైకోర్టునుండి స్టే ఆర్డర్లను తీసుకొని వాటిని అమలుజరగకుండా చూస్తున్నారు. ఇలా కార్మికుల సబబైన కోర్కెల విషయంలో కూడా మేనేజిమెంటు అనుసరిస్తున్న వైఖరి కార్మిక వ్యతిరేకంగా వుంది.

పనివారి కోర్కెలివి :

1. ఈ 1965 ఏప్రిల్ నెలలో రవాణా సిబ్బందికి పట్టివేసిన జీతములను మార్చి నెల నుండి తగ్గించిన బత్తాలను పూర్తిగా యివ్వాలి.
2. 1965 మార్చినుండి మామూలుగా ఇస్తూ వుండిన ట్రిప్పుకు 90 పైసలలో తగ్గించిన 9 పైసలు యివ్వాలి.
3. క్లీనర్లుగా వర్కుషాపుకు వేసిన 18 మంది కండక్టర్లను యథావిధిగా వారిని కండక్టర్లుగా వేయాలి.
4. నోటీసు లేకుండా అక్రమముగా తొలగించిన 90 మందిని మరల చేర్చుకోవాలి.
5. 1-1-65 నుండి క్లీనర్లకు మామూలుగా ఇస్తున్న జీతము తిరిగి యివ్వాలి.
6. కండక్టర్లుగా వేసిన 7 మంది ఆవాళ్లను వారి వారి పూర్వస్థానములకు పంపాలి.
7. 8 గం॥ మించి కార్మికుని సమ్మతిలేక ఎక్కువకాలం పనిచేయించరాదు 8 గంటలు పైన చేసిన పనికి అదనపు జీతబత్తా లియ్యాలి.
8. డ్రైవరు చెంగారెడ్డిపై అక్రమముగా తీసుకొన్న చర్య మేనేజిమెంటువారు ఉపసంహరించుకోవాలి.
9. ఈ తేదీవరకు టి. టి. డి. మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్లకు కొందరికి ఆర్. టి. సి. స్కేలు ఇవ్వలేదు వారికి ఆర్. టి. సి. స్కేలు యిప్పించాలి
10. ప్రతి యస్. యం. ఆర్. కార్మికునకు కరువు బత్తెము ఇవ్వాలి.
11. వర్కుషాపులో ప్రమోషన్ ఇచ్చిన 22 మందికి ఆ యా ఉద్యోగములకు నియమింపబడిన జీతాలు ఇవ్వాలి.
12. కండక్టర్లుగా పనిచేసిన 44 మంది క్లీనర్లకు కండక్టరు జీతము ఇవ్వాలి.
13. యూనియన్ వారికిన్ని మేనేజిమెంటు వారు స్థాపించుట అవశ్యం ఉండాలి
14. సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలి.
15. 240 రోజులుపూర్తిగాపనిచేసినవర్కర్లను రెగ్యులర్ పనివానిగా గుర్తించాలి.
16. ఏ విచారణ జరపనిదే వర్కర్లను సస్పెండు చేయరాదు.
17. గడచిన 3 సంవత్సరములకు బోనసు ఇవ్వడమేగాక ప్రతి సంవత్సరం బోనసు ఇవ్వవలెను.
18. రొటేషన్ ప్రకారం డ్యూటీలు నియమించాలి.
19. యూనిఫారం, పాదరక్షలు. వుల్లన్ డ్రస్ ప్రతిసారి క్రమముగా ఇవ్వాలి.
20. వైజాన్సు అనగా వర్కుషాపు సర్వీసునుబట్టి అదనపు ఇంక్రిమెంటు ఇవ్వాలి.
21. 1-11-61 నుండి ఆర్. టి. సి. లో యిస్తున్నట్లు వర్కుషాపువారికి పూర్తి కరువు బత్తెము ఇప్పించాలి.
22. ప్రతి కార్మికునకు ఆయాదినము పని చేసిన బత్తా ఆయా రోజు యివ్వవలయును.
23. చట్టప్రకారం సర్వీసునుబట్టి ఫస్టు గ్రేడు ఇవ్వాలి.
24. ప్రభుత్వ సెలవు దినములలో పని చేసినట్లయితే ఆయా కార్మికులకు ఆ సెలవు రోజు బదులు మరోరోజు సెలవుగాని, అదనపు జీతముగాని యివ్వాలి.

జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత సొసైటీలకు ప్రాతినిధ్యం

రిజర్వు బ్యాంకు ఆదేశాన్ని అమలుజరపాలని అభ్యర్థన

గుంతకల్లు, జూన్ 6

"చేనేత సొసైటీలకు జిల్లా సహకార కేంద్రబ్యాంకులలో ప్రాతినిధ్యం యివ్వాలని రిజర్వు బ్యాంకు ఆదేశించింది. ఈ ఆదేశానికి విరుద్ధంగా ఒక సెంట్రల్ బ్యాంకు నిబంధనలను తయారు చేస్తే దానిని అధికారులు రిజిష్టరు చేశారు. చేనేత సంఘాలు ఎంతచెప్పినా ఈ విషయంలో ప్రభుత్వం పెడచెవినిపెట్టి తన సవతితల్లి ప్రేమను ప్రదర్శించింది" అని ఇటీవల ఇక్కడ జరిగిన ఆంధ్ర సహకార నూలుమిల్లు శంకుస్థాపన ప్రారంభోత్సవ సమయంలో చేనేత నూలుమిల్లు అధ్యక్షులు శ్రీ ప్రగడ కోటయ్య అన్నారు.

సహకారమంత్రి శ్రీ తోట రామస్వామి భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ ప్రగడ కోటయ్య మాట్లాడుతూ. 1964 లో చేసిన సహకార సంస్థలచట్టం ప్రజాసంఘాలలో అనవసరజోక్యం కల్గించుకోడానికి అవకాశం యిస్తుందనీ ప్రభుత్వాధికారుల పెత్తనానికి దారితీస్తుందనీ అన్నారు.

జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత సొసైటీలకు ప్రాతినిధ్యం యివ్వాలన్న రిజర్వు బ్యాంకు సూచనను త్రోసిరాజంటున్నారని అన్నారు.

1964 సహకార సంఘాల చట్టం శాసన సభలో మెజారిటీమూలకంగా ఆమోదం పొందినప్పటికీ, ఇందులో ఉన్నవి తాము పేర్కొన్నట్లు ప్రజాస్వామిక విరుద్ధ పోకడలని కాలక్రమేణా రుజువుకాక పోదని అన్నారు.

ఆంధ్ర చేనేత సహకార సంఘాధ్యక్షులు శ్రీ ఆర్. జగన్నాథరావు. శ్రీ గోపాల కృష్ణయ్య. శ్రీ కె. బసవరాజు తదితరులు మాట్లాడారు.

మంత్రి శ్రీ తోట రామస్వామి మాట్లాడుతూ సహకార సంఘాల చట్టాన్ని సవరించి 1964 సవరణ చట్టానికి నిబంధనలను రూపొందించవలసిన అవసరం ఏర్పడిందని అన్నారు.

మంగళగిరిలో చేనేత కార్మికుల మజూరీ పెంపుదల

మంగళగిరి, జూన్ 8

అధిక ధరలవల్ల చేనేత పనివారు ఎదుర్కొంటున్న అవస్థల నివారణకు వస్త్రానికి రెండు రూపాయలు మజూరి పెంచాలని. మాస్టర్ వీవర్సు అసోసియేషనుకు ఇటీవల గుంటూరు జిల్లా మంగళగిరి ఏరియా చేనేత సంఘం మెమోరాండం యిచ్చింది.

దానిపై మాస్టర్ వీవర్సు అసోసియేషను వారు సమావేశమై అన్ని నంబర్ల నూలుకు మూడు చీరెల వస్త్రానికి ఒకరూపాయివంతున, 40 నంబరు చిన్న రకానికి వస్త్రానికి రు.0-75 పైసలు చొప్పున పెంచుటకు నిర్ణయించారు.

అల్లాగే నూలు ఎలిచేవారికి కిలో ఒక్కింటికి 7 పైసలుగాను అచ్చు పోసేవారికి 5 పైసలుగాను నిర్ణయించి మొత్తంమీద ఒక్కింటికి రెండు పైసలు నాలీ పెంచారు. నూలు సరిచేసేవారికి ఒక్కింటికి ఒకటిన్నర పైసా పెంచారు. ఈ పెంచిన మజూరీలు 1-6-65న తేదీనుండి అమల్లోకి వచ్చినవి.

(వి. వి.)

గుడివాడ హోమియో కళాశాలకు లండన్ సంస్థ గుర్తింపు

గుడివాడ, జూన్ 6

కృష్ణాజిల్లా, గుడివాడలోని ఆంధ్ర ప్రావిన్షియల్ హోమియోపతిక్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్, ప్రభుత్వం గుర్తింపు పొందినది. ఇందులో ఉత్తీర్ణులైన వారికి యివ్వబడిన డి. హెచ్. యం. డిప్లొమాను ప్రభుత్వంవారు "ఏ" క్లాసుకో రిజిష్టరు చేయుచున్నారు

ఈ డి. హెచ్. యం. (ఆంధ్ర, డిప్లొమా అంతర్జాతీయ ప్రముఖ సంస్థగా పేరొందిన, లండన్ హోమియోపతిక్ సొసైటీవారిచే కూడా గుర్తించబడినది ఈ గుర్తింపుతో, గుడివాడ హోమియోపతికాలేజీలో ఉత్తీర్ణులై, డిప్లొమా పొందినవారు. లండనువెళ్ళి. అక్కడ డి. యస్. పోస్టుగ్రాడ్యుయేటు కోర్సు చదువుటకు అర్హులయ్యారు.

దక్షిణ భారతదేశములోఅంతట హోమియోపతీ ఫెకల్టీవారి గుర్తింపు పొందినది యిది నొక్కటియే యని భావింపవలసియున్నది.

గుంటూరు హోటల్ కార్మికుల అసౌకర్యాలు

గుంటూరు, జూన్ 8

గుంటూరు మెయిన్ రోడ్‌లోని ప్రకాష్ భవన్ హోటల్ కార్మికులకు యజమాని చట్టప్రకారం జీతాలను అమలు జరపడం లేదు. రూమ్ సౌకర్యము, భోజన సౌకర్యము కూడా లేదు ఈ విషయాలను విచారించుటకు లేబర్ ఇన్‌స్పెక్టరుకు తెలుపబడుతూ వుంది.

---

43 వేల వ్యయంతో రామవరప్పాడులో మంచినీటి పథకం

రామవరప్పాడు జూన్ 8

విజయవాడకు నాలుగుమైళ్ళ దూరములో వున్న రామవరప్పాడు గ్రామములో మంచినీటి సరఫరా పథకానికి కంకిపాడు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వల్లూరు పూర్ణచంద్రరావు మొన్న ఉదయం శంకుస్థాపన చేశారు. సమితి ఉపాధ్యక్షులు శ్రీ జి. రాజారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పంచాయతీ అధ్యక్షులు శ్రీ తోట నరసింహారావు స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు. యస్. ఇ. ఓ. శ్రీ వెంకటరామరాజా స్వాగతం పలికారు తొలుత శ్రీ జి. రాజారావు మాట్లాడుతూ రామవరప్పాడు గ్రామం విజయవాడ పరిసరాలలో వున్నప్పటికీ చాలా వెనుకబడి వుందనీ ఇక్కడ యీనాటికైనా మంచినీటి సరఫరా పథకాన్ని అమలు జరపడం హర్షదాయకమని అన్నారు

కంకిపాడు సమితి బి. డి. వో. శ్రీ కె. ఎరీషారావు ప్రసంగిస్తూ మంచినీటి సరఫరా పథకాన్ని గ్రామస్తులు సక్రమంగా వుపయోగించుకోవాలని చెప్పారు.

నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం. లక్ష్మణస్వామి, మంచినీటి సరఫరా పథకాలను గురించీ, ప్రభుత్వంవారు యిస్తున్న గ్రాంట్లను గురించీ మాట్లాడారు.

సభానంతరం ఆహ్వానితులకు విందుజరిగింది.

వీరవాసరం కాటేజ్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ స్కూలు

వీరవాసరం, జూన్ 5

ప. గో॥ జిల్లా వీరవాసరంలో నడుపబడుతున్న రవీంద్రనాథ్ టాగూర్ కాటేజ్ ఇండస్ట్రియల్ ట్రైనింగు స్కూలులో చేరుటకు. అన్నిజాతుల విద్యార్థి విద్యార్థినులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి ఇది ప్రభుత్వంచే రికగ్నైజు చేయబడినది. ఇందులో చేనేత, వ్యవసాయం (2 సంవత్సరములు), మిషన్‌కుట్టు, అల్లిక (2 సంవత్సరములు). వడ్రంగము నగిషీ (3 సంవత్సరములు), కమ్మరము (2 సంవత్సరములు). లెదర్ వెర్కాలిటీ (2 సంవత్సరములు)లలో శిక్షణ గరుపబడును శిక్షణ కాలములో ఉచిత భోజనవసతి, సౌకర్యములు కలుగజేయబడును, చేరదలచినవారు దరఖాస్తులను శ్రీ కె. హేమసుందర్, కరస్పాండెంటు. రవీంద్రనాథ్ టాగూర్ పారిశ్రామిక విద్యాశిక్షణకేంద్రం, వీరవాసరం, ప.గో॥జిల్లాకు పంపాలి.

ఉగాండా చక్కెర పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ వ్యవహారాల నిర్వహణకోసం భారత ప్రభుత్వం ఒక కంపెనీని ఏర్పాటు చేస్తున్నది.

నూజివీడు తాలూకా 'అభివృద్ధి సమితి' నిర్మాణం

నూజివీడు, జూన్ 8

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా అభివృద్ధికై పక్షేతరనిర్మాణాత్మక కృషిచేసేటందుకై 'అభివృద్ధి సమితి' నిర్మింపబడింది.

ప్రస్తుతం నూజివీడు పట్టణంలో మంచినీటి పథకం, కాలేజి ఏర్పాటు, తాలూకాలో గ్రామాల్లో నీటి పారుదల విద్యుచ్ఛక్తి, ఎరువుల సరఫరా, [illegible] ఇండ్లస్థలాలు మొదలగు సమస్యలు అపరిష్కృతంగా వున్నాయని ఈ సమస్యలు తీరేవరకు తాలూకా ప్రజానీకానికి సుఖం లేదని, కాన కుల, మత, వర్గ రాజకీయ విభేదాలు లేకుండా నిష్పక్షపాతంగా సమస్యలను ఐక్యత ద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చి ఆ సమస్యల పరిష్కారమునకు "అభివృద్ధి సమితి" కృషిచేయగలదని. సమావేశకర్త శ్రీ తిరువూరు మధుసూదనరావు వివరించారు.

జూన్ 2 వ తేదీన నూజివీడు తాలూకా అభివృద్ధిసమితి సదస్సు డాక్టరు టి. మధుసూదనరావు అధ్యక్షతన ప్రారంభించబడింది.

పిమ్మట స్థానిక పంచాయతీ సభ్యుడు శ్రీ వి. ఎస్. ఆర్. కృష్ణ మాట్లాడుతూ తాలూకాకు కావలసిన పనుల విషయంలో జరుగవలసిన అభివృద్ధి జరుగుటలేదని. కాన ఈతాలూకాలో సత్వరమే అభివృద్ధిని సాధించేందుకు సమితి ఏర్పాటు అయిందని అన్నారు.

ఈ సదస్సులో శ్రీ పాటిబండ్ల శ్రీరామయ్య మాట్లాడుతూ తాలూకా చాలా వెనుకబడిన ప్రాంతమని, గతంలో కన్నా నేడు రైతు పరిస్థితి అధ్వాన్నంగానున్నదని, రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు ఈ సమితి కృషి చేయాలని అన్నారు.

పిమ్మట శ్రీ డి. సంజీవరావు మాట్లాడుతూ ఈ తాలూకాలో అభివృద్ధి కార్యక్రమాలు ఏమీ జరుగలేదని తాను భావిస్తున్నానన్నారు. ముఖ్యంగా హరిజనులకు బంజరుపంపకం విషయంలోనేటికి పట్టాలివ్వలేదని సమితిలోపన్నిడి దాపులు మొదలగునవి హరిజనులకుగాని వెనుకబడినవారికిగాని ఇవ్వటంలేదని అందువలన అభివృద్ధి సమితిద్వారా యిప్పించుటకు కృషిచేయాలని అన్నారు.

ప్రముఖ కాంగ్రెస్ నాయకులు శ్రీ చింతపల్లి రంగారావు మాట్లాడుతూ తాలూకాలో నేడు నిరాశ ఏర్పడిందని తాలూకాలో ప్రజలు చాల భీతిచెందుతున్నారని అన్నారు.

పట్టిగుడుపాడు 'సర్‌పంచ్' శ్రీరామారావు మాట్లాడుతూ యీ తాలూకాలో విద్యుచ్ఛక్తి నీటి పారుదల మొదలగు విషయాలలో కృషి చేయుటకు అభివృద్ధి సమితి కృషి చేయాలని కోరారు. మామిడితోటల పరిశ్రమకు మనం కృషిచేయాలని కోరారు.

ఇంకా అనేకమంది ప్రముఖులు పంచాయతీల అధ్యక్షులు పాల్గొన్నారు. మొత్తం 70 మంది పాల్గొన్నారు. గత నాలు సంవత్సరాల నుండి నూజివీడు తాలూకాలో ప్రజలను తీవ్రంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారం గాకపోవడం, మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు. గారు తన నియోజక వర్గ ప్రజలఅవసరాల పట్ల ఏమాత్రం శ్రద్ధవహించక పోవడం మాత్రమే గాక వారి అండతో యీ ప్రాంతంలో కొందరు తమ స్వార్థ ప్రయోజనాలను సాధించుకొనేందుకు పూనుకోవడం, అనేక మంది కాంగ్రెసు వారిలో అందులో ప్రత్యేకంగా శ్రీ అప్పారావుగారిని లోగడ బలపర్చిన ప్రముఖులలోకూడ తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తూంది ప్రజల్లో వ్యాపిస్తున్న నిరాశ,నిస్పృహ, విసుగెత్తిన కాంగ్రెసు వారిలో చెలరేగుతున్న అసంతృప్తి యీ సదస్సులో పాల్గొన్నవారి ప్రసంగాలలో స్పష్టంగా వ్యక్తమయింది. అదే సమయంలో అన్ని పక్షాల ప్రముఖులు, గ్రామ నాయకులు కలిసి తాలూకా ప్రజానీకాన్ని ఎదుర్కొంటున్న వుమ్మడి సమస్యల పరిష్కారానికి పట్టుదలతో పూనుకోవడం హర్షించ తగిన పరిణామం. ఈ సదస్సు తాలూకా రాజకీయ వాతావరణంలో పెద్ద మార్పును కల్గిస్తుందని భావించ బడుతున్నది.

అభివృద్ధి సమితి కార్యవర్గం

సమితి కార్యనిర్వాహక వర్గంగా ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీతిరువూరు మధుసూదనరావు. ఉపాధ్యక్షులు సర్వశ్రీ చింతపల్లి రంగారావు. శ్రీ మేదేపూడి సుబ్బారావు. శ్రీ మాదల వెంకటప్పయ్య, కార్యదర్శి శ్రీవి.ఎస్.ఆర్.కృష్ణ. సహాయ కార్యదర్శులుగా శ్రీ గుంటుపల్లి పద్మనాభం. శ్రీ కోనేరు వీరభద్రరావు కోశాధికారి శ్రీ వల్లభనేని సీతారామాంజనేయులు. గ్రామానికి ఒక్కరి చొప్పున తాలూకాలోని అన్ని గ్రామాలనుండి సభ్యులుగల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కాకినాడ, జూన్ 6

కాకినాడ పీసుకార్మిక సంఘం తరఫున 2 నెలనుండి తమ కోర్కెలను గురించి జూన్ 1 వ తేదీన [illegible] జరిపారు. నాడు జిల్లా కలెక్టర్‌ను కలుసుకొని తమ డిమాండ్లపై తెలియచేశారు. ఈ డిమాండ్లను లేబరు ఆఫీసర్‌కు తెలిపి వాని పరిష్కారాన్ని గురించి చూస్తామని చెప్పారు.

పీసుకార్మిక సంఘంవారు పీసు వర్తక సంఘంవారికి సమ్మెనోటీసు ఇచ్చినారు.

రేడియో

శుక్రవారం, జూన్ 11
శక 1887 ★ జ్యేష్ఠ 21

విజయవాడ

357.1 మీ (840 కిలో సై.)

ఉదయం: 6-30 శుభోదయం – ప్రసార విశేషాలు: 6-40 ఆం. వా: 6-45 భక్తిరంజని– హై. రిలే: 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 సినెపాటు: 7-30 గాంధీమార్గము: 7-45 చింతలపల్లి రామచంద్రరావు: 8-00 ఆం. వా: 8-15 హై. రిలే: 8-30 హై. వలె; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు: 1-00 వనితావాణి: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం; 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 జయభేరి–రూపకం; 7-45 మ. రిలే: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఆంగ్లమున: 9-25 విరామ సంగీతం; 9-30 హై. రిలే: 9-45 చింతలపల్లి రామచంద్రరావు: 10-30 ఆం. వా: 10-35 ప్రసార సమాప్తి – జన గణ మన.

హైదరాబాద్ – ఎ

405.4 మీ (740 కిలో సై.)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ: 6-40 ఆం. వా: 6-45 సదాశివ బ్రహ్మేంద్ర కీర్తనలు: 6-55 సూక్తి సుధావళి – ఖురాన్– ఇ– షెరీఫ్; 7-00 తె. వా: 7-15 సంకీర్తనం– భక్తిపాటలు: 7-30 గాంధీమార్గము: 7-45 సితార్: 8-00 ఆం. వా: 8-15 అకాశవాణి– గాయనీ గాయక బృందం: 8-30 మీనాక్షి రామనాథన్: 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 వి. రిలే: 1-00 మ. రిలే: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, చిత్రగీతము: 2-10 ఉ. వా: 2-20 రసూలన్‌బాయి; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశము; 6-20 హై. బి. వలె; 7-0 తె. వా: 7-15 హై. బి. వలె; 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఉ. వా: 9-30 తెలుగు కావ్యాలలో ప్రజాజీవనం – ప్రసంగం: 9-45 సితార్: 10-30 ఆం. వా: 10-35 వాతావరణ సూచన, సమాప్తి – జన గణ మన.

హైదరాబాద్ – బి

కడప

205.5 మీ (1190 కిలో సై.)

విశాఖపట్నం

332.6 మీ (920 కిలో సై.)
సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (3865 కిలో సై.)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై. ఎ. వలె: 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6420 కిలో సై.)

8-00 హై. ఎ. వలె: 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలో సై.)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె; 2-00 క్లారినెట్ – నిలయవిద్వాంసులు: 2.30 ప్రసార సమాప్తి.

60.12మీ (4990 కిలో సై.)

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 జయభేరి – రూపకం వి. రిలే; 7-45 కర్ణాటక సంగీతకచేరి– మ. రిలే: 8-55 హై. ఎ. వలె: 9-15 తందనాన పాటలు: 9-30 హై. ఎ. వలె: 9-45 మీనాక్షి రామనాథన్; 10-30 హై. ఎ. వలె: 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి – జన గణ మన.

మద్రాస్ – బి

241.3 మీ (1240 కిలో సై.)
(60.98 మీ (4920 కిలో సై.)

ఉదయం: 6-40 ఆం. వా: 6-45 మంగళగానం: 7-00 తె. వా: 7-15 సంగీత మంజరి: 7-30 నాదస్వరం: 8-00 ఆం. వా: 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు: 12-30 ప్రసార సమాప్తి.

1-00 మాదర్ విగస్సీ–ఫ్రేండు: 1-30 ఆం. వా: 1-40 గీత మంజరి: 1-50 తె. వా: 2-00 మధురగీతం: 2-10 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 ఆం. వా: 6-05 మద్రాసు ఏ. వలె: 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు (ఆంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ (తమిళం): 6-35 ఎస్. జ్ఞానందాళ్: 7-00 తె. వా: 7-15 సంగీతమాల: 7-30 రూపకం– తెలుగు: 7-45 వీణ: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఆంగ్లమున: 9-30 ఆంగ్లమున: 9-40 విరామసంగీతం: 9-45 పాశ్చాత్యసంగీతం: 10-30 ఆం. వా: 10-35 ప్రసార సమాప్తి – జన గణ మన.

మలకపల్లి వెనుకబడిన తరగతుల హాస్టల్

మలకపల్లి, జూన్ 7

పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరుతాలూకా మలకపల్లిలో గల శ్రీ రామ రాజ భూషణ మెమోరియల్ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహము జూన్ 16 నుండి తెరువబడుతుంది. హాస్టలునందు చేరు వెనుకబడిన తరగతుల బాలురు తమ దరఖాస్తు ఫారము జూన్ 15 లోపున అందులోవున "కార్యదర్శి, శ్రీరామ రాజభూషణ మెమోరియల్ వెనుకబడిన తరగతుల బాలుర హాస్టలు, మలకపల్లి"కి పంపించవలెను.

వ్యవసాయ కార్మికవర్గాన్ని పిప్పిపిప్పి చేసే పిచ్చుముంతలు, వెట్టిచాకిరీ, అంటరానితనం

నెల్లూరుజిల్లా కావలితాలూకాలో కొనసాగుతున్న దారుణస్థితి తొలగించాలంటే సంఘటిత పోరాటమే మార్గం

18 ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ సమస్య అపరిష్కృతంగా ఉండిపోయింది. దేశానికి కావలసిన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోలేక విదేశ దిగుమతులపై ఆధారపడవలసిన దుర్గతిలో ఉంది. వ్యవసాయరంగానికి వెన్నెముక అయిన వ్యవసాయ కార్మికవర్గం సాంఘిక, ఆర్థిక దోపిడీనుండి, అవిద్య, అనారోగ్యాల నుండి విముక్తి కానిదే వ్యవసాయ సమస్య పరిష్కారం కాగలదా? ప్రజాస్వామ్యం, సోషలిజం అన్న పదాలను యథేచ్ఛగా వేదికలపై నుంచి కాంగ్రెసు మంత్రులు ఒక వైపున గుప్పించుతూంటే రెండో వైపున అట్టడుగున పడి ఉన్న వ్యవసాయ కార్మికవర్గం పిచ్చుముంతలు, వెట్టిచాకిరీ, అంటరానితనాలతో పీడింపబడుతున్న మాట యదార్థం కాదా? నెల్లూరుజిల్లా కావలి తాలూకా వ్యవసాయ కార్మికుల పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో చూడండి.

నెల్లూరుజిల్లా కావలి తాలూకా మెట్ట ప్రాంతం. డెల్టా ప్రాంతంలాగానే కేంద్రీకరింపబడ్డ భూస్వామ్యవర్గం ప్రక్కనే వ్యవసాయ కార్మిక వర్గం డెల్టా తాలూకా లాగా లేకపోవచ్చు. అయినా నూటికి మున్నయిఅయిదుమంది వ్యవసాయకార్మికులున్నారు. వీరికి సెంటో, కుంటో భూములున్నా అవి మెటభూమి నందున తగిన పెట్టుబడిలేక సాగు చేసుకోలేనందున దరిదాపు వ్యవసాయ కార్మికులుగానే రెక్కల కష్టం మీద జీవిస్తూ గ్రామపెత్తందార్లు భూస్వాముల దయా దాక్షిణ్యాలపైన కొంతవరకు, పేద, మధ్య తరగతుల రైతులపైన ఆధారపడి తమకున్న సెంటూ కుంటా సేద్యంచేసుకొంటు జీవిస్తున్నారు.

పనిలేని రోజులలో ఆటు ఉత్తర జిల్లాకు డెల్టా ప్రాంతాలకు కొంతమంది రైల్వే కంట్రాక్టు కూలీలుగా తదితర పనులకుపోయి పొట్ట పోసుకుంటున్నారు.

తాలూకాలో విశాలమైన భూఖండాలున్నాయి మెట్టప్రాంతమైన సారవంతమైన బంజరున్నది ఈ బంజరు భూములను గ్రామ పెత్తందార్లు, భూస్వాములు సాగుచేసుకుంటూ, పశువుల మేతకు ఉపయోగించుకుంటూ పేదలకు దక్కనీయకుండా అధిక భాగం తమ ఆధీనంలో ఉంచుకొంటున్నారు. దేసుకోనుటకు బంజరు భూమి అందుబాటులో లేకపోవుటయేగాక పని లేని రోజుల్లో అప్పుసప్పులు దొరకక పోవుట, దొరికినా విపరీతమైన వడ్డీ రేట్లు. వెట్టిచాకిరి మూలంగు పనిచేస్తేనే ఆ కొద్దిపాటి అప్పులు దొరుకుతాయి. చేసిన పనికి తగిన కూలి కూడ ముట్టడంలేదు.

రు 1-25 నయాపైసలు, మంచి కూలిరేటు యింటలేదు. యింతమొత్తం దొరుకుట లేదు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరమంతా పని దొరుకుండదు.

కావలి తాలూకా మెటతాలూకా. తొలకరి వానలు కురియుట ఆరంభంకాగానే అనగా

శ్రీ షేక్ ఖాసిం
(కావలి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి)

ఆగస్టు నెలలో వ్యవసాయపు పనులు ప్రారంభమవుతాయి. తిరిగా మార్చి వరకు పనులు ఉంటూవుంటాయి. మార్చి తర్వాత ఆవగా ఆగస్టు వరకు పనులుండవు అంటే సుమారు 5 నెలలో వ్యవసాయ కార్మికులు నిరుద్యోగ రాశికి గురికావలసి యుంటుంది.

దినవస్తువులు, వలసలు

ఈనాడు పెరిగిపోయిన ధరల్లో, ఈ కూలీ రేట్లు యేమూలకు చాలక దినవస్తువులు వలయలు పోవుట జరుగుచున్నది.

భూస్వాములవద్ద, పాలేర్లు, జీతగాళ్ళుగా యుండేవారికికూడ అర్ధాకలితో జీవించే పరిస్థితులలోనే జీతాలు పెట్టబడుచు యున్నారు అనేక గ్రామాల్లో నివసించేందుకు తగు ఇండ్లస్థలాలు మంచినీటి వసతులులేక శ్మశానములు దారులు, దొంకలు లేక నానాఅవస్థలు పడుచున్నారు. వీటికొరకు ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకొంటే సంవత్సరాలు తరబడి వాటి అతీగతీ ఉండదు.

పిచ్చుముంతలు

అనేక గ్రామాల్లో పిచ్చుముంతలు, జాడు, వెట్టిచాకిరీ, అంటరానితనాలు విరివిగా ఉన్నది. పేద విద్యార్థులకు తగినంతస్కాలరు షిప్పు దల్చు కేటాయించడంలేదు.

అనేక సంవత్సరాలుగా ఎన్నో కష్టనష్టాలకోర్చి సాగుచేసిన బంజరు భూములకు పట్టాలిచ్చి ప్రోత్సహించవలసింది పోయి ప్రభుత్వం వారిపై పెనాల్టీలు విధిస్తుంది.

పెనాల్టీల విధింపు

గత సంవత్సరం 410 జి.వో.నుఆధారము చేసుకొని విపరీతమైన పెనాల్టీలు విధించింది. కనుక ఈ తరుణంలో ఈ పెనాల్టీలకు వ్యతిరేకంగా బంజరు సాగుదార్లంతా ఐక్యంగా ఆందోళన చేసి ప్రభుత్వ దాడిని త్రిప్పికొట్టి పెనాల్టీల రద్దు కృషి చేయాలి. బంజర్లు అన్నింటిని పేదలకు పట్టాలను ఇవ్వాలని ఐక్యకంఠంతో చాటాలి.

ఏ ఒకరు లేక ఏ ఒక గ్రామమో మన సమస్యల పరిష్కారముల కొరకు ఆందోళన చేస్తే ఫలించదు. పైగా 18 ఏండ్ల కాంగ్రెసు పాలనలో మనవ్యవసాయ కార్మికుల కష్టాలు తీర్చాలనే విధంగాప్రభుత్వం తనవిధానాలనురూపొందించలేక కేవలం భూస్వాముల ప్రతినిధిగానే వ్యవహరిస్తుంది. ఈ పరిస్థితులలో బలమైన వ్యవసాయ కార్మిక ఉద్యమాన్ని నిర్మించుకొని తాలూకా వ్యాప్తిగా పెద్దఎత్తున ఆందోళన చేయుటకు వ్యవసాయ కార్మిక సంఘాలలో చేరవలసిన అవసరం వుంది.

గతంలో కృషి

కావలి తాలూకాలో 1959 సంవత్సరము నుండి వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పడి వ్యవసాయ కార్మికుల హక్కుల కొరకు కృషి చేస్తూ వుంది. వ్యవసాయ కార్మికుల వెదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు వ్యవసాయ కార్మికులు ఏకులానికి చెందినా, ఏమతానికి చెందినా అందరూ ఏకం కావాలి. బలీయమైన సంఘాన్ని ఏర్పరచుకొని కృషి చేయాలి. సంఘటితమై పోరాడనిదే మన సమస్యలు పరిష్కారం కావడానికి మరో మార్గం లేదు.

జూన్ నెల ఆఖరువారంలోగా కావలి తాలూకా మూడవ వ్యవసాయ కార్మిక మహాసభ చిన్నక్రాక గ్రామంలో జరుగనున్నది. ఈ మహాసభకు ప్రతినిధులను పంపి మహాసభను జయప్రదం చేయాలి. వ్యవసాయ కార్మికుల న్యాయమైన క్రింది కోర్కెలను రైతాంగం తదితర ప్రజానీకం బలపర్చాలి.

1. పెరిగిన ధరల కనుగుణంగా న్యాయమైన కూలీ రేట్లు యివ్వాలి. (2) వ్యవసాయ కార్మికులకు త్వరితంగా యిండ్ల స్థలాలు వసతులుకల్పించి పట్టాలు నివ్వాలి. (3) బంజరుపై విధించిన పెనాల్టీలు రద్దుచేయాలి. (4) బంజర్లు అన్నింటిని ఉచితంగా పేదలకు పట్టాలు యివ్వాలి. (5) సక్రమ భూసంస్కరణలు అమలు జరపాలి. (6) పేద ప్రజలపై పన్నుల భారం తగ్గించాలి. (7) జీవితావసర వస్తువుల ధరలు అదుపులో పెట్టాలి. (8) డిటెన్యూలందర్ని విడుదల చేయాలి. (9) రాష్ట్రమంతటా ఒకేరకమైన కొలమానాన్ని ప్రవేశపెట్టాలి, పిచ్చుముంతలు, తక్కువ కొలతలతో పేదవారు కొలుచుటను నిషిద్ధం చేయాలి. (10) వ్యవసాయ కార్మికులంతా ఐక్యం కావాలి. (11) రైతు, కూలి ఐక్యత వర్ధిల్లాలి.

కృష్ణా, గుంటూరు జిల్లాలకు ఒకే ఆహార మండలం

కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్యా సూచన

మంగళగిరి, జూన్ 8

గుంటూరుజిల్లా, మంగళగిరికి కేంద్ర ప్రభుత్వ పర్యటనశాఖ డిప్యూటీమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారిటీవల వచ్చిన సందర్భంలో పొగాకు ఉత్పత్తిదారుల సంఘం, పంచాయతీబోర్డు, మండల కాంగ్రెస్ సంఘాలు వారిని సన్మానించినవి.

ఈ సందర్భంలో జరిగిన సన్మానసభకు శ్రీ దాసర్ల రఘుకాంతరావుగారు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో ఆహారసమస్య తీవ్ర రూపం ధరించుచున్నదనీ, మంగళగిరికి ఆరు మైళ్ళ దూరంలో వున్న విజయవాడలో బియ్యం రేటుకు, యిక్కడకు రేటుకు పది రూపాయలవరకు తేడా వుంటున్నదనిఅన్నారు. ఈ రెండు జిల్లాలను వేరు మండలాలలో వేసినందువల్ల ఈ పరిస్థితి ఏర్పడ్డదనీ కొబట్టి కృష్ణా, గుంటూరు జిల్లాలను ఒకే జోన్‌లో వుంచితే మంగళగిరి ప్రాంతంలో కరువుపరిస్థితి కొంతవరకు తట్టుకోనవచ్చుని అన్నారు.

శ్రీ ప్రగడ కోటయ్యగారు మాట్లాడుతూ, గుంటూరుజిల్లా పచ్చశ్యామలమైనదని తరుచు అంటుంటారనీ, ఈ జిల్లాలో బహుకొద్ది భాగం తప్పితే మొగతా భాగం మెట్టప్రాంతమని, కృష్ణా నదీ తీరం దాపులో వున్నా ఆ నదినీరు ఉపయోగించుకో లేని దురదృష్ట ప్రాంతమని అన్నారు.

అయన యింకా యిలా అన్నారు:

"చేనేత పరిశ్రమకు శ్రీ రఘురామయ్యగారు చాలా కృషి చేశారు. కాని అనుకొన్నంత ప్రయోజనం కలిగించటంలేదు. కేంద్ర ప్రభుత్వం తగినంత ప్రోత్సాహం యివ్వడం లేదు. వివిధ ప్రభుత్వశాఖల అవసరాలకు ఖాదీలోదుడద్దర కొంటున్నట్లుగానే చేనేత సొసైటీల దగ్గర నాణ్యమైన రకాల బట్టను ప్రభుత్వశాఖలకొరకుకొనే ఏర్పాటు చెయ్యాలి. దేశంలో వ్యవసాయం తరువాత రెండవ పరిశ్రమగావున్న చేనేత పరిశ్రమను నిర్లక్ష్యం చేస్తే మనం వూహించుకుంటున్న సామ్యవాద సమాజం నిర్మింతటం కల్ల."

మంత్రి శ్రీ రఘురామయ్యగారు మాట్లాడుతూ, పొగాకు రైతులకుగిట్టుబాటైన ధర రావాలంటే స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా జరగాలని, ఈ సంవత్సరం స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ పొగాకు మార్కెట్లో ప్రవేశించిందనీ అన్నారు. కృష్ణా గుంటూరుజిల్లాలను ఒకే జోనులో వుంచితే ఈ జిల్లా ఆహార సమస్య కొంతవరకు పరిష్కారమవుతుందనీ, అయినా అది తన చేతిలోపని కాదని అన్నారు.

"అసలు ఈ రెండు జిల్లాలను వేర్వేరు మండలాల్లో వుంచటానికి రాజకీయాలేకారణం. అంతకు తప్ప మరేమీ లేదు. రాజకీయాలు లేకపోతే సమస్యలు రావటానికే వెయ్యతని" అన్నారు.

"సోషలిస్టు సొసైటీల ద్వారా రైతులకు అప్పులివ్వడమనే విధానం ఇకనుండి సొసైటీల ద్వారా పెద్దఎత్తున సాగుతుంది. రైతులకు ఎరువులు సప్లయి చెయ్యాలని యిప్పటికే ఆలోచనలు చేస్తున్నవి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఐక్యకంఠంతో కలిసిపెట్టి వుంచేసే అభిప్రాయాన్ని అక్రమాలను అరికట్టగలం" అని ఆయన ప్రజలను హెచ్చరించారు.

తర్వాత చైనా పాకిస్తాను ఒప్పందాలు గురించి మాట్లాడారు. (వి.ప్ర.)

'సంచిపట్టుకొని బజారుకు వెళ్ళితే ధరలు ఎలా పెరిగిందీ మంత్రులకు తెలిసివచ్చేది'

కళ్యాణదుర్గం సభలో రాష్ట్ర ఎన్. జి. ఓ. సంఘాధ్యక్షుని విమర్శ

కళ్యాణదుర్గం, జూన్ 8

"ధరలనైనా అరికట్టండి లేదా అధికధరల అలవెన్సయినా పెంచండి" అని కోరితే, ధరలు పెరగడానికి యే గుత్త పెట్టుబడిదారీ వర్గం కారణమో అటువంటి వారితోనే పొత్తు కలిపి వారికే లాభాలు చేకూర్చిపెట్టే విధానాన్ని అవలంబిస్తుంది ఈ ప్రభుత్వం. విలాసమయ జీవితాలతో కాలం గడుపుతూ ధరలు పెరగలేదనీ, అంతా సవ్యంగా ఉన్నదనీ బుకాయింపులకు మంత్రులు దిగుతున్నారు. అప్పుడప్పుడు మంత్రులు బజారులో సంచి చేతబట్టి యింటికి సరుకులు కొనే ఖర్మం వారికేం పట్టింది? అలా జరిగితే ధరల సంగతి తెలిసివచ్చేది" అని ప్రదేశ్ ఎన్. జి. వో. సంఘాధ్యక్షుడు శ్రీ ఎ శ్రీరాములుగారు కళ్యాణదుర్గం సభలో అన్నారు.

అనంతపురంజిల్లా, కళ్యాణదుర్గం తాలూకా యన్. జి. ఓ. ల సభ ఇటీవల జరిగినది. సభకు ఎన్. జి. ఓ. ల తోపాటు ఉపాధ్యాయులు, తదితర క్రింది తరగతి ఉద్యోగులు హాజరయ్యారు. తెలంగాణా ఎన్. జి. ఓ ల సంఘం ఉపాధ్యక్షులయిన శ్రీ బి. వి. రామకృష్ణారావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ రామకృష్ణారావుగారు తమ ప్రారంభోపన్యాసంలో యన్. జి. ఓ ల కోర్కెలు సహేతుకంగాను, శాస్త్రీయంగాను ఉన్నవని వివరించారు. రాష్ట్రప్రభుత్వముమాత్రం వాటిని పరిష్కరించకుండా అశాస్త్రీయమైన పద్ధతుల ద్వారా సమస్యలను ప్రక్కత్రోవకు పట్టించటములోనే తన తెలివితేటలను ప్రదర్శిస్తున్నదని విమర్శించారు.

తర్వాత రాష్ట్రసంఘాధ్యక్షులయిన శ్రీ ఎ. శ్రీరాములుగారు మాట్లాడుతూ, యుద్ధకాలంలో యున్న అలవెన్సు అనీ, ధరలు పెరగడమువల అధికధరల అలవెన్సు అనీ అమల్లోనికి వచ్చాయన్నారు. మనరాష్ట్ర ప్రభుత్వానికి డియర్ నెస్ అలవెన్సు అంటే అర్థమైనా తెలియక పోయివుండాలి, లేదా ఇంగ్లీషు భాషైనా అమర్యాద పాలైనా చేస్తుండాలి. లేకపోతే రోజురోజుకు ధరలు చుక్కలకెక్కుతుంటే అందుకనుగుణంగా అధిక ధరల అలవెన్సు పెంచకుండా ప్రభుత్వం ఏల మొండి వైఖరి అవలంబిస్తూందని అన్నారు.

"సహనానికి కూడా హద్దుంటుంది. మనము మనుష్యులమే, మనము బ్రతకాలి, కాని మానవ మాత్రులుగా బ్రతకడానికి అవసరమైన కనీస చర్యలనైనా తీసుకొమ్మని ప్రభుత్వాన్ని అర్థిస్తే మొండిగా ప్రభుత్వం నిరాకరిస్తుంది. మనకున్న సహనాన్ని పరీక్షకు పెట్టాలని ప్రభుత్వం నిశ్చయించినట్లున్నది. మంత్రులు సంచి పట్టుకొని బజారుకు వెడితే ధరలు ఎలా పెరిగిందీ వారికి తెలిసివచ్చేది. కాని ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేయదలచినాను. కష్టపడి పనిచేసే మనము, మనతో పాటు నిరంతరం పాటుపడే శ్రమజీవులు ఐక్యమై పోరాటానికి దిగితే ఎటువంటి పరిస్థితులు యేర్పడతాయో ప్రభుత్వం గ్రహించవలసి యుంది. అటువంటి దురదృష్టకర పరిస్థితులు ప్రభుత్వం కల్పించవద్దని అంటాం. యేమైనా జరిగితే దానికి బాధ్యులెవరు బాధ్యత ప్రభుత్వమే కాని మనం కాదు" అన్నారు.

తర్వాత అనంతరం జిల్లా సంఘాధ్యక్షులు మాట్లాడారు.

కళ్యాణదుర్గం తాలూకా యన్. జి. ఓలు, ఉపాధ్యాయులు, యితరులు కలిసి రాష్ట్ర సంఘాధ్యక్షులకు రు 116 లను పర్సుగా బహూకరించారు. జనగణమనతో సభముగిసింది. (వి. ప్ర.)

తలసరి ఆదాయం 0-25 పైసలు!

తిమ్మాపురం, జూన్ 5

అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం తాలూకా, తిమ్మాపురం గ్రామంలో ఆంధ్ర యూనివర్శిటీ అధ్యాపకులు డా॥ ఎమ్. ఈశ్వరరెడ్డిగారు జరిపిన ఆర్థిక పరిశీలన మూలంగా తలసరి ఆదాయం 0-25 పైసలుమాత్రమేనని తెలిసినది. దేశంలో యిలాంటి ప్రాంతాలు అసలు జరిగినను, తలసరి ఆదాయం ఇంత నికృష్టదశలో యుండుటను గూర్చి ప్రభుత్వం, ప్రజా నాయకత్వం తీవ్రముగా యోచించవలసిన విషయం.

ప్రపంచం ఆధునికంగా ఎంతో ముందుకుపోతున్న రోజులలో ఇక్కడి అమాయకులు ఎంతో హీనదశలో ఎట్లా కాలం గడుపుచున్నారో ఊహకందరాని విషయం. పాశ్చాత్యదేశములోని పశువులు సైతం యింతకంటె మెరుగైన [illegible]. [illegible] కళ్యాణదుర్గం తాలూకాలోని మిగతా ప్రాంతమంతయూ దాదాపు యిదే పరిస్థితిలోనే యున్నది. ఈ ప్రాంతపు ముఖ్యవృత్తియైన వ్యవసాయంలో అభివృద్ధిలేనిదే ప్రజలు ఆర్థికముగా బాగుపడుటకు అవకాశంలేదు.

అందుచేత ఈ ప్రాంతమునకు విద్యుచ్ఛక్తి సత్వరం సరఫరా చేసి వ్యవసాయాభివృద్ధికి, పరిశ్రమాభివృద్ధికి తోడ్పడితే తప్ప రాష్ట్రములో మారుమూలలో గల ఈ ప్రాంతం అభివృద్ధిని సాధించ లేదు. ఈ ప్రాంతపుప్రజలు [illegible] ప్రభుత్వం ప్రజాప్రతినిధులు యీ పరిస్థితిని గమనించి సత్వరం తగుచర్యలు తీసుకొని ప్రజలు ఆర్థికముగా బలపడుటకు తగు అవకాశములు కల్పించవలసిన అవసరమెంతైనా యున్నది.

— హెచ్. కె. హనుమంతరావు

విజయవాడలో బియ్యం సరఫరా

బియ్యంవర్తక సంఘం తీర్మానం

విజయవాడ జూన్ 7

విజయవాడ పట్టణంలో ప్రజలకు కావలసిన బియ్యం కంట్రోలు ధరలకు దొరకని పరిస్థితులు రానున్న సూచనలు కనబడుతున్న పని అందుచేత కంట్రోలు ధరలకు విరివిగా బియ్యం సరఫరా అయ్యేటట్లు జిల్లా కలెక్టర్‌ను, విజయవాడ డివిజన్ ఆహార కమిటీ వారిని కోరుతూ విజయవాడ బియ్యం వర్తకుల సంఘం వారు నిన్న ఒక తీర్మానం చేశారు.

ఇందుకు బియ్యం వర్తకుల సంఘం సహకారాన్ని తీసుకోవలసిందిగా కోరారు.

ఈ సమావేశానికి శ్రీ పొట్టి సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ మిగులు రాష్ట్రంగనుక మైసూరువలెనే ఆహార ధాన్యాలపై అన్ని రకాల కంట్రోళ్ళు తొలగించాలంటూ మరో తీర్మానం చేశారు.

ఆళ్లగడ్డ తాలూకాలో గ్రామోద్యోగుల ఉద్యమం

ఆళ్ళగడ్డ, జూన్ 5

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డ తాలూకా గ్రామోద్యోగుల సంఘ సమావేశం ఆళ్ళగడ్డలో శ్రీ పి. యన్. ప్రసాదరెడ్డిగారి అధ్యక్షతన ఇటీవల జరిగింది. రాయలసీమ గ్రామోద్యోగుల సంఘంచేసినతీర్మానాన్ని అనుసరించి తాలూకా అంతటా గ్రామోద్యోగులు రాజీనామా యివ్వాలని తీర్మానించారు. ఈ తీర్మానాన్ని అనుసరించి రాజీనామాలకు, పని నిలుపుదలకు, జమాబందికి హాజరు కాకుండా వుండడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. (వి. ప్ర.)

జూదగృహాలపై దాడి

గుంటూరు, జూన్ 7

[illegible] గుంటూరుజిల్లా [illegible] 6 వ తేదీ రాత్రి గుంటూరు ఎ. యస్. పి. [illegible] కత్వం క్రింద పోలీసులు 8, 9 వ వార్డులలో యున్న జూదగృహాలపై దాడిజరిపి 11మందిని పట్టుకొని కేసు పెట్టారు. ఇందులో గుంటూరు [illegible] పట్టుబడ్డ [illegible] స్వాధీనం చేశారు. (వి. ప్ర.)

సోవియట్ ప్రణాళికా విధానంలోని శ్రేష్ఠత

గుంటూరు క్లబ్‌లో శ్రీ వావిలాల ప్రసంగం

గుంటూరు, జూన్ 8

"అమెరికాలో ఉన్న ప్రణాళికలు పెట్టుబడిదారీ ఆర్థిక విధానాన్ని పెంపొందిస్తాయి. సోవియట్ రష్యాలో ఉన్న ప్రణాళికా విధానం ప్రజాస్వామిక విధానాల ద్వారా ప్రజల ప్రముఖ పాత్ర ప్రభుత్వ రంగాన్నిబలపరుస్తుంది. అని శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఈ నెల 2 వ తేదీన ఇక్కడి [illegible] క్లబ్‌లో మాట్లాడుతూ అన్నారు. భారతదేశంలో ఇంతవరకు 2228 కోట్లుఖర్చు పెట్టారనీ కాని జాతీయాదాయం పెరగలేదనీ, ప్రజలు ప్రణాళికా నిర్వహణలో తగినపాత్ర వహించడానికి వీలులేకపోవడమే ఇందుకు కారణమనీ అన్నారు.

సభకు శ్రీ బొర్రిశెట్టి హనుమంతరావు అధ్యక్షత వహించారు. శ్రీ గుడివాడ కృష్ణ వందనసమర్పణ చేశారు.

క్రొత్తగా ఏర్పాటైన వెలుపూడు గ్రామ కమ్యూనిస్టు శాఖ

కావలి, జూన్

నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా వెలుపూడు గ్రామంలో నూతన కమ్యూనిస్టుశాఖ కేడర్ సభ్యుల సమావేశం శ్రీ ఇస్తంశెట్టి వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను మే 31 న ఉదయం జరిగింది. సమావేశమునకు దక్షిణ నెల్లూరు [illegible] కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ షేక్‌ఖాసిం శ్రీ కె. చంద్రమౌళిగార్లు పాల్గొన్నారు. సమావేశంలో శ్రీ షేక్ ఖాసిం పార్టీ నిర్మాణాన్ని గూర్చి, పార్టీ ఐక్యత, సిద్ధాంత విభేదాలు, రెండు పార్టీలవారి ద్వేషప్రచారం గూర్చి మాట్లాడారు. తదనంతరం ఏడుగురు పార్టీ సభ్యత్వ ప్రమాణ పత్రములపై సంతకాలు చేశారు. పిమ్మట ఈ నూతన శాఖకు శ్రీ యం. వెంకటేశ్వర్లు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. విశాలాంధ్ర దినపత్రికకు వెంటనే మూడు మాసములకు చందాకట్టి తెప్పించుటకు తీర్మానించారు.

వ్యవసాయ కార్మిక సంఘం

వెలుపూడు, మజరా గ్రామమైన మన్నూరు గుంటపాలెం, కామినేనిపాలెం, గ్రామాలలో వంద వ్యవసాయ కార్మికసంఘ సభ్యత్వం చేర్పించి గ్రామ జనరల్‌బాడీలు జరిపి గ్రామ సంఘాలు ఏర్పరచుటకు తీర్మానించారు. తర్వాత స్థానిక సభ్యులు సహకారంతో షేక్ ఖాసిం, చంద్రమౌళిగార్లు కలిసి మన్నూరుగుంటపాలెంలో గ్రూపు సమావేశములు జరిపారు. ఒక్క మన్నూరుగుంటపాలెం గ్రామంలోనే 107 మందిని వ్యవసాయ కార్మికసంఘ సభ్యులుగా చేర్పించారు.

కడప శ్రీనివాస కళాపరిషత్ పోటీ కార్యక్రమాలు

కడప, జూన్ 6

కడప శ్రీ శ్రీనివాస కళాపరిషత్తువారి పోటీ ప్రదర్శనల సందర్భంగా మే 28 నాటి కార్యక్రమములు శ్రీ మహాకవి పరుచ్చ దీక్షిత వృద్ధనర్తి నారాయణాచార్యులుగారి అధ్యక్షత క్రింద జరిగినవి. పుర ప్రముఖులు, కళాకారులు కళాభిమానులు పలువురు విచ్చేశారు.

ఆ నాడు జరిగిన కార్యక్రమములు: వాయిద్యము వెంకట శేషమ్మగారు మైదుకూరు, ఏకపాత్రాభినయం "దుర్యోధన" బి. ఎల్లారెడ్డి ఆల్లాడుపల్లె, నాటిక "అవర మొక్కులు" నెట రాజా నాట్యమండలి నందలూరు, నాటకం "మనుష్యులు – మనుష్యులు" కళా ఆర్టు థియేటర్సు యర్రగుంట్ల.

మే 29 నాటి కార్యక్రమములు కడపజిల్లాపరిషత్ వైస్‌ప్రెసిడెంట్ శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డిగారి అధ్యక్షతన జరిగినవి. నాటి కార్యక్రమాలు: గానము: జి. సుబ్బరాయుడు (కడప) ఏకపాత్రాభినయం: "అంతరాత్మ" కె. వి. ఆంజనేయులు (గోసంపాడు).

మే 30 నాటి కార్యక్రమములు కవి శ్రీ వై. సి. వి. రెడ్డిగారి అధ్యక్షతన జరిగినవి. గానము, సి. హెచ్. అలివేలుమంగ హైదరాబాదు, ఏకపాత్రాభినయం "అల్లూరి సీతారామరాజు" డి. ఎ. ఎస్. బాషా (బాడిపల్లి) ఏకపాత్రాభినయం: "భక్త రామదాసు" ఎ. సుబ్రహ్మణ్యం (మదనపల్లె) నాటిక: "మాయల మరాఠీ ప్రతిజ్ఞ" జ్యోతికళా మందిర్ (కడప) నాటిక: వెంకన్న కాపురం" ఈశ్వర కళాసమితి (కోడూరు)

మే 31 వ కార్యక్రమాలు శాసన సభ్యులు శ్రీ పి. నారాయణరెడ్డిగారి అధ్యక్షతన జరిగినవి, క్లారినెట్: బి. వెంకట సుబ్బయ్య కడప, గానము: ఎ. జోజిరెడ్డి బద్వేల్. ఏకపాత్రాభినయం "దుర్యోధన" ప్రయాగ సర్వేశ్వరరావు (గనుపూడిపేట). ఏకపాత్ర: "రంగూన్ రౌడీ" జనార్దన్ (తిప్పనవర్లు) ఏకపాత్ర: "తాండ్రపాపారాయుడు" ఆర్. కె. సుబ్రహ్మణ్యం, అనంతపురం: నాటిక: "మా దేశం– మా కిచ్చిన సందేశం" శ్రీ వాసు నాట్యమండలి. చెన్నూరు: నాటిక: "ఆదర్శ మూర్తి" కళా కుంజం, రాజమండ్రి.

బోధన్ ఎరువుల కంపెనీ కార్మికుల ఆందోళన

బోధన్, జూన్ 6

బోధన్‌లోని హైదరాబాద కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ మజ్దూర్ సభ సాధారణ సంఘ సమావేశం ఇటీవల జరిగింది. అధిక ధరల అలవెన్సు, ఉత్పత్తి [illegible] కార్మికులకు రోజువారీ వేతనం పెంపు, హైదరాబాద్ బోధన్ ఫ్యాక్టరీలో [illegible] వేతనాలు, సెలవుదినాలు, భూమి ఉద్యోగాలు, వైద్య సౌకర్యాలు, మొదలు తదితర కోర్కెల విషయంలో యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తున్నందున [illegible] నిరాహారదీక్ష వహించాలని నిర్ణయించారు.

లేఖలు

ఎం. ఎ. బి. ఇడి. టీచర్లకు కొన్ని సందర్భాల్లో తక్కువ జీతం

మహాశయా,

ప్రస్తుతము ఎం. ఏ. బి. ఇడి. విద్యార్హత కలిగియుండి ప్రభుత్వపు హయ్యర్ సెకండరీ పాఠశాలలో పనిచేయు ప్రధానోపాధ్యాయులకు రు. 325–700 స్కేలు ఇచ్చుచున్నారు. కాని కొంతమందికి ఎం. ఎ. బి. ఇడి విద్యార్హత యుండి స్కూలులోగాని, ట్రైనింగు స్కూలులో గాని, ప్రధానోపాధ్యాయుడుగాగాని పనిచేయుచున్నచో బి. ఎ. బిఇడి. విద్యార్హత గలిగిన ప్రధానోపాధ్యాయుని స్కేలు రు 180-375 మాత్రమే ఇచ్చుచున్నారు. ఇది చాలా అన్యాయము, ఎందుచేతనవగా విద్యార్హత, పదవి సమానహోదా ఉన్నప్పుడు స్కేలులో తేడావుండుట ఏమాత్రమూ సమంజసముగాదు. కావున ఉపాధ్యాయ నియోజకవర్గం యం. యల్. సి. లు జిల్లా టీచర్సు అసోసియేషన్ కార్యదర్శులు ఎ. పి. టి. యు అధ్యక్ష కార్యదర్శులు తదితర విద్యాధికారులు ఈ విషయమును గమనించి బహువిధముల కృషిచేసి ప్రభుత్వ దృష్టికి తెచ్చి పైన చెప్పబడిన ఎం. ఏ. బి. ఇడి. విద్యార్హతయుండి ప్రధానోపాధ్యాయులుగా ఏ స్కూల్లో పని చేయుచున్నను 325-700 స్కేలును ఇచ్చునట్లు చేసి న్యాయముచేకూర్చవలసిందిగా ప్రార్థన.

సెకండరీగ్రేడు ఉపాధ్యాయులకు బి.ఇడి. ఉపాధ్యాయులకు ఏ స్కూలులో పనిచేయుచున్నను వారి వారి స్కేళ్ళు సమానముగా ఇచ్చుచున్నప్పుడు పైన చెప్పబడిన ప్రధానోపాధ్యాయులకు కూడ రు 325-700 స్కేలు యిచ్చుట న్యాయము.

ఎయిడెడ్ ట్రైనింగు స్కూల్సులో పనిచేయుచున్న ఉపాధ్యాయులు వారి జీతములను నెలనెలా సక్రమముగా పొందలేక ఈ కడుపు రోజులలో చాలా బాధలకు గురియగుచున్నారు. ఎందుకనగా ప్రయివేటు మేనేజిమెంటువారు ఖర్చులో 1/3 వంతు భరించవలసి వుండుటచే హైస్కూలులోవలె విద్యార్థుల మండీరాబడిలేనందువలన సుధవమూలేక జీతములు సక్రమముగా ఇవ్వలేకపోవుచున్నారు. కాబట్టి కొండగాపున్న ఎయిడెడ్ ట్రయినింగు స్కూళ్ళకుకూడ హైస్కూళ్ళవలెనే నెలసరి గ్రాంటు మంజూరు చేయించి ప్రతినెల ఉపాధ్యాయులకు జీతములు వచ్చుటకు ప్రయత్నించవలసి యున్నది. కాబట్టి పైనచెప్పబడిన ప్రముఖులందరు ఈ విషయములు గమనించి ప్రభుత్వదృష్టికితెచ్చి ప్రతినెల గ్రాంటు ఎయిడెడ్ ట్రైనింగు స్కూళ్ళకుకూడ వచ్చునట్లు చేయగలందులకు ప్రార్థన. ఇట్లు,

పి. అనంతశాస్త్రి, కార్యదర్శి,
ప్రదేశ్ పోస్టు గ్రాడ్యుయేట్ ట్రైన్డు టీచర్సు, అసోసియేషన్, గుడివాడ.

విజయవాడలో హిందీ-తెలుగు నాటిక పోటీ ప్రదర్శనలు

మహాశయా,

ఆంధ్రప్రదేశ్ – హిందీ ప్రచారసభ (హైదరాబాద్) రజతజయంతి సందర్భముగా ఈ నెల 4 వ తేదీన వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయములో హిందీ – తెలుగు నాటిక పోటీ ప్రదర్శనలు జరుపబడినవి.

ఏలూరు, విశాఖపట్నం, రెడ్డిగూడెం, వరంగల్, గుడివాడ, తాడేపల్లి, విజయవాడ, పట్టణముల నుండి వివిధ నాటక సమాజముల వారు ప్రదర్శనలలో పాల్గొన్నారు. వారి వారి శక్తి ననుసరించి ప్రదర్శనలిచ్చిరి. కాని అనుభవములేని నిర్వాహకుల కార్యక్రమములకు వారు నిరుత్సాహపడక తప్పలేదు.

పై ప్రదర్శనలను ఒక సామాన్య ప్రేక్షకునిగా, కళాభిమానిగా చూచుట తటస్థించుట వలన యీ క్రింది విషయములను అధికారుల దృష్టికి తీసుకొని రావలసి వచ్చింది.

1. నాటిక ప్రదర్శనలు సామాన్యముగా సాయంత్రము నుండి యేర్పాటు చేసినచో ఎంతో ఉత్సాహముతో విశేష కృషిసల్పి వారి ప్రదర్శనను సర్వాంగసుందరంగా జయప్రదము కావించవీలుండెడిది. అటులుగాక గ్రీష్మ ఋతువాతావరణములో మండుటెండలలో లైటింగు లేని స్థితిలో మధ్యాహ్నం గం. 3 ల నుండి యేర్పాటుచేయుటవలన అది ప్రదర్శనానుగుణమైన కాంము గావందున సర్వాంగములతో (లైటింగు ఎఫెక్టు) ప్రదర్శన తీయుటాలక నిరుత్సాహ పడవలసి వచ్చినది.

2. పోటీ ప్రదర్శనలన్నచో పురప్రముఖులు, గౌరవనీయులు, పత్రికా ప్రతినిధులు, ప్రముఖ నటీనటుల సమక్షములో జయాపజయములు లెటులున్నను ప్రదర్శన యోగ్యత గలుగుటయే మహాభాగ్యమని నటులు తలంచెదరు. కాగా వారివారి ప్రదర్శనలకు కావలసిన సెట్టింగ్ వస్త్రాలు కూడా ఏర్పాటు చేయకొనుట కవకాశమీయక పోవుటవలన ప్రదర్శకులు నిరుత్సాహపడిరి.

అంతియేగాక, పురప్రముఖులనుగాని, గౌరవోద్యోగులనుగాని, ప్రముఖ నటీనటులనుగాని కనీసము పత్రికా ప్రతినిధులనుగాని ఆహ్వానించి యుండని కారణమువలన కనీస ప్రచారముకూడ లేనికారణమునైనో పైవారలు యెవరునూ రాలేకపోయారు. అందువలనకూడ ప్రదర్శకులు నిరుత్సాహపడిరి.

3. సమాజములవారిని సత్కరించుట కాని, ఈ మండుటెండలలో వారికి కావలసిన కనీస సదుపాయములుగాని నిర్వాహకులు కలుగ చేయలేదు.

పై కారణముల వలన పోటీ ప్రదర్శనల నిర్వహణ హాస్యాస్పదమైనది.

కనుక హిందీ భాషాప్రచార సమితి విశేషముగా కృషి సలపవలసిన ప్రస్తుత పరిస్థితులలో సభవారు పై విషయములను అవగాహన చేసుకొని యింకను జరుపబోవు తిరుపతి, వరంగల్, హైదరాబాద్ పట్టణాలలో పోటీ ప్రదర్శనల కేసను లోటుపాట్లు జరగకుండ సరిదిద్దు కోవాలని ప్రార్థన. ఇట్లు,

టి. వై. ఎల్. ఎన్. హెచ్. ప్రసాద్
సంయుక్త కార్యదర్శి
"ఉదయ భారతి" విజయవాడ

'తాడిపత్రి చరిత్ర ప్రచురణ

మహాశయా,

నేను "తాడిపత్రి చరిత్ర" ప్రచురించవలెనని దాదాపు ఒక సంవత్సరముగా తాడిపత్రి సొంత ఘనత, ఇంకను అనేక ప్రాంతములను పర్యటించి శాసనములు, తాటాకు ప్రతులు, ధర్మపురాణంపై వ్రాయబడిన వ్రాతలు, రాజశాసనములు, పండితులు, పెద్దలద్వారా విషయములను అందినంత వరకు సేకరించితిని. చరిత్ర గ్రంథముల ద్వారా తాడిపత్రి కైఫీయతుద్వారా రాయదే, అనంతపురం జిల్లాకైఫీయతుద్వారా నేను సేకరించిన విషయములు క్రీ.శ. 12 వ శతాబ్దమునుండి లభ్యమైనవి. కాని, అంతకంటె ముందుగా ఈ ప్రాంతము వున్నట్లుగా ఈ క్రింది గ్రామములలోని శాసనములద్వారా తెలియుచున్నది. ఈ శాసనములు పూర్తిగా చెరిగిపోవుటచేతను ముక్కలై పోవుటచేతను, ఈ ప్రాంతమును (కొర్రపాడు, పెండేకల్లు, అత్తిరాలదిన్నె, గడిపాడు, పెద్దపేట, కమ్మకొండ, వంపలపాడు) ఎవరు పాలించిరో పూర్తిగా తెలియరాకున్నది. అయితే ఈ గ్రామములలోని శాసనములు క్రీ.శ. 8-9-10 శతాబ్దములకు చెందినట్లు తెలియుచున్నవి. వర్తకులు, పరిశోధకులు ఈ ప్రాంతము ఏ శతాబ్దమున నిర్మాణమైనదో వాటి వివరములు ఆ చరిత్ర తెల్పిన నా గ్రంథమునందు వారి చరిత్ర చేర్చినవారికి కృతజ్ఞతలు తెల్పుకొందును.

తాడిపత్రి చరిత్రను జూలై మాసంతో ప్రచురించగలను. విజ్ఞులు పై విషయాలను త్వరలో వివరముగా తెల్పెదరని ప్రార్థించుచున్నాను.

ఇట్లు
పి. నారాయణరెడ్డి
ఆంధ్రోపాధ్యాయుడు, ఎం. ఎం. సి. పాఠశాల
తాడిపత్రి. (అనంతపురం జిల్లా)

హనుమాన్ జంక్షన్ పాల శీతల కేంద్రం

పాలు కొనడానికి మరికొన్ని కేంద్రాలు

విజయవాడ, జూన్ 7

హనుమాన్ జంక్షన్ పాలశీతలకేంద్రానికి పాలుకొనే నిమిత్తం మరికొన్ని కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇవి జూన్ 10వ తేదీ నుండి పని చేస్తున్నాయి. ఇవి ఉదయం సాయంత్రం కూడా ఒక్కొక్క [illegible] పనిచేస్తాయి.

కొణతనపాడు, కాకర్లముడి గ్రామాల్లో పంచాయితీ సమితి ఆఫీసుల్లోను, [illegible] శ్రీ మూల్పూరి కోటేశ్వరరావు గృహంలోను, దోవలిగుంటలో శ్రీ వల్లూరి మల్లికార్జునరావు గృహంలోను, నందివాడలో పంచాయితీ [illegible] పాల కొనుగోలు చేస్తారు, పాలు [illegible] అక్కడే డబ్బు చెల్లిస్తారు.

విజయవాడలో ఆయుర్వేద లక్ష్మీపతి వర్ధంతి సభ

విజయవాడ, జూన్ 8

విజయవాడ దేశీయ వైద్యసంఘం ఏర్పాటు చేసిన డాక్టరు ఆచంట లక్ష్మీపతి గారి వర్ధంతి సభకు సంఘాధ్యక్షులు శ్రీ కవిరాజ మోహన్ అధ్యక్షత వహించారు, కార్యదర్శి శ్రీ ఎ. నాగభూషణం సభను పరిచయము చేస్తూ శ్రీ లక్ష్మీపతి [illegible] మననము చేశారు. ఇంకా శ్రీ యీదర మూర్తి, పూర్ణచంద్రరావు, డి. రాధాకృష్ణమూర్తి, కె. అప్పారావు, యం. ఎ. కృష్ణమూర్తి, కె. వి. యస్. అవధానులు, యం. శ్రీరామ శాస్త్రులు, ఇ. అప్పారావు శాస్త్రులు, పెద్ది రామకృష్ణారావు, కె. వీరరాజు మొదలైనవారు జోహార్లు అర్పించారు.

కనుపర్రు గాంధీ సారస్వత నిలయ రజతోత్సవాలు

కనుపర్రు, జూన్ 8

గుంటూరుజిల్లా, నర్సారావుపేట తాలూకా కనుపర్రు గాంధీ సారస్వత నిలయ రజతోత్సవములు యీ నెల 1, 2 తేదీలలో జరిగినవి.

మొదటిరోజు ఉదయము జాతీయ పతాకమును శ్రీ వావిలాల రాఘవయ్యగారు ఆవిష్కరించారు. సభాధ్యక్షులు శ్రీ ముత్తవరపు వెంకటేశ్వర్లు పంతులు, గ్రంథాలయ విద్యాలయ డైరెక్టర్ శ్రీ యం. మధుసూదనరావుగార్లు జాతీయ జెండాను గూర్చి మాట్లాడిరి.

తదుపరి గ్రంథ ప్రదర్శన ప్రారంభమైనది. వివిధ దేశముల నాణ్యములను, తపాలాబిళ్ళలు జాతీయనాయకుల ప్రతులు ప్రదర్శింపబడినవి.

సాయంత్రము రేడియో ఆర్టిస్టులు కనుపర్తి మస్తాన్ సోదరుల నాదస్వర కచేరి జరిపారు.

పురవీధులలో నాయకుల ఊరేగింపు అనంతరం రేడియో, చిత్రపటములను గ్రంథాలయమునకు బహూకరించబడినవి. తదుపరి జరిగిన బహిరంగసభకు రాజ్యసభ సభ్యులు శ్రీ రామ వెంకటరెడ్డిగారు అధ్యక్షత వహించారు. సన్మాన పత్రముల వినతి పత్రముల అనంతరం శ్రీ ముత్తేవపల్లి వెంకటేశ్వర్లుగారు గ్రంథాలయముల విశిష్టతగూర్చి శ్రీ వంగవోలు హనుమంతరావు (గుంటూరుజిల్లా పరిషత్తు వైస్ ప్రెసిడెంటు)గారు పంచవర్ష ప్రణాళికలనుగూర్చి ప్రసంగించారు.

ఆంధ్రరాష్ట్ర వెనుకబడిన జాతుల బాలుర హాస్టల్

గుంటూరు, జూన్ 8

గుంటూరులోని ఆంధ్రరాష్ట్ర వెనుకబడిన జాతుల బాలుర హాస్టల్‌లో హరిజన, గిరిజన, వెనుకబడిన జాతులకు, తదితర పేద (కాలేజి) విద్యార్థులకు ఉచిత భోజన వసతి కలదు. చేరగోరు విద్యార్థులు జూన్ 14 వ తారీఖు నాటికే దరఖాస్తులు పంపవలెను. 17 వ తేదీన ఇంటర్వ్యూకు స్వయముగా హాజరు కావలెను.

విద్యా ప్రమాణాల్లో గుణాత్మక మార్పు

తేవాలని విద్యా మంత్రుల సభ నిర్ణయం

శ్రీనగర్, జూన్ 7

నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో, విద్యకు సంబంధించిన అన్ని రంగాలలోనూ మొత్తంపై గుణాత్మకమైన అభివృద్ధి జరగాలని, విన్నటితో పూర్తిఅయిన విద్యామంత్రుల సమావేశం తీర్మానించింది.

సమర్థవంతమైన చర్యలద్వారా విద్యారంగం అభివృద్ధికై కేంద్రంగాని, రాష్ట్ర ప్రభుత్వాలుగాని తీసుకొనే చర్యలను, అర్థంలేని తగ్గింపు మడీ మార్పులనుండీ కాపాడటం అవసరమని స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వాల కేంద్ర ప్రభుత్వ సమైక్య కృషికి సంబంధించినదిగాక కొన్ని కీలక పథకాలకు కేంద్రం తన సహాయాన్ని విస్తృతపరచాలని సమావేశం కోరింది.

కేంద్ర విద్యారంగంనుండి అవసరమైన సహాయం రాబట్టాలనేకోరికవిషయంలో, విద్యామంత్రులు తమ తమ రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి ఆ దిశుకువారి సహకారం తీసుకోవాలి అనికూడాసమావేశం కోరింది.

విద్యా ప్రమాణాల అభివృద్ధికి ఉపాధ్యాయుల జీతాల పెంపకం తప్పనిసరి అని సమావేశం భావించింది.

ఇంతవరకు కేంద్రం ప్రణాళికలో అనుమతించిన 60 శాతం సహాయం ఏమాత్రం, సరిపోదు. అధికాన్నరెన్ను అభిప్రాయపడింది.

ఈ కార్యక్రమానికి అవసరమైన డబ్బు, ప్రణాళికలకు కేటాయించిన మొత్తంనుండి గాక ఇతర వనరుల నుండి సేకరించడం మంచిది అని సమావేశం సలహా యిచ్చింది.

"ఏ దశలో గుణాత్మకమైన అభివృద్ధి సాధించేటట్లు, మూడు పద్ధతులు అనుసరించాలి. అన్ని విద్యాసంస్థలను, కొన్ని ప్రమాణాల ఆధారంగా, ఒకే స్థాయిలోకి తీసుకురావాలి. కొన్ని విద్యాసంస్థలను ఉన్నత స్థాయి శిక్షణకుగల సంస్థలుగా రూపొందించాలి. పడిపోయిన ప్రమాణాల స్థాయిలో, ఇట్టి సంస్థలు నిర్మించబోమని హామీ యివ్వాలి" అని ఆ సమావేశం తెలియచేస్తుంది.

అన్ని స్థాయిలలోను, శాస్త్రీయ విద్యకు ప్రాధాన్యత యివ్వాలని ఆ సమావేశం స్పష్టీకరించింది.

ఉపాధ్యాయులు రాజకీయాలకు దూరంగా వుండి, తమపూర్తి కాలాన్ని విద్యకే ఉపయోగించాలని కూడ విద్యామంత్రుల సదస్సు విజ్ఞప్తి చేసింది.

విద్యా కమిటీ యిచ్చిన సలహాలను పరిశీలించుటకు విద్యామంత్రులు అంగీకరించారు.

మద్రాసు ప్రభుత్వఆహ్వానాన్ని పురస్కరించుకుని, రాబోయే విద్యా మంత్రుల సదస్సు మద్రాసులో జరుగుతుంది.

విజ్ఞాన శాస్త్రాలకు ప్రాధాన్యం

భారతదేశంలో విద్య పటుత్వంగా వుండాలంటే విజ్ఞాన శాస్త్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ అధ్యక్షులు శ్రీ డి. యస్. కొఠారి.

విద్యను గురించిన ఆలోచన అంతా గాఢ్యంగా వుందని అన్నారు. శ్రీ కొఠారీ రాష్ట్ర విద్యాశాఖాధికార్ల మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ, "క్లాసుల స్వరూపాన్ని గురించి మనం మాట్లాడుకుంటాం, 40 మంది విద్యార్థులకు మించి క్లాసులో వుండకూడదంటాం, అలా ఎందుకువుండాలో చెప్పం" అన్నారాయన. ప్రాథమిక విద్యనుండి, సెకండరీ విద్యకు మార్పు విషయంలోకూడా సరియైన ఆలోచన లేదు.

విద్యకు ఒక ప్రత్యేకమైన క్రమబద్ధమైన పాత్రవుండనే విషయం మన అనుభవంతెలియచేస్తుంది అని ఆయన అన్నారు.

విద్యాబోధనకు, పరిశోధనలకు, పెద్ద పెద్ద భవనాలను నిర్మించడాన్ని ఆయనఖండించారు. నిరాడంబరమైన వాతావరణంలోనే, అత్యంత ప్రముఖమైన ఫలితాలు కలుగుతాయని కూడ శ్రీ కొఠారీ చెప్పారు.

మన విద్యావిధానంలో చదువుముగింపుదశలు

ప్రవేశ పెట్టాలని శ్రీ రావు సూచన

ప్లానింగు కమిషను సభ్యుడు డా. వి. కె. ఆర్. వి. రావు, నేడు యిక్కడ మాట్లాడుతూ, సాధారణ విద్యను వదలిపెట్టి, వృత్తి శిక్షణకు గాని, వృత్తిలో చేరుటకుగాని వెళ్ళేటట్లు కొన్ని చదువు ముగింపు దశలను రూపొందించాలని చెప్పారు.

ఈ దశలను కొన్ని స్థాయిలలో, సరియైన విద్యకలిగి వున్నప్పుడు మాత్రమేకాక దేశాభివృద్ధి అవసరాలను కూడా దృష్టిలో వుంచుకొని రూపొందించాలి అన్నారాయన. ప్రతి చదువు ముగింపు దశ వెనుక వివిధ పాఠ్యాంశాలు వుండాలని, అలా వుంటే ప్రతి విద్యార్థి ఒక స్థాయి వద్ద తన అధ్యయనాన్ని వదిలివేసి, ముందు కావలసిన శిక్షణకు గాని, లేక ఉద్యోగములో చేరిపోవుటకుగాని అవకాశంవుంటుందని శ్రీ రావుగారు విద్యామంత్రుల సదస్సులో చెప్పారు.

చదువు ప్రారంభంనుండి ఏడవ సంవత్సరం వద్ద, పదవ సంవత్సరంవద్ద, 11వ సంవత్సరం వద్ద, 15 వ సంవత్సరంవద్ద ఆ ముగింపు దశలు వుండాలని, అటువంటి ప్రతి దశకు పలురకాల పాఠ్యాంశాలు కూడా అనుబంధింపబడాలని శ్రీ రావుగారు స్పష్టీకరించారు.

శ్రీ రావుగారు యింకా యిలా చెప్పారు: "మొదటి విద్యాదశ తరువాత వ్యవసాయంలోను, వృత్తి విద్యలలోను, శిక్షణావకాశాలు కల్పించాలి. రెండవ దశలో వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం, సాంకేతిక విద్య పరిపాలన, ఉపాధ్యాయ వృత్తులకు సంబంధించిన డిప్లొమా కోర్సులు ప్రవేశ పెట్టాలి. వృద్ధి పొందుతున్న దేశ ఆర్థిక వ్యవస్థకు వృత్తి విద్యలు అవసరం.

"మూడవ దశలో వ్యవసాయంలోను, వైద్యంలోను, ఇంజనీరింగు, వైద్యంలోను ఉపాధ్యాయవృత్తి వాణిజ్యం, ఇతరశాస్త్రాలు, హ్యూమానిటీస్‌లో పట్టభద్రుల స్థాయిలో వృత్తి విద్యలు ఏర్పాటుచేయాలి.

"నాల్గవ దశలో పట్టభద్రులకు వివిధ శాఖలలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులను ప్రవేశ పెట్టాలి" అన్నారు.

వైవృత్తులను వెంటనే యావత్తు దేశంలోను తొందరపడి ప్రవేశ పెట్టరాదని, స్థానిక అవసరాలను పరిగణనలోకి తీసుకొని మాత్రమే ఆయా ప్రాంతాలలో ఆయా వృత్తులను ప్రవేశ పెట్టాలని ఆయన స్పష్టీకరించారు.

దేశాభివృద్ధిని దృష్టిలో వుంచుకుని, ఆయా పరిస్థితులకు అనుగుణంగా, చదువు పూర్తి దశలను ప్రవేశ పెట్టాలని ఆయనచెప్పారు.

మూడవ ప్రణాళికలో కేటాయించిన రూ 560 కోట్లతో పోల్చినపుడు నాల్గవ ప్రణాళికలో రూ 1400 కోట్లు కేటాయింపు జరిగిందనీ, కాని ప్రతి ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాసంస్థల నిర్వహణకు ఖర్చు పెడుతున్న డబ్బుకాక, రు. 2000 కోట్లు ఖర్చు అవుతుందని శ్రీ రావు చెప్పారు.

నాల్గవ ప్రణాళికా కాలంలో మొత్తం అన్ని ఖర్చులూ కలుపుకుని రు 4300 కోట్లు విద్యకు ఖర్చు కాగలదని ఆయన చెప్పారు.

భారతజాతి పరిణామం సమైక్య సంస్కృతులే భారతదేశ చరిత్ర

భారతదేశంలో విద్యావిధానం మొత్తంగా అభివృద్ధి చెందవలసివుందనీ, చరిత్ర బోధనా సమన్వయం వెంటనే దృష్టిలోకి తీసుకొనవలసి యుందనీ కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా చెప్పారు.

దేశంలో చరిత్ర బోధన చాల చెడుగా వుందని కూడ, పత్రికా విలేకరుల గోష్టిలో శ్రీ చాగ్లా చెప్పారు. యుద్ధాలను గురించీ పోరాటాలనుగురించి మాత్రమే బోధిస్తున్నారు.

"భారత జాతి పరిణామం. భిన్న సంస్కృతులతో కూడిన సమైక్య సంస్కృతే భారత జాతి చరిత్ర అనీ, అట్టి చరిత్రనే బోధించాలనీ శ్రీ చాగా వుద్బోధించారు.

చౌఎన్ లై-నైరేరీ సంయుక్త ప్రకటన

దార్ ఎస్ సలామ్, జూన్ 8

ఈ నెలాఖరులో అల్జీర్సులో జరిగే ఆసియా, ఆఫ్రికా రాజ్యాల మహాసభను జయప్రద మొనర్చడానికి తాము శక్తివంచన లేని కృషి చేస్తామని ఉద్ఘాటిస్తూ చైనా ప్రధాని చౌ-ఎన్-లై, టాంజానియా అధ్యక్షుడు జూలియస్ నైరేరీ నేడిక్కడ జారీచేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

టాంజానియాలో చౌఎన్‌లై నాలుగు రోజుల పర్యటన ముగిసిన సందర్భంలో ఈ ప్రకటన వెలువడింది.

విదేశీ జోక్యానికి వ్యతిరేకంగా వియత్నామ్ ప్రజలు సాగిస్తున్న వీరోచిత పోరాటానికి ఆ ప్రకటనలో జోహార్లర్పించారు.

డొమినికన్‌లో విదేశీ జోక్యాన్ని కూడా ఆ ప్రకటనలో ఖండించారు.

ఇంకా వలస పాలనలో మ్రగ్గుతున్న ఆఫ్రికన్ ప్రజల విముక్తి పోరాటానికి పూర్తి తోడ్పాటును అందజేయగలమని ఆ ప్రకటనలో వాగ్దానం చేశారు.

కాంగో త్వరలో వాస్తవమైన స్వాతంత్ర్యం పొందగలదన్న ఆశాభావాన్ని ఆ ప్రకటనలో వెల్లడించారు.

అణ్వాస్త్రాలపై సమగ్రమైన నిషేధం విధించి, అణ్వాస్త్రాలన్నింటిని పూర్తిగా నాశనం చేసివేసే విషయం చర్చించడానికి అన్నిదేశాల శిఖరాగ్ర సభ జరగాలని ఆ ప్రకటనలో సూచించారు.

ఇందుకు ప్రాతిపదికగా, అణు రాజ్యాలు, త్వరలో అణురాజ్యాలు కానున్న దేశాలు, తాము అణ్వాస్త్రాలను ప్రయోగించబోమని వాగ్దానం చేయాలని అందులో ప్రతిపాదించారు.

సామ్రాజ్యవాదుల దురాక్రమణ, యుద్ధ సన్నాహాలను భగ్నం చేయడానికి తమ రెండు దేశాలు ఇతర రాజ్యాలతో కలిసి గట్టిగా కృషి చేస్తాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

త్రిపుర సరిహద్దులో భారీయెత్తున పాక్ సైనిక కేంద్రీకరణ

త్రిపుర ముఖ్యమంత్రిప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 7

త్రిపుర, తూర్పు పాకిస్తాన్‌ల మధ్య ఉన్న ఉమ్మడి భూభాగం 576 మైళ్ళ పొడవు పర్యంతమూ పాకిస్తాన్ భారీఎత్తున తన సైనిక దళాలను కేంద్రీకరించి ఉన్నదని త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ యస్. ఎల్. సింగ్ నేడిక్కడ చెప్పారు.

తాను ప్రధానమంత్రి, హోం మంత్రులతో మాట్లాడే సందర్భంలో ఈ విషయాన్ని వారి దృష్టికి తెచ్చానని ఆయన తెలిపారు.

తూర్పు పాకిస్తాన్ నుండి త్రిపురలోని కాందిశీకుల రాక ఇప్పటికే కొనసాగుతూనే వున్నదని ఆయన అన్నారు.

గతమాసంలో రోజుకు సగటున 35 కుటుంబాలు ఈ విధంగా వలస వచ్చాయని ఆయన చెప్పారు.

ఆఫ్రికా ఐక్యత ప్రాధాన్యం

చైనా ప్రధాని విందులో నైరేరీ ప్రసంగం

దారుస్సలాం, జూన్ 7

25 కోట్లమంది ఆఫ్రికా ఖండవాసుల సమైక్యత ఒక్కటే తమ ప్రాంతంలో సామ్రాజ్యవాదుల కుట్రలకూ, కుహకాలకూ సరైన సమాధానం అని టాంజానియా రిపబ్లిక్ అధ్యక్షుడు జూలియస్ నైరేరీ యీ రోజు రాత్రి చైనా ప్రధాని చౌఎన్‌లై యేర్పాటుచేసిన ఒక విందులో చెప్పారు.

అనైక్యత అనేదే ఆఫ్రికాఖండ ప్రజల బలహీనత, సమైక్య ఆఫ్రికా ఇతరులచేతిలో ఆటవస్తువుకాబోదు. వలస నయావలస విధానాలపై మేము జరిపే పోరాటానికి యే దేశం నుండి సహాయం లభించినా కృతజ్ఞతతో స్వీకరిస్తాం, చైనాకూ, ఆఫ్రికా దేశాలకూ మధ్య సత్సంబంధాలు యేర్పడకుండా సామ్రాజ్యవాదులు కుట్రలు చేస్తున్నారు. అవి విఫలం అయితీరుతాయి అని ఆయన అన్నారు.

టాంజానియా నాయకులతో తాము జరిపిన సంభాషణల ఆధారంగా రేపు వెలువడనున్న సంయుక్త ప్రకటన ఉభయదేశాల సంబంధాలలో నూతనాధ్యాయానికి నాందికాగలదు, అని చైనా ప్రధాని చెప్పారు.

సూడాన్‌లో మంత్రుల అరెస్టు

సమ్మె ఫలితంగా తిరిగి విడుదల

ఖార్టూమ్, జూన్ 8

జెకోస్లొవేకియాలో తయారైన 18 టన్నుల ఆయుధాలను సూడాన్‌లో పోలీసులు వశపర్చుకొన్న సందర్భంలో ఇద్దరు మంత్రులతో సహా మొత్తం 15 మందిని అరెస్టుచేశారు.

అయితే, ప్రధాన మంత్రి ఖలీఫా ఉత్తర్వులపై ఆ మంత్రు లిద్దరిని విడుదల చేశారు.

పోలీసులు అరెస్టుచేసిన మంత్రులు న్యాయశాఖామంత్రి రషీద్ తహీర్, సమాచారశాఖ తాత్కాలికమంత్రి మహ్మద్ జుగారీ. వీ రిద్దరిని గత శుక్రవారంనాడు అరెస్టు చేశారు.

వెంటనే టెలికమ్యూనికేషన్ల శాఖలో పని చేస్తున్న ఉద్యోగులంతా సమ్మెచేశారు. దానితో సూడాన్‌కు బయట ప్రపంచంతో సంబంధాలు పూర్తిగా బంద్ అయిపోయాయి.

సమ్మె నేటి ఉదయం విరమించబడింది.

దక్షిణవియత్నాంలో పెద్దవంతెనకూల్చివేత

ఉత్తర ప్రాంతంలో అనేక నగరాల మధ్య భూమార్గ రాకపోకలు పూర్తిగా బంద్

సైగాన్‌లో తిరిగి ఉద్రిక్త వాతావరణం

దానంగ్, జూన్ 8

దక్షిణ వియత్నామ్‌లోని కీలకమైన "ఒకటవ రహదారి"పై వంతెన నొకదానిని వియత్‌కాంగ్ గెరిల్లాలు నేడు కూల్చివేశారు.

దక్షిణ వియత్నామ్‌లోని ఉత్తర ప్రాంతంలో గల ప్రధానమైన నగరాలమధ్య భూమార్గ రాకపోకలను గెరిల్లాలు పూర్తిగా ఛేదించివేశారు.

ఇది ఇలా ఉండగా, సైగాన్‌లో కాథలిక్ వర్గాలకు, బౌద్ధమత వర్గాలకు మధ్య తిరిగి ఉద్రిక్తత పెరుగుతున్నది.

బౌద్ధ మతస్థుడైన ప్రధాని డాక్టర్ ఫాన్ హుయ్ క్వాట్‌ను తొలగించాలని కాథలిక్కు మతాధిపతులు ఆందోళన ప్రారంభించారు.

ప్రధాన మంత్రిని బర్తరఫ్ చేయాలని ఆందోళన ప్రారంభించడానికి కాథలిక్‌లు ఒక పథకం రూపొందిస్తున్నారు.

కాథలిక్ యువకులు కత్తులూ, కరాదులూ ధరించి వీధులలో పహరా తిరుగుతున్నారు.

అమెరికా విమానాల దాడులు

ఉత్తర వియత్నామ్‌లోని ఒక విద్యుత్ కేంద్రంపైన, రేవులపైన, రాడార్ కేంద్రాలపైన ఆర్థికంగా ఆయువు పట్టులుగావున్న కేంద్రాలపైన అమెరికా యుద్ధవిమానాలు నేడు అగ్ని వర్షం కురిపించినవి.

అయితే, ఈ విమాన దాడులు ప్రధానంగా ఉత్తర వియత్నామ్‌లోని దక్షిణ ప్రాంతాలపైననే జరుగుతున్నవి.

విమాన విధ్వంసక శతఘ్నులనుంచి తీవ్రమైన కాల్పులను అమెరికా విమానాలు ఎదుర్కొనవలసి వస్తున్నదని సైగాన్‌లో అమెరికన్ వర్గాలవారు ప్రకటించారు.

మున్సిపల్, లోకల్ బోర్డు ఎంప్లాయీస్ యూనియన్ మహాసభ తేదీల మార్పు

విజయవాడ జూన్ 8

ఈ నెల 12, 13 తేదీల్లో గుంటూరులో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ లోకల్ బోర్డు ఎంప్లాయీస్ యూనియన్ మహాసభ అనివార్య కారణాలవల్ల వాయిదా వేస్తున్నామని, పై తేదీలకు మారుగా మహాసభ 19, 20 తేదీల్లో జరుగుతుందని ఆహ్వాన సంఘం ప్రకటించింది.

గుజరాత్ కార్మికవర్గం సార్వత్రిక సమ్మెకు సన్నద్ధం కావాలి

కమ్యూనిస్టు నాయకులు శ్రీ సుబోధ్ మెహతా విజ్ఞప్తి

సూరత్, జూన్ 8

బోనస్ ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా సార్వత్రిక సమ్మెకు గుజరాత్ కార్మికవర్గం సన్నద్ధం కావాలని గుజరాత్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ సుబోధ్ మెహతా నేడు పిలుపిచ్చారు.

నిన్న బొంబాయి [illegible] కార్మికులు విజయవంతంగా సమ్మె జరిపినందుకు శ్రీ మెహతా అభినందించారు.

బొంబాయి కార్మికులు దేశంలోని కార్మిక వర్గానికంతటికీ మార్గదర్శకులుగా మరోమారు నిరూపించుకున్నారని శ్రీ మెహతా తన ప్రకటనలో పేర్కొన్నారు.

కోటీశ్వరుల వత్తిడికి లొంగిపోయే ప్రభుత్వ వైఖరికి నిరసనగా గుజరాత్ కార్మికులు ఇలాంటి సామూహిక చర్యలకు సన్నద్ధం కావాలని శ్రీ మెహతా విజ్ఞప్తి చేశారు.

బోర్గిబా ప్రతినిధితో స్వరణ్ సింగ్ సంభాషణలు

అడ్డిస్ అబాబా, జూన్ 7

భారత విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ యీరోజు ట్యునీషియా అధ్యక్షుడు బోర్గిబా ప్రత్యేకదూత మోంగిస్లిమ్‌తో సంభాషించారు.

ఈ సమావేశం అడ్డిస్ అబాబా విమానాశ్రయంలో జరిగింది. ఈ సంభాషణల్లో ఇథియోపియా విదేశాంగమంత్రి గూడా పాల్గొన్నారు.

శ్రీ స్వరణ్ సింగ్ నైరోబినుండి యీరోజు యిక్కడకు వచ్చారు.

వీరు ముగ్గురు అల్జీరియాలో జరిగే ఆఫ్రో-ఆసియా దేశాల మహాసభ గురించి యిష్టాగోష్టిగా ముప్పావుగంట సేపు మాట్లాడుకున్నారు.

హోంమంత్రుల సమావేశ ఫలితంపట్ల మహారాష్ట్ర హోంమంత్రి తన సంతృప్తిని వెల్లడించారు.

క్యూబాలో అదనంగా 16 లక్షల టన్నుల చెరుకుపంట

కాస్ట్రో ప్రకటన

హవానా, జూన్ 8

క్యూబాలో ఈయేటాది 60,40 000 టన్నుల చెరకు పండింది, గత సంవత్సరంకంటే ఈయేటాది 16 లక్షల టన్నుల చెరకును అదనంగా పండించినట్లు క్యూబా ప్రధాని కాస్ట్రో తన రేడియో ప్రసంగంలో వెల్లడించారు.

క్యూబా పంచదారలో చాలా హెచ్చు భాగాన్ని సోషలిస్టు దేశాలకు ఎగుమతిచేసి, దానికి మారుగా పెట్రోలియమ్ సరుకులు, టిన్నులలో నిల్వచేసిన ఆహార పదార్థాలు, వ్యవసాయ యంత్రపరికరాలు దిగుమతి చేసుకొంటామని కాస్ట్రో వివరించారు.

మంచి పశుగణాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని, ఇప్పటికే ఇటలీకి 2 వేల పశువులను ఎగుమతి చేశామని ఆయన అన్నారు.

వడదెబ్బకు నల్గురి మృతి

హజారీబాగ్ జిల్లాలో

హజారీబాగ్, జూన్ 8

క్రిందటి వారంలో బీహార్ రాష్ట్రంలోని హజారీబాగ్ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో వడదెబ్బవల్ల నలుగురు వ్యక్తులు మరణించినట్లు నేడిక్కడ అధికారయుతంగా ప్రకటన వెలువడింది.

ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రత 110 డిగ్రీల పారన్‌హీటు డిగ్రీలు ఉన్నది. గత 10 సంవత్సరాలకాలంలో ఇంతఉష్ణోగ్రత ఎన్నడూ రాలేదు.

అత్యుష్ణోగ్రతవల్ల ఖరీఫ్ పంట బాగా దెబ్బ తిన్నదని, మొక్కజొన్న మొదలైన పైర్లకు విత్తనాలు చల్లటం సాధ్యం కావటంలేదని అధికారులు చెప్పుతున్నారు.

మూడు మాసాల్లో మరో రోదసీనౌక ప్రయోగం

అమెరికా సమాచారశాఖ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 7

నిన్నరాత్రితో పూర్తిఅయిన జెమిని 4 వంటి మరో ప్రయోగం, మరి మూడు మాసాల్లో సంభవమని నేడిక్కడ అమెరికా సమాచారశాఖవారు ప్రకటించారు.

ఈసారి జరిగే ప్రయోగం ఒక వారం రోజులపాటు కొనసాగుతుంది. రోదసీ యాత్రికులు తమ నౌకను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టేటందుకు వినియోగపడే రాకెట్‌ను వెంటాడి పట్టుకోడానికి ప్రయత్నించుతారు.

(ఇలాంటి ప్రయత్నాన్నే జెమినీ - 4 యాత్రికులు చేసి విఫలమైన విషయం పాఠకులెరిగినదే.)

సంవత్సరాంతంలో యీ పథకక్రమంలో 6 వ ప్రయోగం జరుగుతుంది. ఆప్రయోగంలో పాల్గొనే యాత్రికులు తమ నౌక కంటే ఒక రోజు ముందుగా ప్రయోగించబడిన మరో ఉపగ్రహాన్ని వెంటాడి తమ నౌకను దానితో జత చేసుకొనేటందుకు ప్రయత్నించుతారు అని ఆ ప్రకటనలో తెలియజేశారు.

పశ్చిమ రాజ్యాలపట్ల రాజాజీ మోజు

నెల్లూరు సభలో ప్రసంగం

నెల్లూరు, జూన్ 7

పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ తన యిరుగుపొరుగు రాజ్యాలను మంచి చేసుకొని ఎదిమంది మిత్రుల్ని కూడగట్టు కుంటున్నాడు. భారత ప్రభుత్వ మేమో తన మిత్రుల్ని శత్రువులుగా చేసుకుంటున్నది. అని శ్రీ రాజగోపాలాచారి నిన్నయిక్కడ స్వతంత్రపార్టీ సదస్సు సందర్భంగా యేర్పాటైన ఒక బహిరంగ సభలో చెప్పారు.

ఈ పరిస్థితి అంతా చూచి నాకు అహింసా విధానంపైన నమ్మకం నశిస్తూవుంది. దేశరక్షణకు హింసాయుత విధానాన్ని చేపట్టాలని అనిపిస్తున్నది. అయితే నాకు సైన్యం లేదు. అని ఆయన తన విచారాన్ని వ్యక్తం చేశారు.

"మనం 17 సంవత్సరాలక్రితం ఈ దేశాన్ని కాంగ్రెస్ కబంధ హస్తాలకు అప్పగించాం, అలనాడు రామలక్ష్మణులు ఆ కబంధుణ్ణి హతమార్చారు. ఈనాడు యీ అభినవ కబంధునికి కైవల్యప్రాప్తి కలిగించాల్సిన బాధ్యత దేశప్రజలదే."

"కాంగ్రెస్, దేశాన్ని పీల్చి పిప్పిచేస్తూ, దేశ సంపద యావత్తును భుక్తం కావించుకుంటూ అదే సోషలిజం అని చెబుతున్నది.

"కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా అప్రతిష్టపాలైపోయింది, వచ్చే సాధారణ ఎన్నికలలో దానిని సమూలంగా ఓడించివేయాలి" అని ఆయన ప్రజలకు హితవు చెప్పారు.

ఆంధ్రదేశం గనుక కాంగ్రెస్‌ను ఓడిస్తే మనం పదిసార్లు కాశీయాత్రచేసినంతపుణ్యం.'

"ఈ ప్రభుత్వం బ్రిటిషు వాళ్లకంటే అధ్వాన్నంగా తయారైంది. ప్రభుత్వం మన దేశాన్ని చైనాకు కట్టబెట్ట జూస్తున్నది" అని ఆయన అన్నారు.

"ఈ ప్రభుత్వం తన చర్యలద్వారా శత్రువులకే తోడ్పడుతూవుంది. లేకపోతే వియత్నాంలో అమెరికా విమాన దాడులను ఖండించడంలో అర్థం ఏముంది? ఇది చైనాను సమర్థించడం కాదా" అని ఆయన ప్రశ్నించారు.

"పాకిస్తాన్‌తో సఖ్యత చేసుకోలేని ప్రభుత్వం యీ దేశాన్ని పాలించలేదు. మనం అమెరికా బ్రిటన్‌లతో సఖ్యతచేసుకోవాలి తద్వారా పాకిస్తాన్‌ను చైనానూ ఓడించగలుగుతాం.

"బ్రిటిష్ ప్రభుత్వం మన దేశాన్ని రక్షించేటందుకు సాలీనా 60 కోట్లు మాత్రం ఖర్చు చేసేది. ఈ ప్రభుత్వం యేటా రు 500 కోట్లు ఖర్చుచేస్తూ వుంది. అయినా ఫలితం శూన్యం. ఈ ప్రభుత్వంలో అన్ని స్థాయిలలోనూ లంచగొండితనం జీర్ణించిపోయింది. ఈ పైశాచిక ప్రభుత్వాన్ని తొలగించాలి." అని ఆయన చెప్పారు.

"ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని పారద్రోలడమే దేశ భక్తి అయింది. ఈనాడు కాంగ్రెసును పెళ్లగొట్టడమే దేశ భక్తి."అని ఆయన చెప్పారు.

సభకు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ దండేకర్ సభలో ప్రసంగించారు.

మాజీ కాంగో అధ్యక్షునికి మరణశిక్ష

బ్రజవిల్లీ జూన్ 8

మాజీ కాంగో (బ్రజవిల్లి) అధ్యక్షుడు అబ్బీ ఫుల్‌బర్టు యూలోకి, ఆయన పరోక్షంలో మరణశిక్ష విధింపబడింది.

ఇటీవల బ్రజవిల్లీలో గృహనిర్బంధంనుంచి తప్పించుకొని ఆయన లియోపాల్డ్‌విల్లి పారిపోయారు.

ఉ. వియత్నాంలో అమెరికా జోక్యానికి ఖండన

జకోస్లొవేకియా, యుగోస్లోవియా అధ్యక్షుల ప్రకటన

ప్రేగ్, జూన్ 8

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో, జకోస్లోవేకియా అధ్యక్షుడు ఆంటోనిన్ నోవోట్నీలు వియత్నాంలో అమెరికా జోక్యాన్ని ఖండిస్తూ ఒక సంయుక్త ప్రకటన జారీచేశారు.

జకోస్లోవేకియా పర్యటన అనంతరం, టిటో తూర్పు జర్మనీ వెళ్ళే సందర్భంలో ఈ సంయుక్త ప్రకటన చేశారు.

వియత్నాంలో అమెరికా జరుపుతున్న దురాక్రమణ చర్యలు ప్రపంచ శాంతికి ప్రమాదకరమనీ, ఆగ్నేయాసియా పరిస్థితిని ఉద్రిక్త పరుస్తున్నాయనీ ఆ ప్రకటనలో తెలియజేశారు.

వియత్నాం పరిస్థితి ప్రమాదకరం

స్వరణ్‌సింగ్ ప్రకటన

అడిస్‌అబాబా, జూన్ 8

వియత్నాం పరిస్థితి ప్రమాదకరంగా వుందని అది ఉపద్రవానికి దారితీయవచ్చునని భారత విదేశాంగశాఖ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడిక్కడ అన్నారు. వియత్నాం సమస్యను అల్జీర్సులో జరిగే ఆసియా - ఆఫ్రికా మహాసభ చర్చించక తప్పదని అన్నారు.

జూన్ 29 నుండి జరిగే అల్జీర్సు మహాసభ, ఆసియా- ఆఫ్రికా సంఘీభావానికి తోడ్పడుతుందని, హైలీ సెలాసీ అన్నారని, ఆ అభిప్రాయమే తనకు గలదని అన్నారు.

భారత - చైనాలమధ్య, ఇథియోపియా సోమాలీల మధ్యగలటువంటి ద్విపక్ష సమస్యలను మహాసభ ముందుకు తేరాదని ఉభయులమధ్య అంగీకారం కుదిరిందని అన్నారు.

హైదరాబాద్ కార్పొరేషన్ ఉద్యోగుల సమ్మె నోటీసు

హైదరాబాద్, జూన్ 8

కార్పొరేషన్ అధికార్లకు ఉద్యోగుల యూనియన్‌కు 1960 లో కుదిరిన ఒప్పందాన్ని అమలుజరపనందున తమ కోర్కెల సాధనకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ సమ్మె నోటీసు యిచ్చింది

15 రోజులలోగా తమ కోర్కెల పరిష్కారానికి కార్పొరేషన్ అధికార్లు పూనుకోకపోతే కార్మికులు సమ్మె చేయక తప్పదని అందుకు పూర్తి బాధ్యత అధికార్లదేనని యూనియన్ అధ్యక్షుడు శ్రీ దేవరాజ్ నేడొక ప్రకటనలో తెలిపారు.

ఉద్యోగులకు గ్రేడ్లు నిర్ణయించటం, జీతాలను తిరిగి నిర్ణయించటం, ఉద్యోగులందరికి సత్వరమే యూనిఫారాలు సప్లయి చేయటం, కొంతమందికి సీజనల్ డ్రస్సులు యివ్వటం - ఇవి కార్మికులు వెలిబుచ్చుతున్న కోర్కెలని ఆయన అన్నారు. (వి. వి.)

ఫ్రాన్స్ అధ్యక్షపదవికి కమ్యూనిస్టుపార్టీపోటీ

కమ్యూనిస్టేతర, అభివృద్ధి నిరోధక ఐక్యసంఘటనకై సోషలిస్టుల యత్నం

పారిస్, జూన్ 9

వచ్చే అధ్యక్ష ఎన్నికలలో ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ తన అభ్యర్థిని నిలబెడుతుందని, పార్టీ అగ్రనాయకులొకరు నిన్న తెలిపారు.

కమ్యూనిస్టేతర వామపక్ష శక్తులతోనూ, మధ్యమార్గ వాదులతోనూ కలవాలని గత వారంలో సోషలిస్టుపార్టీమహాసభచేసిన నిర్ణయం ఫ్రాన్స్‌లో వ్యక్తి నిరంకుశత్వానికి ఎంతో దోహదంచేసిందని కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ యమ్. ఫ్రాంకాయిస్ బిల్లాక్స్ పార్టీ వారపత్రిక "ఫ్రాన్స్‌నేవెల్లి"లో వ్యాసం వ్రాస్తూ పేర్కొన్నారు.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన సోషలిస్టు పార్టీ అభ్యర్థి గ్యాస్టన్ డిఫెర్రి మరో రూపంలో అభివృద్ధి నిరోధక పెత్తనం కొనసాగించే మార్గాన్ని అనుసరించుచున్నారని ఆయన విమర్శించారు. ఈ మార్గాన్ని బూర్జువావర్గంలో కొంతమంది మాత్రమే కోరుతారని ఆయన తెలిపారు.

సోషలిస్టు పార్టీ వైఖరిని మనం ఖండిస్తున్నాం. డిగోల్ అధికారంలో వుండటం గాని, పాత అభివృద్ధి నిరోధక ఐక్యసంఘటన అధికారం గాని కొనసాగటం వాంఛనీయం కాని నేటిస్థితిలో. అధ్యక్షపదవికి కమ్యూనిస్టు పార్టీ తన అభ్యర్థిని పోటీ పెడుతుందని ఆయన వ్రాశారు.

విజయవాడ రామకృష్ణ సమితి టీచర్ల తొలగింపు

విజయవాడ, జూన్ 5

విజయవాడలో గత సంవత్సరం జూలై నెలలో శ్రీ రామకృష్ణ సమితివారిచే స్థాపించబడిన శ్రీ వివేకానంద సెంటినరీ పాఠశాలలో పాధ్యాయులనందరినీ వేసంగెలవుల కారణంగా పాఠశాల మూయుకోజాన, తొలగించుచూ ఉత్తర్వు చేశారని తెలుస్తున్నది. ఈపాఠశాలలో 1 నుండి 6 తరగతుల వరకు విద్య నేర్పారు. ఇది ఇంకా ప్రభుత్వం వారిచే గుర్తింపు బడలేదు. సంవత్సరం పాటుపూ పనిచేసిన తమను సెలవుల ముందురోజే వేయడం అన్యాయమనీ, తిరిగి పనిలో చేర్చుకోవాలనీ వారు కోరుతున్నారు.

భారతదేశంలో తయారు కాబడిన స్త్రీలు ఉపయోగించే కుటుంబ నియంత్రణ పరికరం ఉపయోగకరమైనదనీ, ఎట్టి అపాయము కలుగచేయదనీ [illegible] డా॥ రంజిత్ రాయ్ చౌదరీ తెలియచేస్తున్నారు. అవసరం లేదనుకుంటే దీనిని తీసివేయవచ్చునవికూడా ఆయన తెలియచేస్తున్నారు శ్రీ రాయ్ చండీఘర్‌లోని పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య పరిశోధనా సంస్థలో పార్మకాలజీ శాఖాధిపతి.

జూన్ 22 నుండి జూలై 22

విశాలాంధ్ర మాసోత్సవం

మే 24 నుండి 28 వరకు ఘంటసాలలో జరిగిన ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి 'విశాలాంధ్ర' సర్క్యులేషన్ పెంచడానికి పార్టీ యూనిట్లు ప్రత్యేక కృషి జరిపే నిమిత్తం జూన్ 22 నుండి జూలై 22 వరకు ఒక మాసోత్సవం జరపాలని నిర్ణయించింది.

ఆ సమావేశంలో యీ సర్క్యులేషన్ పెంచడానికి చాలా సూచనలు చేయబడ్డాయి. ఆ సూచనల నాధారం చేసుకుని సర్క్యులేషన్ పెంచడం ద్వారా యీ మాసాన్ని విజయవంతం చేయడానికి వెంటనే కృషి ప్రారంభించవలసిందిగా పార్టీ యూనిట్లన్నిటికీ విజ్ఞప్తి చేస్తున్నాం.

ఈ నెలలో సంవత్సర చందాదారులుగా చేరువారికి సోవియట్ పుస్తకాలు బహూకరించబడతాయి. ఎక్కువమంది చందాదారులను చేర్చినవారికి ప్రత్యేక బహుమతులుంటాయి.

- ఈ నెలలో విశాలాంధ్రను వాడవాడలకు తీసుకువెళ్ళాలి.
- పాత చందాలను పునరుద్ధరించాలి.
- కొత్త చందాదారులను చేర్చాలి.
- కొత్త యేజన్సీలను యేర్పాటు చేయాలి.

ఆంధ్రప్రదేశ్‌లో పీడిత ప్రజల పత్రికవాణి విశాలాంధ్రను, ముక్కోటి ఆంధ్ర ప్రజలకు వినిపించండి.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి.
హైదరాబాద్.

ప్రాథమిక విద్యాయడల అధికారుల నిర్లక్ష్యం

ఏలూరులో దారుణమైన పరిస్థితి

ఏలూరు, జూన్ 9

ఏలూరులో ప్రాథమికవిద్యయెడల అధికారులు చూపుతున్న నిర్లక్ష్యాన్ని నిశితంగా విమర్శించుచూ, రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ సంకు అప్పారావు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

ఏలూరు జనాభా లక్ష ఎనిమిది వేలు. ఇందులో 15000 లకుపైగా బాలబాలికలు ప్రాథమికవిద్యనభ్యసిస్తున్నారు. ఈ బాలబాలికలపాఠశాలల పరిస్థితి గమనిస్తే కాంగ్రెసు ప్రభుత్వ విద్యాధికారుల, మునిసిపల్ అధికారుల చేతగానితనం నిర్లక్ష్యం అర్థమవుతుంది. ఈ బాలబాలికలను హింసించేపద్ధతి చూస్తూంటే వీరిపై ఎట్టిచర్యలు తీసుకోవాలో ప్రజలే సూచించాల్సి వుంటుంది.

ఒక్క ఉదాహరణ: అశోకా నగర్‌లో అశోకవర్ధన స్పెషలు మున్సిపలు సీనియర్ బేసిక్ స్కూలు ఉన్నది. ఇందులో 8 తరగతులు, పదకొండు సెక్షనులుగా పనిచేస్తున్నవి 450 మంది బాల బాలికలు. 12 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ పాఠశాలలో మా అబ్బాయిని మూడవ తరగతిలో చేర్చాలని వెళ్లి చూచాను. ఈ పాఠశాల ఆవరణ అంతా పందిర్లతో యున్నది 150 మంది మాత్రం పట్టే పాక ఒకటి ఉన్నది వర్షం వస్తే యిందులోనైనా పిల్లలు కూర్చోటానికి గానీ, నిలుచోటానికిగానీ ఆస్కారంలేదు. ఇప్పుడు 450 మంది పిల్లలు పందిర్లలో కూర్చొని ఎట్లా విద్య నేర్చుకుంటారు? ఈ నెల 8 వ తేదీ బడి తెరుస్తారు, పిల్లలకు కూర్చోటానికి బెంచీలు లేవు. వర్షం వస్తే పిల్లలు యిండ్లకు పోవాలి. వర్షాలు లేకుంటె ఈ వేడికి ఆ పందిర్లలో పిల్లలు కూర్చుంటె జబ్బుచేస్తుంది పిల్లలకు మంచినీరు కూడా పోయించటంలేదు. 450 మంది విద్యార్థులలో 200 మంది బాలికలు వీరికిగానీ, బాలురకు గానీ మరుగుదొడ్లు లేవు. పిల్లలకు కూర్చొనడానికి బెంచీలు లేవు సరిగదా విద్య బోధించటానికి నల్లబల్లలు కూడా లేవు. మనం ఈ ఒక్క స్కూలు తీసుకుంటె దీని పరిస్థితి యిది.

మునిసిపాలిటీలో ఈ ప్రాథమిక పాఠశాలల్లో చదువుకునే బాలబాలికలకు భవనాలు నిర్మించటానికి, బెంచీలు వగయిరాకొనటానికి తగిన డబ్బు లేదేమో చూద్దాం. ప్రాథమిక పాఠశాలల బిల్డింగులకు తప్ప యింక దేనికీ ఉపయోగించకూడని డబ్బు యీ మునిసిపాలిటీలో రు. 45,000/- నిలవ ఉన్నాయి. డబ్బు నిలవయున్నా లేకపోయినా భావి భారత పౌరులైన యీ బాలబాలికలపట్ల అధికారుల యొక్క, కాంగ్రెసు ప్రభుత్వం యొక్క శ్రద్ధ ఈ విధంగా వున్నది. చిన్నబిడ్డలు విద్యావసతులు కనీసం కూర్చోటానికి బెంచీలు, నిల్చోటానికి పాకలులేక పందిరిలో ఈ విధంగా అల్లాడుతుంటె మునిసిపల్ ఆఫీసులలో వేలకువేలు ఖర్చుపెట్టి, సీలింగుఫాన్సు (ఎలక్ట్రికల్ పంకాలు) వేయించుకుంటున్నారు. ఈ అధికారులను వీరిని నడిపే ప్రభుత్వాన్ని ఏమి చేయాలి? ఏమనాలి?

ఈ ఒక్క పాఠశాల పరిస్థితే కాదు, ఏలూరు పట్టణంలో చాల పాఠశాలల స్థితియిదే దయనీయ స్థితిలో నున్నది. అన్నింటిని గురించి వ్రాయలేము ఉదాహరణకు [illegible] వీధిలో గోపాలస్వామి [illegible] ఒక పాఠశాల ఉంది. దీనిలో 5 గురు టీచర్లకు తగిన వసతి వున్నది. ఈ పాఠశాలలో మరి రెండు పాఠశాలలు కలిపారు. ఒకే ఆవరణలో ముగ్గురు ప్రధానోపాధ్యాయులతో మూడు పాఠశాలలు నడుపుతున్నారు. వీనిలో 16 మంది టీచర్లు పనిచేస్తున్నారు. ఈ స్థితిలో ఈ పాఠశాలలోని దుర్భరవ పరిస్థితి పాఠకులే ఊహించుకోవాలి.

జనం ఎక్కువగా గుమిగూడి నివసించే గాంధీనగర్ ఏరియాలోని, [illegible], నవయుగ, పవరుపేట స్పెషలు స్కూళ్ళు పరిస్థితి యింతకంటె అధ్వాన్నంగా ఉన్నది. వివరాలను యిక్కడ వ్రాయటం సాధ్యంకాదు.

ఏలూరు పట్టణంలో ప్రాథమికపాఠశాలలను ఈ పరిస్థితిలో వుంచిన అధికారులను ప్రభుత్వం శిక్షించేలాగు పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు తమకున్న అన్ని అవకాశాలను ఉపయోగించాలి.

ఏలూరు పట్టణంలోని పౌరులు కూడా కదిలి పరిస్థితులు మార్పించుటకు తగిన ఆందోళన చేసి తమ పిల్లల భవిష్యత్తుకు, విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నాను.

కైరోలో శ్రీ శాస్త్రి

(1 వ పేజీ తరువాయి)

పునరుద్ధరించుకొనేందుకై తాను 24 గంటలపాటు కైరోలో ఉండగలనని శ్రీ శాస్త్రి చెప్పారు. ఆఫ్రోఆసియా మహాసభను గురించి, అంతర్జాతీయ పరిస్థితి గురించి తాను వీరితో చర్చలు జరిపి పరస్పరం అభిప్రాయాలను తెలుసుకోగలమన్నారు.

"అధ్యక్షుడు నాజర్‌తో నేను జరిపే సంప్రదింపులు ఉపయోగకరమైనవిగా ఉండగలవని నేను విశ్వసిస్తున్నాను.

కొన్ని ఆసియా - ఆఫ్రికా దేశాలలో ఇటీవలి సంఘటనల దృష్ట్యా ఈ సంభాషణలు ప్రధానమైనవిగా వుండగలవని నేను భావిస్తున్నాను" అని అన్నారు.

శ్రీ శాస్త్రి పర్యటన వివరాలు

ప్రధాని శాస్త్రి కైరోలో 24 గంటలపాటు గడుపుతారు. అక్కడనుంచి ఈ నెల 10 వ తేదీన అట్టావా చేరతారు, నాలుగు రోజులపాటు కెనడాలో అధికార పర్యటన జరుపుతారు. ఈ నెల 17 వ తేదీ లండన్‌లో ప్రారంభమయ్యే కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో పాల్గొనడానికి 15 వ తేదీకి లండన్ చేరతారు.

ఆఫ్రో ఆసియా మహాసభ ప్రారంభమయ్యే సమయానికి అల్జీరియా చేరతారు.

[illegible]

శ్రీ గిరిజా గైడ్సు

(అన్ని సబ్జక్టులు)

1.	3 వ తరగతి గైడ్	రు. 1-00
2.	4 వ తరగతి గైడ్	రు. 1-25
3.	5 వ తరగతి గైడ్	రు. 1-65

5 వ తరగతి గైడ్ వ్యవహారములో చేయువారికి ప్రత్యేకము.

నేడే మీరు గైడ్ తీసుకోండి!

తిరుమల తిరుపతి దేవస్థానములు
(ప్రింటింగ్ ప్రెస్)

టెండరు నోటీసు

పసలీ నెం. 1375 లో తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రెస్, తిరుపతికి కావలసిన ప్రింటింగ్ సామగ్రి సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు దిగువ సంతకదారు దాఖలుకు 22-6-1965 తేదీనాటికి లేదా ఆలోపుగాని చేరునట్లు కోరబడుచున్నవి. అదే రోజు సాయంత్రం 4 గంటలకు అప్పటికి హాజరయిన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు దాఖ్యుమెంట్లు కొరకు రు. 2/-లు చెల్లించినమీదట సూపరింటెండెంట్ తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రెస్, తిరుపతి వారినుండి పొందవచ్చును. టెండరు దాఖ్యుమెంట్లు పంపుటలో జాప్యము జరుగకుండా పుంపుటకు యం. ఓ. రశీదు అప్లికేషను జతపరచి సూపరింటెండెంట్, తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రెస్, తిరుపతి వారికి పంపవలెను. యం. ఓ., ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతివారికి పంపవలయును.

(సం) వి. నరసింగరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
తిరుపతి 6-6-1965.

టెండరు నోటీసు

దిగువ చెల్లాలా పెదనందిపాడు గ్రామ పంచాయతీకి ఈ దిగువ తెలియజేయబడిన వస్తువులు సప్లయి చేయుటకుగాను తా 16-6-1965 తేదీ ఉదయము 10 గంటలకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. అదేతేదీ ఉదయం గం. 10-30 లకు టెండరుదారుల సమక్షములో తెరువబడును. అవసరమైన వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనగోరుచున్నాము.

అవసరమైన వస్తువులు: 1. అ. ఖానాగల ఆర్. సి. పైపులు, 2. అ. ఖానాగల ఆర్. సి. పైపులు, 1½ అ. ఖానాగల ఆర్. సి. పైపులు, 3 అ. ఖానాగల ఆర్. సి. పైపులు: చెల్లించవలసిన డిపాజిట్టు రు. 25-00.

1965-66 సం॥ స్టేషనరీ సామానులు: చెల్లించవలసిన డిపాజిట్టు రు. 10-00.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గ్రామ పంచాయతీ
పెదనందిపాడు. 5-6-66

తిరుమల తిరుపతి దేవస్థానముల
ప్రింటింగ్ ప్రెస్, తిరుపతి

టెండరు నోటీసు

పసలీ నెం. 1375 లో తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రెస్, తిరుపతికి [illegible] సప్లయిచేయుటకు సీలు వేసిన టెండర్లు దిగువ సంతకదారునికి 22-6-1965 తేదీ సాయంత్రం 3 గంటలకుగాని, లేదా ఆ లోపుగాని చేరునట్లు కోరబడుచున్నవి. అదే రోజు సాయంత్రం 4 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున లేదా వారి అధికారము పొందిన ఏజెంట్లసమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, మరి యితర వివరములు కావలసినవారు సూపరింటెండెంటు, తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రెస్, తిరుపతి వారినుండి పొందవచ్చును.

(సం). వి. నరసింగరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
తిరుపతి, 6-6-1965.

శ్రీ వేంకటేశ్వర వేద, సంస్కృత పాఠశాల
తిరుమల హిల్స్

దిగువ తెలియపర్చబడిన కోర్సులు బోధింపబడును

1. ఏ) యజుర్వేద
   బి) ఋగ్వేద
   సి) సామవేద } 10 సంవత్సరముల కోర్సు
2. ఏ) వైఖానస ఆగమ
   బి) పంచ రాత్ర } 10 సంవత్సరముల కోర్సు
3. దివ్య ప్రబంధము 10 సంవత్సరముల కోర్సు
4. స్పెషల్ సంస్కృతం 10 సంవత్సరముల కోర్సు

పాఠశాలలో చేరుటకు కుతూహలమున్న విద్యార్థులు 12 సంవత్సరములలోపు వయస్సు కల్గియుండి, 5వ తరగతి వరకు చదివి వుండవలయును. వేద, ఆగమ కోర్సులలో చేరబోవువారు పంచరాత్ర, మరియు దివ్య ప్రబంధకోర్సులకు ఉపనయన సంస్కారము, పంచసంస్కారము పొందివుండవలెను.

పాఠశాల హాస్టలు కల్గివున్నది. దానిలో విద్యార్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయములు సమకూర్చబడును.

విద్యార్థులు తమ దరఖాస్తులతోపాటు రావలసిన సర్టిఫికేటులు జతపరచి పంపవలయును. అట్లు రావలసిన సర్టిఫికేట్లు జతపరచి పంపనివారికి ఉచిత వసతి సౌకర్యములు కల్పించబడవు.

దరఖాస్తు ఫారములకు 15 పైసల పోస్టలు స్టాంపులతో ప్రిన్సిపాల్, శ్రీ వేంకటేశ్వర వేద పాఠశాల, తిరుమల వారికి వ్రాసి పొందవచ్చును. దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ 15-6-1965.

తిరుపతి, } వి. నరసింగరావు,
6-6-1965. } ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

తిరుమల - తిరుపతి దేవస్థానములు కాలేజీలు,
తిరుపతి

తిరుమల - తిరుపతి దేవస్థానముల కాలేజీ లన్ని 24-6-1965 తేదీన తిరిగి తెరువబడును. దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ 15-6-1965. దిగువ తెలియపర్చబడిన తిరుపతిలోని టి. టి. దేవస్థానముల కాలేజీలలో ప్రవేశమునకు ప్రాస్పెక్టస్ దరఖాస్తు ఫారములకు 0-50 పైసలకు క్రాసుచేయబడిన పోస్టల్ ఆర్డరు ప్రిన్సిపాల్ పేరుతో తీసుకొని ఆయా కాలేజీల ప్రిన్సిపాల్సుకు దరఖాస్తుతోపాటు పంపి పొందవచ్చును. మనీ ఆర్డర్లు అంగీకరించబడవు. దరఖాస్తు ఫారములు, స్వంత చిరునామా కల్గిన, సరిపడ స్టాంపులు (0-25 పైసలు) అంటించిన 9″×4″ కవరు పంపి పొందవచ్చును.

కోర్సులు:

యస్. వి. ఆర్ట్సు కాలేజీ:	ప్రి యూనివర్సిటీ; బి. ఏ., మరియు బి. యస్. సి. (జనరల్) మరియు బి. కామ్.
శ్రీ పద్మావతి స్త్రీల కళాశాల:	ప్రి యూనివర్సిటీ; బి. ఏ. మరియు బి. యస్. సి. (జనరల్) బి. యస్. సి. (స్పెషల్) మెయిన్‌గా హోమ్‌సైన్సు కలిగి వుండును.
యస్. వి. సంగీత మరియు నాట్య కళాశాల:	1. సంగీత ప్రవీణ (2 సంవత్సరములు.) సంగీత విశారద పరీక్ష ప్యాసైనవారికి. 2. సంగీత విశారద, నాట్య విశారద, మరియు విద్వా విశారద కోర్సు (3 సంవత్సరములు.) 3. B. Mus డిగ్రీ (3 సంవత్సరములు).
యస్. వి. ఓరియంటల్ కాలేజి;	సంస్కృతములో శిరోమణి కోర్సు. తెలుగు మరియు హిందీలో సంస్కృతం ఉపభాగమైయున్న 2 - B విద్వాన్ కోర్సులు. మరియు సంస్కృతము, తెలుగులో 2 - A విద్వాన్ కోర్సు.

యస్. వి. యూనివర్సిటీ నిబంధనల ప్రకారము కాలేజీకోర్సులకు అర్హులైన అభ్యర్థులు మాత్రమే. యస్. వి. ఓరియంటల్ కళాశాలలోని పై కోర్సులు చదువుటకు అర్హులు. ఓరియంటల్ కళాశాలలో సంస్కృతము, తెలుగు లేక హిందీ కోర్సులలో ప్రవేశమునకు యస్. యస్. యల్. సి., పరీక్షలో సంస్కృతము, తెలుగు లేక హిందీ చదివి వుండవలెను, ఓ. యస్. యస్. యల్. సి. పరీక్ష ప్యాసైన వారు, లేదా సంస్కృతములో [illegible] ప్రవేశ పరీక్షలో ప్యాసైనవారు మాత్రమే సంస్కృతములోని కోర్సులలో ప్రవేశమునకు అర్హులు.

ఆయా కాలేజీలలోని అవసరమైన ఇతర వివరములు ఆయా కాలేజీల ప్రాస్పెక్టసులలో లభ్యమగును.

యస్. వి. ఆర్ట్సు కాలేజీలో పార్టు II ప్రకారము సంస్కృతము లేదా ఓరియంటల్ కల్చర్ చదివిన బి. ఏ. (జనరల్) కోర్సునకు బాలికలు దరఖాస్తు చేయవచ్చును.

పార్టు II ప్రకారము సంస్కృతము లేదా ఓరియంటల్ కల్చర్ చదివిన బి. ఏ. కోర్సులో చేరు విద్యార్థులు [illegible] పరీక్షలో [illegible] ఫీజు కన్సెషన్ [illegible] ఆమోదించబడును.

[illegible] ఫీజు [illegible] వసతి కల్పించబడును.

తిరుపతి, } (సం.) వి. నరసింగరావు,
[illegible] 1965. } ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

యువకులను పెడత్రోవలు పట్టించే శక్తులను ఎదుర్కొని వమ్ముచేయాలి

గుంటూరు పట్టణ యువజనసంఘ నాల్గవ మహాసభలో శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ఉద్బోధ

గుంటూరు, జూన్ 8

నవ సమాజ నిర్మాతలుగా యువకులు అభివృద్ధికర మార్గాన ముందుకు నడువకుండా వారిని పెడత్రోవల పట్టించడానికి నేడు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను అనేక శక్తులు పనిచేస్తున్నాయని ఈ శక్తులను ఎదుర్కొని పోరాడవలసిన అవసరం ఉందని శాసనసభా ప్రతిపక్ష ఉప నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ గుంటూరు పట్టణ యువజన సంఘ నాల్గవ మహాసభలో హెచ్చరించారు.

గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని కార్మిక రైతు యువజనులను సంఘటిత పరచి పఠన కేంద్రాలు, చర్చలు, నాటకాలు, ఇతర కళాత్మక ప్రచారసాధనాల ద్వారా ఆకర్షించి వారిలో క్రమంగా సాంఘిక, రాజకీయ చైతన్యాన్ని కల్పించాలని ఆయన ఉద్బోధించారు.

గుంటూరు పట్టణ 4 వ యువజన మహాసభ శ్రీ తీగల నరసింహారావుగారి అధ్యక్షతన ఈ నెల 4 వ తేదీన జరిగింది.

మహాసభను రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నాయకులు, అసెంబ్లీ ప్రతిపక్ష ఉపనాయకులు అయిన శ్రీ వేములపల్లి శ్రీకృష్ణగారు ప్రారంభించారు.

ఆయన ఇలా అన్నారు.

"యువజనసంఘ ఆశయాలలో ఒకటైన స్వాతంత్ర్యం అనే లక్ష్యం చాలవరకు సాధించబడింది. 120 కోట్లమంది వలసప్రజలలో 4 కోట్ల ప్రజలు మాత్రమే వలసపాలనలో వున్నారు. అయితే వివిధ స్థాయిలలో ఆ స్వాతంత్ర్యం అభ్యుదయంవైపు పురోగమిస్తున్నది. ఆ 4 కోట్లమంది ప్రజలు కూడ విముక్తి అయ్యేదశ వచ్చింది. కాని వారిని విముక్తికాకుండా చేయటానికి క్రొత్తగా విముక్తి అయిన దేశాలలో పురోగమనాన్ని సామ్రాజ్యవాదం అడ్డుకొని పోరాడుతున్నది. వియత్నాం దీనికొక ఉదాహరణ. అలానే వియత్నాం కూడా. అన్ని విముక్తి ఉద్యమాలలోను యువకులు మొదటిశ్రేణిలో నిలబడ్డారు. వారి పాత్ర గణనీయం. వియత్నాం విముక్తికి సిద్ధంగా యున్నది. వియత్నాంకి సోవియట్ రక్షణ పటిష్ఠం అయినది. దక్షిణ వియత్నాం విముక్తి ప్రాంతం నానాటికి మూడింతలు పెరిగినది. ఉత్తర వియత్నాంపై విమాన దాడులు చేసే దశ ఇక లేదు. అక్కడ సైన్యాన్నయినా అమెరికా పంపాలి, లేదా రాకెట్లనైనా పంపాలి. ఏం చెయ్యాలనేదే వారు పునరాలోచించు కొంటున్నారు.

వియత్నాం సౌహార్ద ఉద్యమాన్ని నిర్మించటం నేటి యువజన సంఘాల బాధ్యత.

భారత తటస్థ విదేశాంగ విధానాన్ని దెబ్బ కొట్టటానికి అమెరికన్ సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నారు. పంచవర్ష ప్రణాళికలకు సహాయాన్ని ఆపుతామని బెదిరిస్తున్నారు. వారికి దేశంలో అభివృద్ధి నిరోధకుల తోడ్పాటు వుంది. సామ్రాజ్యవాదులు వియత్నాంలో చేసే దుర్మార్గాలను స్వతంత్రపార్టీ మున్నగు అభివృద్ధి నిరోధక పార్టీలు బలపరుస్తున్నాయి. వారిలాగే భారత ప్రభుత్వంకూడ బలపర్చాలని ఎంతో అవసరమైనచో రష్యా, అమెరికాలతో సమదూరంగా మాత్రమే ఉండాలని వత్తిడి తెస్తున్నారు. వారి కుట్రలను భగ్నం చేసి భారత తటస్థ విదేశాంగ విధానాన్ని బలపర్చి యింకాముందుకు తీసుకొనిపోయే బలమైన ప్రజా ఉద్యమాన్ని యువజన సంఘాలు నిర్మించాలి.

గ్రామీణ పట్టణ ప్రాంతాలలో కార్మిక, రైతు యువకులను సంఘటిత పరచి వారిని పెడత్రోవ పట్టించేందుకు జరిగే యత్నాలను భగ్నపరుస్తు యువజన సంఘం చర్చలు నాటకాలు, యితర కళాత్మక ప్రచార సాధనాల ద్వారా ఆకర్షించి క్రమేణా రాజకీయ చైతన్యాన్ని కలిగించాలి.

గుంటూరు పట్టణంలో యీలాంటి అవకాశాలున్నవి, కనుకనే మీరట్టి కృషిచేస్తారని ఆశిస్తున్నాను."

కార్యదర్శి నివేదిక

కార్యదర్శి శ్రీ యం. వె. మోహనరావు కార్యదర్శి నివేదికను ప్రవేశ పెడుతూ గత మహాసభలో ఎన్నికయిన కమిటీ ఒక టీము గానే నేటికి పనిచేస్తున్నదని తెలిపారు. గత మహాసభనుండి నేటివరకు జనరల్ హాస్పిటల్లో జరుగు అన్యాయాలను, పట్టణ పారిశుధ్య విషయంలోను, ఆర్. టి. సి. బస్‌ల నిర్వహణలోను జరుగు అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రజలదృష్టికి అధికారుల దృష్టికి తీసుకొనివచ్చి కొన్ని ఫలితాలను సాధించగలిగామన్నారు. బ్లాక్ మార్కెట్ నరికట్టుటలోను, దొంగతనంగా బియ్యం ఎగుమతి చేస్తున్న లారీలను పట్టుకొనుటలోను పేరేచర్ల రైల్‌పేట దగ్గర రాత్రిపూట జరుగు మోసాల నరికట్టుటలోను, రైతు సత్యాగ్రహం 40 మంది పాల్గొన్నారని తెలిపారు. శ్రమదానంలో యువకుల పాత్రను కూడ వివరించారు. రాత్రిపాఠశాలలు పెట్టి అక్షరాభ్యాసం కొరకు చేసినకృషి [illegible] కొందరు యువకులను వారిలో పెట్టుటకు చేసినకృషిని వివరించారు. వైజ్ఞానిక దళాలు విడివిడిగా ఏర్పాటుచేసి వాటిద్వారా యువకులను సమీకరించి, మంచి ప్రదర్శనలిప్పించుటలో సీతారామరాజువర్ధంతులు జరిపి [illegible] విధానాన్ని వివరించారు. [illegible]

[illegible]

50 మంది ప్రతినిధుల ఎన్నిక

[illegible] తమ్ముపగాయుండా ప్రతినిధులు, సౌహార్ద్ర ప్రతినిధులను మహాసభకు పంపుటకు ప్రయత్నించాలని నిర్ణయం తీసుకొన్నారు.

తర్వాత క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ జంగాల సీతారామయ్య.
ఉపాధ్యక్షులు: శ్రీ కొమ్మినేని సీతయ్య.
ఉపాధ్యక్షులు: శ్రీ వై. సూర్యనారాయణ.
ప్రధాన కార్యదర్శి: శ్రీ యం. వె. మోహన్‌రావు.
కార్యదర్శులు: శ్రీ తీగల నరసింహారావు. శ్రీ సి. చంద్రం.
కోశాధికారి: శ్రీ ఎం. రఘుపతిరావు.

తీర్మానాలు

స్టేడియంకట్టు వెంటనే ప్రహరీ కట్టించాలని, స్టేడియంకూడ ఏర్పాటు చేయుటకు చురుకుగా చర్యలుతీసికొని త్వరలో నిర్మించాలని.

2. పట్టణంలో ఇండ్లులేని పేదలు ఆక్రమించుకొని నివసిస్తున్న భూములు వారికే న్యాయమైన రేట్లు నిర్ణయించి ఇవ్వాలి.

3. దక్షిణ వియత్నాం నుండి అమెరికన్ సైన్యాలు వైదొలగాలని, ఉత్తరవియత్నాంపై అమెరికన్‌దాడులను ఆపాలని, అందుకు భారత ప్రభుత్వం అమెరికాపై గట్టి వత్తిడి తీసుకొని రావాలని ఈమహాసభ కోరింది.

4. క్రొత్తగా 6 వ తరగతిలోచేరే విద్యార్థుల దగ్గర ప్రయివేటు మేనేజిమెంటులు వసూలు చేస్తున్న అక్రమ విరాళాలను అపుటకు విద్యాధికారులు గట్టిచర్యలు తీసుకోవాలని, గుంటూరులో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య ననుసరించి క్రొత్తగా పాఠశాలలను తెరవాలని, ఉన్న పాఠశాలలలో వసతిగదులు, సెక్షన్సును అధికం చేయాలని మునిసిపల్ కౌన్సిల్‌ను కోరుతూ మహాసభ తీర్మానించింది.

5. గుంటూరులో వివిధ కళాకారులకు, వైజ్ఞానిక ప్రదర్శనలకు అనుకూలంగా వుండే విధంగా ప్రతి పేటల కేంద్రాలలోను ఆడుగులను నిర్మించాలని, పట్టణ కేంద్రంలో అన్ని హంగులు గల ఒక టౌన్‌హాలును నిర్మించాలని మున్సిపల్ కౌన్సిల్‌ను ఈ మహాసభ కోరింది.

ఈ కార్యక్రమ నిర్వహణకు మెమొరాండంపైన 10 వేల సంతకాలు సేకరించి కౌన్సిల్‌కు సమర్పించాలని తక్షణ కార్యక్రమం నిర్ణయించుకొన్నారు.

6. గుంటూరులో రాత్రి కళాశాల, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సును స్థాపించాలి.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జూన్ 9

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 8-6-65న అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు)

ధాన్యం

		75 కి.	100 కి.
నంబర్లు:	విజయవాడ రు.	34 50	46 00
..	కాకినాడ	33 75	45 00
..	చిత్తూరు	33 75	45 00
అక్కుళ్లు:	విజయవాడ	29 25	39 00
..	తాడేపల్లిగూడెం	29 25	39 00
..	కాకినాడ	29 25	39 00
..	ఆముదాలవలస	29 25	39 00
సన్నకృష్ణకాటుకలు:	తాడేపల్లిగూడెం	31 50	42 00
సన్నాలు:	ఆముదాలవలస	31 50	42 00
మొలకొలుకులు:	నెల్లూరు	34 50	46 00

మిల్లు బియ్యం

నంబర్లు:	విజయవాడ	రు. 74 06
..	కాకినాడ	74 06
అక్కుళ్లు:	విజయవాడ	63 00
..	తాడేపల్లిగూడెం	63 00
..	కాకినాడ	63 00
..	ఆముదాలవలస	63 00
సన్నకృష్ణ కాటుకలు:	తాడేపల్లిగూడెం:	67 76
నంబర్లు:	చిత్తూరు	74 06
సన్నాలు:	ఆముదాలవలస	67 76
మొలకొలుకులు:	నెల్లూరు	74 06

వేరుశనగ

కాయలు	విజయవాడ	82 60
..	నంద్యాల	80 36
..	అదోని	85 00
..	విజయనగరం	84 44
పప్పు	విజయవాడ	116 25
..	నంద్యాల	118 75
..	అదోని	117 00
..	విజయనగరం	120 33
నూనె	విజయవాడ	237 60
..	నంద్యాల	228 50
..	అదోని	232 00
..	విజయనగరం	244 44

అపరాలు

కందులు:	విజయవాడ	రు. 70 00
..	గుంటూరు	73 00
..	ఆముదాలవలస	—
మినుములు:	విజయవాడ	57 00
	గుంటూరు	62 00
	ఆముదాలవలస	61 29
పెసలు:	విజయవాడ	80 00
..	గుంటూరు	88 00
..	ఆముదాలవలస	83 87
శనగలు:	విజయవాడ	110 00

జొన్నలు

అనంతపురం:	తెల్లవి	63 00
నంద్యాల	పచ్చవి	58 50

బెల్లం

హిందూపురం	మొదటిరకం	70 00
..	మూడవరకం	42 50
చిత్తూరు	మొదటిరకం	48 67
..	మూడవరకం	37 33

జీడిపప్పు

పూరి	అమెరికన్‌రకం	రు. 581 80
..	దేశవాళీ	559 00
..	బద్దలు	550 00
..	ముక్కలు	400 06

మిరప

22 ఒకటవ రకం గుంటూరు	180 00
రెండు 2వ రకం ..	170 00
2 చివర్ల రకం	—

నెయ్యి

	పల్నాడు	దేశవాళీ
గుంటూరులో	700 00	710 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి:	పాతవి
విజయవాడ:	—	300 00
రాజమండ్రి	200 00	280 00
పాలకొల్లు	180 00	270 00

పసుపు

దుగ్గిరాల	కొమ్ములు	రు. 110 00
..	[illegible]	115 00
..	దుంపలు	83 00
కడప	కొమ్ములు	85 00
..	దుంపలు	78 00

[illegible]

విజయనగరం	[illegible]	107 17
	[illegible]	104 [illegible]
	మూడవరకం	101 81
[illegible]	[illegible]	—
	[illegible]	101 [illegible]
	మూడవరకం	99 0[illegible]

ఆంధ్ర రాజధాని నుండి ప్రతినిధులతో ప్రత్యేకబస్
కోలాహలంగా ప్రచారం చేసుకుంటూ రాక

హైదరాబాదు, జూన్ 9

విజయవాడలో 11, 12, 13 తేదీలలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ యువజన సంఘ నాల్గవ మహాసభకు ఆంధ్ర రాజధాని నగరంహైదరాబాదునుండి ప్రత్యేక బస్సై, ప్లేకార్డులతో, జండాలతో, సినీ పాటలతో యువజనప్రతినిధులు కోలాహలంగా ప్రచారం చేసుకుంటూ తరలి వస్తున్నారు. వీరితోపాటు మెదక్ జిల్లా ప్రతినిధులు కూడా ఈ బస్సైన బయలుదేరుతున్నారు.

నల్లగొండజిల్లా వరంగల్ జిల్లాలనుండి కూడా విజయవాడ మహాసభకు రైళ్ళపైన బస్సులపైన ఉత్సాహంగా యువజన ప్రతినిధులుబయలుదేరుతున్నారు.

హుకుమ్‌సింగ్ లండన్ యాత్ర
బ్రిటన్ పార్లమెంటు వార్షికోత్సవంలో పాల్గొనేందుకై

న్యూఢిల్లీ, జూన్ 8

బ్రిటన్ ప్రజా ప్రతినిధి సభ స్పీకరు ఆహ్వానంపై బ్రిటన్ పార్లమెంటు సప్తశత వార్షికోత్సవానికి హాజరయ్యే నిమిత్తం లోక్‌సభ స్పీకరు సర్దార్ హుకుంసింగ్ ఈ నెల 15 వ తేదీనలండన్ బయలుదేరివెళుతున్నారు. శ్రీ హుకుంసింగ్ 15 రోజులపాటు బ్రిటన్‌లో వుంటారు. ఈ సందర్భంలో ఆయన కామన్వెల్తు ప్రజా ప్రతినిధుల సమావేశానికి కూడా హాజరవుతారు.

నూటికి నూరుమంది విద్యార్థులు ఉత్తీర్ణులయిన దోనేపూడి హైస్కూలు

దోనేపూడి, జూన్ 8

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా దోనేపూడి సర్ రాధాకృష్ణజిల్లా పరిషత్తు హైస్కూలు విద్యార్థులు 1965 మార్చి స్కూలుఫైనల్ పరీక్షలలో, వరుసగా రెండవ సంవత్సరము నూటికి నూరుమంది ఉత్తీర్ణులైనారు.

చీపురుపల్లిలో మైనింగ్ కంపెనీ సోదా

చీపురుపల్లి, జూన్ 9

శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లి, తాలూకాలో ప్రముఖ మైనింగ్ వ్యాపారి ఒకరి నివాసమైన ఒక కంపెనీని జూన్ 3 వ తేదీన చీపురుపల్లిలో కమర్షియల్ టాక్సు డిప్యూటీ కమిషనర్, శ్రీ వేదనాథం (కాకినాడ) నాయకత్వాన సోదా చేశారు. ఇందులో శ్రీ యస్. కృష్ణమూర్తి (విజిలెన్స్ కమర్షియల్ టాక్సు ఆఫీసరు (విజయనగరం) శ్రీ యస్. శివరావ్ (కమర్షియల్ టాక్సు ఆఫీసరు, కాకినాడ) గార్లు పాల్గొన్నారు. సుమారు 15 లక్షల రూపాయిలకు సంబంధించిన టర్నోవరుకుగల ఖైర్సు పట్టుబడినవని తెలుస్తున్నది, ఇంకా దర్యాప్తు జరుగుచున్నది, (పి. టి.)

డ్రాఫ్ట్సు ఇన్‌స్ట్రక్టర్సు ట్రయినింగు

(గవర్నమెంటువారిచే రికగ్నైజు కాబడిన 2 సం॥ I. S. L. C. కోర్సులకు)

ప్రవేశ దరఖాస్తులు:

1. వీవింగు, స్పిన్నింగు (కం) అగ్రికల్చరు (బాయిలకు)
2. కటింగు అండ్ టైలరింగు (బాలికలకు)

అర్హతలు, వయసులు:

8 వ తరగతి ప్యాసై, వయస్సు బాలురకు 13 నుండి 18 సంవత్సరముల, బాలికలకు 12 సం॥ నుండి 17 సం॥ వరకు ఉండవలెను.

అధిక వయస్సుగలవారి విషయమై డైరెక్టరు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (హైదరాబాదు) వారి ఉత్తర్వులను పొంది ప్రత్యేక పరిస్థితులలో ప్రవేశము లీయబడును.

5 వ తరగతి ప్యాసయినవారు మొదలు 8 వ తరగతి తప్పినవారివరకు ఈ స్కూల్లో ప్రవేశించి "లిబరల్ క్లాసు"లకు హాజరై 8 వ తరగతి గవర్నమెంటు పబ్లిక్ పరీక్షలో ప్యాసు కావచ్చును.

ఈ ట్రయినింగు స్కూలునకు అనుబంధమున్న పరీక్ష కేంద్రములో "హిందీ" శిక్షణ పొందవచ్చును.

బాల బాలికలకు ప్రత్యేకముగా హాస్టలు వసతులు కలవు.

వెనుకబడిన తెగ వయస్సుగల అన్ని తరగతులవారికి (సాలు నరి ఆదాయముబట్టి) స్కాలర్‌షిప్పులకు సిఫార్సు చేయబడును.

రు. 1/- M. O. చేసి వివరములు పొందవచ్చును.

సూపరింటెండెంటు;
ఇండస్ట్రియల్ ట్రయినింగు స్కూలు,
నాగులపాడు (పోష్టు)
(వయా) పెదనందిపాడు, బాపట్లతాలూకా.

గుడివాడ 19, 20 వార్డుల యువజన సంఘాల సమావేశాలు

గుడివాడ, జూన్ 8

కృష్ణాజిల్లా గుడివాడలోని 19, 20 వార్డుల యువకులు 40 మంది తమ సంఘాన్ని స్థాపించుకున్నారు. గుడివాడ పట్టణ యువజన సంఘ కన్వీనరు శ్రీ సత్యంగారు, యువజన సంఘాలు ఏర్పరచారు. శ్రీ తాతా వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను కార్మికనగరం ఆటలో సమావేశం జరిగింది. పట్టణ కార్మిక నాయకుడు శ్రీ కొఠారి నరసింహారావుగారు యువజన సంఘ ప్రాముఖ్యత గూర్చి యువకులకు కర్తవ్యాలను గూర్చి మాట్లాడినారు.

శ్రీ తాతా వెంకటేశ్వరరావు అధ్యక్షులుగాను శ్రీ యస్. విజయ ఉపాధ్యక్షులుగాను, శ్రీ అంగిరి సుబ్రహ్మణ్యం కార్యదర్శిగాను, పల్లిసాయి బాబు సహాయ కార్యదర్శిగాను రాజులపాటి నాగేశ్వరరావు కోశాధికారిగాను మరో అర్గురితో కార్యవర్గం ఎన్నికైంది.

విశాలాంధ్ర, యువజన, సోవియట్ భూమి పత్రికలను తెప్పించవలయునని ప్రతిసభ్యుడు నెలకు 50 పయాసైలు అఫీసు ఖర్చులకు చందాలు చెల్లించాలని తీర్మానించారు.

యుగోస్లావియా గని ప్రమాదంలో 104 మంది మరణం

బెల్‌గ్రేడ్, జూన్ 7

యుగోస్లావియాలో గాస్ మండి పోవుట మూలంగా ఒక గనిలో 104 మంది కార్మికులు చనిపోయారు. 9 మంది గాయపడ్డారు. గనిలో కూరుకు పోయిన వారి సంగతి యింకా తెలియదు.

గనిలో కూరుకుపోయిన గని కార్మికులను బయటికి తీయడానికి రక్షణ దళాలు హుటాహుటిని తరలించబడ్డాయి.

కాకరపర్తి
భావనారాయణ కళాశాల
కొత్తపేట - విజయవాడ-1

ప్రీ యూనివర్సిటీ కోర్సులకు దిగువ గ్రూపులలో జూన్ 16 వ తేదీనుండి విద్యార్థులు చేర్చుకొన బడుదురు.

లెక్కలు- ఫిజికల్ సైన్సు.
బయలాజికల్ సైన్సు, ఫిజికల్ సైన్సు
ఇండియన్ హిస్టరీ సివిక్సు.
ఇండియన్ హిస్టరీ, ఎకనమిక్సు కర్మర్షియల్ మ్యాథ్మెటిక్సు, అకౌంట్సు.

అప్లికేషన్ ఫారము, ప్రాస్పెక్టసు ప్రిన్సిపాల్ నుండి రు 2/- నగదుగాని; మనిఆర్డర్ ద్వారాగాని చెల్లించి పొందవచ్చును.

ఎస్. సుందరం,
ప్రిన్సిపాల్.


50వ రోజు
పామరునివలె వాపోవక దాపరించిన దారుణ కష్టపరంపరలను సహనముతో ఎదిరి నిల్చిన మహత్తర ధీరోదాత్త నాయక పాత్రపోషణతో శోభించు సముజ్వల చిత్రము!
విజయా వారి
సత్యహరిశ్చంద్ర
దర్శకత్వం కె. వి. రెడ్డి. B.Sc (HONS)

[illegible]